ఆంధ్ర సారస్వత పరిషత్తు
చరిత్ర

1943 – 1992

ప్రచురణ :

ఆంధ్ర సారస్వత పరిషత్తు

తిలక్‌రోడ్డు - హైదరాబాదు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు చరిత్ర

1943 – 1992

ప్రచురణ :

ఆంధ్ర సారస్వత పరిషత్తు

తిలక్‌రోడ్డు - హైదరాబాదు

తొలి ముద్రణ : ఫిబ్రవరి 1973

కూర్పరి : శ్రీ గడియారం రామకృష్ణశర్మ

మలి ముద్రణ : మార్చి 1992

ప్రతులు : 1000

సంపాదకులు :
ఆచార్య రవ్వా శ్రీహరి, డా॥ ఎల్లూరి శివారెడ్డి

వెల : 10-00

ముద్రణ :
పద్మావతీ ఆర్ట్ ప్రింటర్స్,
1-1-517/B/1, న్యూ బాకారాం,
గాంధీనగర్, హైదరాబాదు - 500 380.
ఫోన్ : 611413.

పరిషత్తు మాట

అర్ధ శతాబ్ది క్రితం తెలంగాణంలో తెలుగు భాషకు విద్యా వ్యవస్థలోకాని, పరిపాలన వ్యవస్థలోకాని ఏ విధమైన స్థానం ఉండేది కాదు. తెలుగు భాషా దీపమును ఆర్పివేయడమే ఆనాటి ప్రభుత్వ విధానంగా ఉండేది. అట్టి పరిస్థితుల్లో తెలుగుభాషా సారస్వతాలను, తద్వారా తెలుగు సంస్కృతిని రక్షించడానికి ఒక సంస్థ అవసరం ఎంతో ఉండింది. ఈ ఆవశ్యకతను గుర్తించి 1943 వ సంవత్సరంలో హైదరాబాదులో ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపితమైనది. గత యాభై సంవత్సరాలుగా వివిధ కార్యక్రమాలను చేపట్టి తెలుగు భాషా సంస్కృతుల వ్యాప్తికి కృషిచేస్తూ ముందుకు పోతుంది. నేడు యావ దాంధ్ర దేశానికి చెందిన ఒక మహా సాహిత్య సంస్థగా రూపుదిద్దు కున్నది.

ఆంధ్ర సారస్వత పరిషత్తు ఏదో ఒక ప్రత్యేకమైన సాహిత్య సిద్ధాంతానికి కట్టుబడిన సంస్థ కాదు. భిన్న సాహిత్య సిద్ధాంతాల్లోని మంచిని గ్రహిస్తూ సమన్వయ దృష్టితో భాషా సాహిత్యాల వికాసం కోసం కృషి చేస్తున్నది. శ్రీశ్రీ నుండి శ్రీపాద వరకు పరిషత్తు వేదిక మీద నిలిచినవారే.

సారస్వత పరిషత్తు ముఖ్యంగా జాతీయ భావాలచే ప్రేరితమైన సాహిత్య సంస్థ. విశాలాంధ్రోద్యమంలోనూ, గ్రంథాలయోద్యమం లోనూ పరిషత్తు పాలుపంచుకొని కృషిచేసింది. తద్ద్వారా జాతీయోద్య మానికి పరోక్షంగా ఎంతో దోహదం చేసింది. స్వర్గీయ మాడపాటి హనుమంతరావుగారు పరిషత్తు కృషిని సమీక్షిస్తూ ఈ కృషి తెలం గాణంలో ఒక మహోద్యమంగా సాగిందని ప్రశంసించినారు. స్వర్గీయ

డా॥ బూర్గుల రామకృష్ణారావుగారు పరిషత్తు సూర్యుని వెలుతురువలె రాష్ట్రంలోని ప్రతి పల్లెను విజ్ఞానవంతం చేసిన సంస్థ అని ఉగ్గడించి నారు. సాహిత్య సంస్థలలో పరిషత్తుకు ఒక జాతీయ సంస్థగా తెలుగు దేశంలో విశిష్టమైన స్థానం ఉన్నదని చెప్పితే అతిశయోక్తి ఏమీకాదు.

తెలుగు భాషా వ్యాప్తికి పరిషత్తు చేపట్టిన కార్యక్రమాలలో పరీక్షల నిర్వహణ ఒకటి. పరిషత్తు ఆంధ్రదేశంలోనేకాక బొంబాయి, షోలాపూరు, మదరాసు మొదలైన రాష్ట్రేతర ప్రాంతాలలోనూ, మారిషస్ మొదలైన విదేశాల్లోనూ పరీక్షలు నిర్వహించింది. ఇప్పటివరకు ఈ పరీక్షల్లో మొత్తం 1,50,000 మంది పాల్గొన్నారు. పరిషత్తు పరీక్షలలో ఉత్తీర్ణులై వేలకొద్ది మంది తెలుగు అధ్యాపకులుగా ఉద్యోగాలు సంపాదించుకున్నారు.

గత ఇరువై ఐదు సంవత్సరాలుగా పరిషత్తు ప్రాచ్య కళాశాలలను నిర్వహిస్తున్నది. ఇందులో స్నాతకోత్తర స్థాయివరకు తెలుగు భాషాబోధన జరుగుతున్నది. ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాలలో అభివృద్ధిలోకి వచ్చినారు. వీరి సంఖ్య 4064.

తెలుగు పండితులకోసం పరిషత్తు ఒక శిక్షణ కళాశాలను నిర్వహిస్తుంది. ఇప్పటివరకు మొత్తం 2667 పండితులు ఇందులో శిక్షణను పొందినారు. తెలుగు పండితులుగా ఉద్యోగాలు సంపాదించుకోవడానికి, ఉద్యోగాల్లో ఉన్నతిని సాధించడానికి ఈ పండిత శిక్షణ కార్యక్రమం ఎంతో సహాయపడింది.

పరిషత్తు కేవలం సాహిత్య కార్యక్రమాలను నిర్వహించడమే కాక తెలుగుభాషకు సముచితమైన స్థానం సంపాదించడానికి ఉద్యమాలుకూడా నిర్వహించింది. ఆనాడు తెలంగాణంలో తెలుగుభాషా

మాధ్యమంలో విద్యాబోధనకు అవకాశంలేదు. ఉర్దూలోనే విద్యా బోధన జరిగేది. పరిషత్తు ఈ విషయంలో ఉద్యమం చేపట్టి ప్రభుత్వంతో పోరాడి మెట్రిక్ స్థాయివరకు బోధన భాషగా తెలుగును ప్రవేశపెట్టడానికి కృషి చేసింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం అధీనం చేసుకొని హిందీ విశ్వవిద్యాలయంగా మార్చవలెననే ప్రయత్నం జరిగినప్పుడు పరిషత్తు దానిని గట్టిగా ఎదుర్కొని ఆ ప్రతిపాదనను విరమింపజేసింది.

ఆ రోజుల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డిగ్రీస్థాయిలో తెలుగువారు తెలుగు చదువుకునే అవకాశం లేదు. ఈ దుస్థితిని గమనించి పరిషత్తు విశ్వవిద్యాలయ అధికారులతో పోరాడి డిగ్రీస్థాయిలో తెలుగు భాషను ద్వితీయ భాషగా ప్రవేశపెట్టడానికి కృషి చేసింది.

ఈ విధంగా పరిషత్తు ఎన్నో ఉద్యమాలు చేపట్టి తెలుగు భాషా సాహిత్యాలకు, తెలుగు సంస్కృతికి ఎంతో దోహదం చేసింది.

పరిషత్తు పుస్తక ప్రచురణనుకూడా చేపట్టి ఇప్పటికి మొత్తం రెండునూర్ల పుస్తకాలను ప్రచురించింది. ఆంధ్రుల సాంఘిక చరిత్ర, ఆంధ్ర వాఙ్మయ చరిత్ర, సంస్కృత వాఙ్మయ చరిత్ర, భాషా చారిత్రక వ్యాసాలు మొదలైన ఎన్నో విలువైన గ్రంథాలను పరిషత్తు ప్రచురించింది. వీటిలో 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'కు మొట్టమొదటి జాతీయ బహుమతి లభించింది.

సారస్వత పరిషత్తుతో సంబంధం ఉన్నవారెందరో ఈనాడు ఉన్నత పదవుల్లో రాణిస్తున్నారు. వీరిలో శాసన సభ్యులు, మంత్రులు,

ప్లానింగ్ కమీషన్ సభ్యులు, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు, ఆచార్యులు ఉన్నారు. ఇది పరిషత్తుకు ఆనందదాయకమైన విషయమేకాక గర్వకారణం కూడా.

ఈ విధంగా గడచిన యాభై సంవత్సరాలుగా ఆంధ్ర సాహితీ సంస్కృతుల వ్యాప్తికి సారస్వత పరిషత్తు చేసిన కృషిని క్రోడీకరించి పరిషత్తు చరిత్రను గ్రంథరూపంలో ముద్రించడం ఎంతో సముచితంగా ఉంటుందని భావించి ఈ గ్రంథాన్ని ప్రకటించి మీ ముందు ఉంచుతున్నాము.

సహృదయతతో దీనిని ఆదరిస్తారని ఆశిస్తున్నాము.

డా॥ దేవులపల్లి రామానుజరావు
డా॥ ఆర్. శ్రీహరి
డా॥ ఇ. శివారెడ్డి

రజతోత్సవ సందర్భమున

స్వాగతోపన్యాసము

ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆహ్వానాన్ని అందుకొని విచ్చేసిన మీ అందరికీ, సభను ప్రారంభించడానికి అంగీకరించిన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారికీ పరిషత్తు పక్షాన స్వాగతము; సుస్వాగతము.

ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపించి సుమారు మూడు దశాబ్దాలు కావస్తున్నది. ఈ రజతోత్సవ సభలు 1968 వ సంవత్సరము లోనే జరుగవలసి యుండెను. కాని అపుడు యిక్కడ వ్యాపించి యుండిన పరిస్థితుల కారణంగా యీ ఆలస్యం అనివార్యమైనది. కొంత ఆలస్యంగా నైన, యీనాడు యీ వేదికమీద మీ అందరి సమక్షంలో రజతోత్సవాలను చేసికోగలిగినందుకు పరిషత్తు కార్య కర్తలు మిక్కిలి ఆనందిస్తున్నారు.

మనదేశంలో అనేక సాహిత్య సంస్థలు అవతరించి ప్రశంస నీయమైన కృషిగావించినవి. వీనిలో కొన్ని పరిషత్తుకన్న వయస్సులో పెద్దవి; అనేకము వయస్సులో చిన్నవి. కొన్ని సాహిత్య సంస్థలు ప్రత్యేక సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్నవి. ఆంధ్ర సారస్వత పరిషత్తు భిన్న సాహిత్య సిద్ధాంతాలను తన వేదికమీద సమన్వయము చేసుకున్న సాహిత్యసంస్థ. శ్రీపాద నుండి శ్రీశ్రీ వరకు పరిషత్తు వేదికమీద నిలిచినవారే; అన్నిటికన్న ముఖ్యముగా పరిషత్తు జాతీయ భావాలచే ప్రేరితమైన సాంస్కృతిక సంస్థ. బహుశా, యీతరము వారికి సారస్వత పరిషత్తు స్థాపించినాడు యిక్కడ నెలకొని వున్నటు వంటి పరిస్థితులు తెలియక పోవచ్చును. కాని ఆనాటి పరిస్థితులు

తెలిసి యీ సభలో ఉన్నవారికి యీ తరుణంలో కొంత భావోద్రేకము కలుగక తప్పదు.

హైదరాబాదు నగరంలో అర్ధశతాబ్దము క్రింద ఆంధ్రసాహితీ సంస్కృతుల పరిరక్షణకు 'ఆంధ్రజన కేంద్ర సంఘము'ను అప్పటి పెద్దలు స్థాపించిరి. కాని ఆ సంఘము క్రమక్రమంగా రాజకీయ సంస్థగా రూపొందినందువలన సారస్వతాన్ని, సంస్కృతిని ప్రజా సముదాయానికి అందజేసే మరొకసంస్థ ఆవశ్యకత గోచరించినది. అనాడు తెలుగు భాషకు విద్యా వ్యవస్థలోగాని పరిపాలనా వ్యవస్థలో గాని యెటువంటి స్థానము లేకుండెను. అంతేకాదు; తెలంగాణలో తెలుగు భాషాదీపము పూర్తిగా ఆర్పివేయడమే అప్పటి ప్రభుత్వ విధానమై యుండెను. అక్కడక్కడ ప్రమిదలలో మినుకు మినుకుమను చమురు దీపాలవలె తెలుగు సాహితీ, సంస్కృతులు పల్లెపట్టులలో ప్రకాశించినప్పటికిని యీ కాంతిని మరింత అతిశయింపజేసి ఏకోన్ముఖము గావించడానికి ఒక సంస్థ అవసరమై వుండెను. ఈ ఆవశ్యకతను గుర్తించియే 1943 వ సంవత్సరమున హైదరాబాదు నగరంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపితమైనది. నాటినుండి నేటివరకు యీ సంస్థ చేసిన కృషి,చరిత్ర వివరంగా గ్రంథస్థము గావించనైనది. ఈ గ్రంథము యీ వేదికమీది నుండియే ఆవిష్కృతముగా నున్నది.

ఆంధ్రసారస్వత పరిషత్తు తొలిదశలో బాలారిష్టముల నెన్నింటినో యెదుర్కొనవలసి వచ్చెను. ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడమేగాక ప్రబల వ్యతిరేకత కూడ ఆనాడు పరిషత్తు పెంపు సొంపులకు తీవ్ర ప్రతిబంధకమై యుండెను. ఇందుకు తోడు ఒక ప్రత్యేక వర్గము విద్వేషానికి పరిషత్తు గురికావలసి వచ్చినది. తత్ఫలితంగా తొలిదశలో పరిషత్తు సమావేశాలను భగ్నపరచడానికి కూడ జరిగిన సంఘటనలు కొన్ని వున్నవి. నిజానికి అదొకవిషాద గాథ. పరిషత్తు

కార్యకర్తల దీక్షాదక్షతల ఫలితంగా స్వర్గీయ మాడపాటి హనుమంత రావు, సురవరం ప్రతాపరెడ్డిగార్లవంటి పెద్దల అండదండలతో పరిషత్తు పురోగమించినది. ఈ పురోగమన వృత్తాంతము పరిషత్తు చరిత్రలో పేర్కొననైనది.

గడచిన మ్మూడు దశాబ్దాలలో పరిషత్తు తన ఆశయాలకు అను గుణంగా సుస్పష్టమైన కార్యక్రమాలను అనుసరిస్తూ కృషిగావిస్తున్నది. సారస్వత పరిషత్తు నిర్వహించిన పరీక్షలలో యిప్పటి వరకు 90 వేల మంది అభ్యర్థులు కూర్చుండినారు. వీరిలో కొందరు తెలుగుభాషలో పరిచయాన్ని, మరికొందరు ప్రావీణ్యాన్ని సంపాదించుకున్నారు. ఈ అభ్యర్థులలో హెచ్చుమంది వయోజనులు. వీరిలో స్త్రీలు, పురుషులు కూడా వున్నారు. కేవలం తెలంగాణా ప్రాంతంలోనేగాక, ఆంధ్ర ప్రాంతంలోని జిల్లాలలోనేగాక, బొంబాయి, బెంగుళూరు, హోసూరు, షోలాపూర్ మొదలగు రాష్ట్రేతర ప్రాంతాలలోనేగాక, మారిషస్ దీవులవంటి విదేశ ప్రాంతాలలోగూడ పరిషత్తు తెలుగు పరీక్షలను నిర్వహించి సారస్వత దీపాలు వెలిగించినది. కొంతకాలం పరిషత్తు వయోజన విద్యావ్యాప్తికి ప్రశంసనీయమైన కృషిగావించి, 130 రాత్రి పాఠశాలలను నిర్వహించినది. గ్రంథాలయోద్యమానికి పరిషత్తు పూర్తిగా తోడ్పడినది. విద్యార్థులు నిర్వహించిన ఆంధ్రాభ్యుదయోత్సవాలను పరిషత్తు ప్రోత్సహించినది. తెలంగాణా రచయితల సంఘ స్థాపనకు పరిషత్తు దోహదం గావించినది. లక్ష్మణరాయ పరిశోధక మండలికి పరిషత్తు కేంద్రంగా ఉన్నది. అఖిల భారత తెలుగు రచయితల సమావేశాలకు, యువభారతి సాహిత్య కార్యక్రమాలకు, ఇంకా ఇతర సాహిత్యసంస్థల కార్యకలాపములకు పరిషత్తు సంపూర్ణ సహకారము యిచ్చినది. హైదరాబాద్ నగరంలో హిందీ, మహారాష్ట్ర, కర్ణాటక, ఉర్దూ సంస్థలతో పరిషత్తు సన్నిహిత సంబంధాలను కలిగి, విశాల దృక్పథంతో తన కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నది.

ఆంధ్రసారస్వత పరిషత్తు పక్షాన యీనాడు Dip. O. L., B. O L., M. O. L., తరగతులతో ఒక ప్రాచ్యకళాశాల నడుస్తున్నది. ప్రభుత్వము ఆమోదించిన తెలుగు పండిత శిక్షణ కళాశాలను గూడ పరిషత్తు నడుపుతున్నది.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు భాషను డిగ్రీస్థాయి వరకు నిర్బంధ పఠనీయాన్ని చేయడానికి పరిషత్తు గావించిన కృషి ఆనాడు హైదరాబాద్ రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాలు తెలిసిన వారందరికి సుపరిచితమే. పోలీసుచర్య తరువాత మాతృభాషలో మెట్రిక్యులేషన్ వరకు విద్యాబోధన గావించడానికి పరిషత్తు ప్రత్యేక కృషిచేసి విజయము సాధించినది.

పరిషత్తు ప్రచురణల గురించి రెండు మాటలు చెప్పవలసి వున్నది. ఇప్పటివరకు పరిషత్తు పక్షాన 70 గ్రంథాలవరకు ప్రకటిత మైనవి. మొట్టమొదటిసారి జానపద వాఙ్మయాన్ని మూడు సంపుటాలుగా ప్రకటించిన గౌరవము పరిషత్తుకే లభించినది. పరిషత్తు ప్రకటించిన 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' మొదటి జాతీయ బహుమతి నందుకున్న తెలుగు గ్రంథము. తెలుగులో హాస్యాన్ని గూర్చి రెండు సాహిత్య విమర్శ గ్రంథాలను పరిషత్తు ప్రకటించినది. ఆంధ్రవాఙ్మయ చరిత్ర, భాషాశాస్త్ర వ్యాసాలు, సంస్కృత వాఙ్మయ చరిత్ర, చారిత్రక వ్యాసాలవంటి ఉత్తమ గ్రంథాలను పరిషత్తు ప్రకటించినది. తెలుగు భారత, భాగవత, రామాయణాల గూర్చి పరిషత్తు మూడు విమర్శనాత్మకమైన గ్రంథాలను ప్రకటించినది. ఈ విధంగా పరిషత్తు ప్రచురణలకు ఒక విశిష్టత ఉన్నది. బాల వాఙ్మయముతోపాటు పండిత వాఙ్మయము, జానపద వాఙ్మయము, విజ్ఞాన వాఙ్మయము కూడా పరిషత్తు ప్రకటించినది. పరిషత్తు ఒక ఉత్తమ గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నది.

ఈ విధంగా గడిచిన ముప్పది సంవత్సరాలలో ఆంధ్రసాహితీ సంస్కృతుల వ్యాప్తికి పరిషత్తు విశేషకృషి గావించినది. గడచిన ముప్పది సంవత్సరాలలో దేశపరిస్థితులు వేగంగా మారి చరిత్ర నిర్మాణము జరిగినది. ఇందుకు సంబంధించిన అన్ని దశలలోను పరిషత్తు తన కర్తవ్యాన్ని నెర్వేర్చినది.

స్వర్గీయ మాడపాటి హనుమంతరావు పంతులుగారు తమ ఆంధ్రోద్యమ చరిత్రలో పరిషత్తు కృషిని సమీక్షిస్తూ-యీ కృషి ఒక మహోద్యమమువలె తెలంగాణాలో వ్యాపించినదని ఉద్ఘాటించినారు. సూర్యుని వెలుతురువలె మన రాష్ట్రమునందలి ప్రతి పల్లెను పరిషత్తు విజ్ఞానవంతము గావించుచున్నదని ఒకమారు స్వర్గీయ బూర్గుల రామకృష్ణారావుగారు చెప్పియుండిరి. అందుచేతనే తెలుగుదేశంలో పని చేస్తున్న సాహిత్య సంస్థలలో పరిషత్తుకు జాతీయ సంస్థగా, సాంస్కృతిక సంస్థగా ఒక విశిష్టమైన స్థానము వున్నదని యీ సందర్భంలో మనవిచేస్తే అది ఆత్మప్రశంస గాక యథార్థ కథనమే కాగలదు.

ఆంధ్ర సారస్వతపరిషత్తు కృషికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పండితుల వంటి విద్వన్మణుల ఆశీర్వచనములు లభించినవి. ఇక ముందు గూడా పరిషత్తు నిర్వహించవలసిన పనులు చాలా వున్నవి. ఇందుకు ప్రభుత్వ సహకారము, ప్రజల సహకారము లభ్యము కావలసి యుండును. అధికార భాషగా, ఉన్నత విద్యాబోధన భాషగా తెలుగుభాషా వికాసము జరుగవలసిన యీ తరుణములో పరిషత్తు తన కర్తవ్యాన్ని నెరవేర్చగలదని వేరుగాచెప్పవలసిన అవసరంలేదు.

ఇటువంటి ఉజ్వల చరిత్రగల ఆంధ్ర సారస్వత పరిషత్తు రజతోత్సవాలను ఉదాత్త సంస్కృతీ పరులు, బహుభాషా విశారదులు,

కవితా రసజ్ఞులు, కళోపాసకులు, స్వయంగా రచయితలునైన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభించడం సందర్భశుద్ధి కలిగిన శోభస్కరమైన సంఘటన. డాక్టర్ గోపాలరెడ్డిగారికి తెలుగుదేశం లోని సాంస్కృతిక సంస్థలతో గాఢమైన సంబంధం. ఎన్నియో సంస్థలు వారి ఆదరాభిమానములచే అభివృద్ధిచెందినవి. పరిషత్తుతోను, పరిషత్తు కార్యకర్తలతోను సుమారు 18 సంవత్సరముల నుండి వారికి సన్నిహిత సంబంధము వున్నది. వారిని తమలో ఒకరుగా పరిషత్తు కార్యకర్తలు భావించుకొందురను సత్యము వారికేగాక సాంస్కృతిక రంగములో పరిచయము కలిగిన వారందరికి తెలిసిన సంగతే.

ఈ రజతోత్సవ సందర్భంలో తెలుగులో పదకవిత పైన నాలుగు సాహిత్యోపన్యాసాలు యేర్పాటు చేయనైనది. ఈ నెల 4వ తేదీనాడు డా॥ దివాకర్ల వేంకటావధానిగారి అధ్యక్షతన తాళ్ళపాక కవులను గురించి శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులవారు: 5, 6, 7వ తేదీలలో శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యుల వారి అధ్యక్షతన క్షేత్రయ్యను గురించి శ్రీ రజనీకాంతరావు గారు, త్యాగరాజును గురించి శ్రీ ఎస్. సి. హెచ్. కృష్ణమాచార్యులవారు: గోపరాజు ప్రభృతుల గురించి శ్రీ నూకల చినసత్యనారాయణగారు ఉపన్యాసాలు చేయడానికి అంగీకరించినారు. మీరందరు యీ సాహిత్యోపన్యాసా లకు విచ్చేసి సభలను జయప్రదము గావించవలెనని విజ్ఞప్తి.

మరొకమారు ప్రారంభకులైన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారికి, సభకు విచ్చేసిన మీ అందరికి ఆంధ్ర సారస్వత పరిషత్తు పక్షాన హార్దికమైన సుస్వాగతము.

ఆంధ్ర సారస్వత పరిషత్తు చరిత్ర

1. ఉపక్రమణిక - పరిషత్తు స్థాపన

కాకతీయ సామ్రాజ్యము పతనమైన తరువాత 15 వ శతాబ్ద ములో తెలంగాణము తక్కిన ఆంధ్రదేశ భాగములతో విడిపోయి కుతుబ్షాహీ నవాబుల ఏలుబడిలోనికి వచ్చినది. అన్యమత సహిష్ణువు లైన కుతుబ్షాహి రాజవంశీయుల పాలన అంతమగునంత వరకు తెలంగాణము తక్కిన తెలుగు భాగములతోబాటు ఆంధ్ర సంస్కృ తికి, భాషకు తనవంతు సేవను చెల్లించినది. 18 వ శతాబ్దారంభమున ఔరంగజేబు గోలకొండ రాజ్యము నాక్రమించిన తరువాత ఆతని ప్రతినిధులైన ఆసఫ్జా వంశీయుల పాలన కొనసాగినది. వారి పరిపా లనలో తెలంగాణమునకు కష్టములు ప్రారంభమయ్యెను. రెండు శతాబ్దముల వీరి పాలనలో తెలుగు భాషా సంస్కృతులు తీవ్రాఘాత ములకు గుఱియైనవి. 19 వ శతాబ్దాంతమున నైజాము నవాబులు ఉరుదూ భాషను రాజకీయ భాషగా ప్రకటించి దాని అభివృద్ధికి పాటు బడుచు తక్కిన ప్రాంతీయ భాషలను అణగ ద్రొక్కుటకు అన్ని విధముల ప్రయత్నించిరి. తెలుగు భాషకు కలిగిన దుర్గతి సహింప రానిదయ్యెను.

ప్రభుత్వ నిరాదరణముతో బాటు మహారాష్ట్రుల అవహేళనము కూడ తెలంగాణపు తెలుగు వారికి మనఃక్లేశ కారణమయ్యెను. ఈ దైన్యస్థితిని తొలగించి తెలుగువారి నుద్ధరించుటకై దైవికముగ విచ్చేసి, హైదరాబాదు నగరమున శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయమును స్థాపించి, తెలుగు భాషను పునరుజ్జీవింప చేసిన మహనీయులు కీ. శే.

కొమర్రాజు వెంకట లక్ష్మణరావు పంతులుగారు. వారే విజ్ఞాన చంద్రికా గ్రంథమాలను గూడ ప్రారంభించిరి. వీని ప్రభావము తెలుగువారిని మేల్కొల్పినది.

నగరమునందు 1921 నవంబరులో జరిగిన ఒక సంఘటన మును పురస్కరించుకొని ఆంధ్ర జనసంఘము అవతరించి, త్వర లోనే తెలంగాణము నందంతటను శాఖోపశాఖలతో విస్తరిల్లినది. 1923 లో ఈ శాఖలన్నిటికి కేంద్రముగా "ఆంధ్ర జనకేంద్ర సంఘము" ఉదయించినది. దానికి ఆంధ్ర పితామహులు కీ. శే. మాడపాటి హనుమంతరావు పంతులుగారు కార్యదర్శిగా ఉండి దేశీ యులలో మాతృభాషాభిమానమును పూరించుటకు విశేష కృషి చేసి నారు. గ్రంథాలయోద్యమ రూపమున వెలువడిన ఈ మహోద్యమము రానురాను విస్తరించి ఆంధ్రోద్యమముగా మారినది.

ఆంధ్ర జనకేంద్ర సంఘము నియమావళిలో ఆంధ్రుల అభి వృద్ధి కొరకు సంఘములు స్థాపించుట, సమావేశములు జరుపుట, గ్రంథాలయ, పఠనాలయములు-పాఠశాలలు స్థాపించుట, విద్యార్థులను ప్రోత్సహించుట, విద్వాంసులను గౌరవించుట, తాళపత్ర గ్రంథము లను, శాసనములను సేకరించి ప్రకటించుట, ఆంధ్ర వాఙ్మయ ప్రచారమునకై పరీక్షల నేర్పాటు చేయుట, ఆంధ్రభాషా ప్రచారము నకు పలము యత్నములు సలుపుట, కళలను ప్రోత్సహించుట అను నవి ప్రధానాశయములుగా గ్రహింపబడినవి. ఈ ఆశయముల సాధ నకై కొంత కృషి చేయబడినది. పై సంఘమునకు అనుబంధముగ 'ఆంధ్ర పరిశోధక మండలి' ఏర్పడినది. 'తెలంగాణా శాసనములు' సేకరింపబడినవి. విశ్వవిద్యాలయములలో పట్టభద్రులైన తెలుగు విద్యార్థులకు బహుమతు లీయబడినవి. ఆంధ్ర విద్యార్థులలో వక్తృత్వ శక్తి నభివృద్ధి చేయుటకై పోటీ పరీక్షలు నెలకొల్పి విజయులైనవారికి

పతకములనిచ్చు పద్ధతి ప్రారంభింపబడినది. ఈ విధముగా ఏబది యేండ్ల క్రితమే ఆంధ్రభాషా ప్రచారమునకు పునాదులు వేయబడినవి.

నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకముగ ప్రారంభింపబడిన ప్రజోద్యమమగుటవలన ఆంధ్రోద్యమము పూర్తిగా ఆర్థిక-రాజకీయ విషయములకే క్రమక్రమముగా ప్రాధాన్య మొసగజొచ్చెను. భాషా సమస్యను నిరాదరించుటవలన ఆంధ్రోద్యమ నాయకులలో నొకరును సుప్రసిద్ధ భాషాసేవకులును అయిన కీ. శే. సురవరం ప్రతాపరెడ్డిగారి నాయకత్వమున కొందరు యువకులు ఆంధ్రోద్యమమునుండి చీలిపోయి అభివృద్ధి పక్షమును స్థాపించిరి. కాని అప్పటి పరిస్థితుల ప్రాబల్యము వలన అభివృద్ధి పక్షము ఏమియు చేయలేక అంతరించెను.

పరిస్థితు లిట్లుండగా రాష్ట్రమున బహదూర్ యార్ జంగు స్థాపించిన 'అంజుమనె ఇత్తిహాదుల్ ముసల్మీన్' సంస్థ తీవ్ర రాజకీయ ప్రచారమునకు పూనెను. అది కేవల రాజకీయములతో ఆగక హైందవ మత సంస్కృతులనే అంతముజేయ. గడంగెను. పరిస్థితులు భయంకర రూపము దాల్చినవి. ప్రభుత్వము పరోక్షముగా ఆ సంస్థకు ప్రోత్సాహము నిచ్చుచుండెను. తెలుగుజాతి దారుణ పరిస్థితుల నెదుర్కొన వలసి వచ్చెను. ఆంధ్రభాషా సంస్కృతుల పరిరక్షణ ప్రచారములకు గాను ఒక ప్రత్యేక సంస్థ, ప్రత్యేక ఉద్యమము అవసరమయ్యెను. ఈ ఆవశ్యకతను గుర్తించిన కొందరు యువకులు ఆంధ్రోద్యమనాయకుల సలహాలను పొంది ఒక సాహిత్య సంస్థను స్థాపించుటకు ప్రయత్నించిరి.

పరిషత్తు స్థాపనము

1942 లో ఓరుగల్లు సమీపమునందలి ధర్మవరమున నవమాంధ్ర మహాసభ జరుగుచున్నపుడు కొందరు యువ కార్యకర్తలు

సాహిత్య ప్రియులను రచయితలను సమావేశపరచి ఈ విషయమును ప్రస్తావించిరి. కాని అప్పటి రాజకీయముల ప్రాధాన్యమువలన ఈ ప్రయత్నమునకు తగిన ప్రోత్సాహమ్ము లభింపలేదు. 1943 లో హైదర్బాదు నగరమున దశమాంధ్ర మహాసభలు జరుగుచున్నపుడు మరల ఇందుకై ప్రయత్నము చేయబడినది. శ్రీ బూర్గుల రంగనాథ రావు, కీ. శే. భాస్కరభట్ల కృష్ణారావుగారలు సమావేశ కర్తలుగా 26 మే 1943 తేదీన రెడ్డి హాస్టలు గ్రంథాలయములో ప్రథమ సమావేశము జరిగినది. ప్రముఖులైన ఆంధ్రభాషాభిమానులు, కవి పండితులు పాల్గొనిరి. ఆ సమావేశమునకు కీ. శే. లోకనంది శంకర నారాయణరావుగారు అధ్యక్షత వహించిరి. అన్ని విషయములు కూలంకషముగా చర్చింపబడినవి. ఆంధ్రభాషా సంస్కృతుల ప్రచారము ప్రధాన లక్ష్యముగా ఒక సాహిత్య సంస్థను స్థాపించుటకు నిర్ణయము జరిగినది. దానిపేరును గూర్చి తర్జనభర్జనలు జరిగినవి. అదివరకే 'హైదరాబాదు ఆంధ్ర సాహిత్య పరిషత్తు' అను ఒక సంస్థ ఉండినందునను, రాష్ట్రేతరులతో కలసి ఎట్టి ఉద్యమము కొనసాగింపరాదను ప్రభుత్వనిషేధ ముండినందువలనను ఈ సంస్థకు "నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు" అని నామకరణము చేయబడినది.

ఈ సంస్థకు ఒక నియమావళిని, ప్రణాళికను తయారుచేసి సాధ్యమైనంత త్వరలో ఒక స్థిరరూపమును కలిగించుటకు పదునొకండుగురు సభ్యులతో ఒక ఉప సంఘము ఎన్నుకోబడినది. అందులో కీ. శే. మాడపాటి హనుమంతరావు పంతులు, కీ. శే. బుక్కపట్టణం రామానుజాచారి, కీ. శే. సురవరంప్రతాపరెడ్డి, కీ. శే. లోకనంది శంకరనారాయణరావు, కీ. శే. బూర్గుల రామకృష్ణారావు, కీ. శే. చిదిరెమఠం వీరభద్రశర్మ, శ్రీ ఆదిరాజు వీరభద్రరావు పంతులు, శ్రీ నందగిరి వెంకటరావు, శ్రీ కోదాటినారాయణరావు,

శ్రీ గడియారం రామకృష్ణ శర్మ, శ్రీ భాస్కరభట్ల కృష్ణారావు గారలు సభ్యులుగా ఉండిరి.

ఈ ఉప సంఘమువారు సమావేశమై పరిషత్తునకు ఒక నియమావళిని, కార్య ప్రణాళికను సిద్ధము చేసి పరిషత్తు ఉద్దేశములను, సాధనములను క్రింది విధముగా నిర్ణయించిరి:

1. ఉద్దేశములు :

(అ) రాష్ట్రాంధ్రులలో మాతృభాషాభిమానమును పెంపొందించి తద్వ్యాప్తికై పాటుబడుట;

(ఆ) ఆంధ్రభాషాభివృద్ధికై సర్వవిధముల కృషి సలుపుట;

2. సాధనములు :

(అ) రాష్ట్రమందలి వివిధ ప్రదేశములందు వాఙ్మయము యొక్క వివిధ శాఖలతో గూడిన సమావేశములు జరిపి ప్రబోధమును కలిగించుట;

(ఆ) పాఠ్యప్రణాళిక సిద్ధపరచి పరీక్షలు జరుపుట;

(ఇ) రాష్ట్రమందలి సారస్వత సంస్థలను, సారస్వతోపాసకులను ప్రోత్సహించుట;

(ఈ) ఉత్తమ గ్రంథములకు పారితోషికముల నిచ్చియు, సమావేశములలో రచయితలను సన్మానించియు ఇతర విధముల వారిని ప్రోత్సహించియు, సాహిత్య-ప్రకృతి విజ్ఞానము, సాంఘిక శాస్త్రము మున్నగు విషయములపై గ్రంథముల వ్రాయించి ప్రకటించుట.

ఈ నియమావళి ననుసరించి పైకార్యక్రమమును నిర్వహించుటకు ఒక కార్యనిర్వాహకవర్గము ఎన్నుకోబడినది.

2. పరిషత్తు కృషి - పోలీసుచర్యకు పూర్వము

ప్రథమ మహాసభ

ఉపసంఘమువారు సిద్ధముచేసిన నియమావళిని, కార్య ప్రణాళికను ఆమోదించి కార్యవర్గమును ఎన్నుకొనుటకై హైదరాబాదులోని రెడ్డి విద్యార్థి వసతిగృహమున 1-6-43 తేదీన ప్రథమ మహాసభ జరిగినది. అప్పుడు క్రింది విధముగా తొలి కార్యవర్గమును ఎన్నుకోబడినది:

శ్రీ లోకనంది శంకర నారాయణరావుగారు (అధ్యక్షుడు)
శ్రీ బుక్కపట్టణము రామానుజాచారిగారు } (ఉపాధ్యక్షులు)
శ్రీ రంగమ్మ ఓబులరెడ్డిగారు }
శ్రీ బిదురు వెంకటశేషయ్యగారు (ప్ర. కార్యదర్శి)
శ్రీ బూర్గుల రంగనాథరావుగారు (స. కార్యదర్శి)
శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారు (కోశాధిపతి)
శ్రీ ఆదిరాజు వీరభద్రరావు పంతులుగారు (సభ్యులు)
శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు ,,
శ్రీ రావాడ సత్యనారాయణగారు ,,
శ్రీ భాస్కరభట్ల కృష్ణారావుగారు ,,
శ్రీ సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారు ,,
శ్రీ చిదిరెమఠం వీరభద్రశర్మగారు ,,
శ్రీ కాళోజి నారాయణరావుగారు ,,
శ్రీ నందగిరి వెంకట్రావుగారు ,,
శ్రీ పోల్కంపల్లి వెంకటరామారావుగారు ,,
శ్రీ జానపాటి సత్యనారాయణగారు ,,

శ్రీ వెంకటరాజేశ్వర జోషిగారు ,,
శ్రీ గవ్వా అమృతరెడ్డిగారు ,,
శ్రీ డా॥ మఱ్ఱి చెన్నారెడ్డిగారు ,,

ఈ సంస్థకు తాత్కాలికముగా గోలకొండ పత్రికా కార్యాలయము కార్యస్థానముగా ఉండెను. తరువాత హనుమాన్ టేకిడీకి మారెను.

మొదటి సంవత్సరమున తెలంగాణమునందలి జిల్లాలలో కొన్ని శాఖ లేర్పడినవి. వరంగల్లు, ఖమ్మం, జనగామ, మహబూబాబాదు, అలంపూరు, తోటపల్లి శాఖలు చెప్పదగినవి.

ఉత్సాహవంతులు, కార్యదీక్షాపరులు, విద్వాంసులు అయిన బిదురు వెంకటశేషయ్యగారు వివిధ మండలములలో పరిషత్తు విరివిగా వ్యాప్తిజెందుటకు చక్కని ప్రచార కార్యక్రమముల నేర్పాటు చేసిరి. ప్రజలకు పరిషత్తుపట్ల ఆదరాభిమానములు పెరుగ జొచ్చినవి. సంక్రాంతి ఉగాది సమావేశములు, ఆంధ్రమహాకవుల జయంతులు, కవిసమ్మేళనములు, ప్రబోధ సప్తాహములు హైదరాబాదు నగరము నందును, జిల్లాలలోను మహోత్సాహముతో జరుపబడినవి.

సాహిత్య కార్యక్రమాలు

14-1-44 సంక్రాంతి సమావేశము జరుపబడినది. నగరములోని ప్రముఖులు కవిపండితులు పాల్గొనిరి. ఆనాటి సభకు శ్రీ దాసు త్రివిక్రమరావు పంతులు (బారిష్టర్) గారు అధ్యక్షత వహించిరి. 30-3-44 ఉగాది సమావేశము జరుపబడినది. 16-4-44 నుండి 23-4-44 వరకు నగరములోని 8 స్థలములలో సారస్వత సప్తాహము జరుపబడినది. "ఆంధ్ర సంస్కృతిని తెలుగు వీథులకు తీసికొని పోవలెను" అను లక్ష్యముతో జరుపబడిన ఈ సప్తాహ కార్యక్రమాలలో

స్థానిక ఆంధ్ర ప్రముఖులు రాజాబహద్దరు వెంకటరామారెడ్డి, వల్లూరి సూర్యనారాయణరావు, బి.యస్. శర్మ, కొండా వెంకటరంగారెడ్డి, మాడపాటి హనుమంతరావు పంతులు, బూర్గుల రామకృష్ణారావు, చిర్ధిరెమఠం వీరభద్రశర్మ, బుక్కపట్టణము రామానుజాచారి, డా॥ కె. శంగాచార్యులు, అడివి బాపిరాజు (మీజాన్‌పత్రిక) మొదలైన వారును, బేతనభట్ల విశ్వనాథం, యల్లాప్రగడ సీతాకుమారి, కందాళ వెంకట నరసింహాచార్యులు, అడుసుమిల్లి దత్తాత్రేయశర్మగారలవంటి పండితులును పాల్గొని, ఆంధ్రసంస్కృతి-సాహిత్యములను ప్రచారము చేసిరి.

13-7-44 శ్రీ కొమర్రాజు వెంకటలక్ష్మణరావు పంతులుగారి జయంతి జరుపబడెను. శ్రీ ఆదిరాజు వీరభద్రరావు పంతులుగారు అధ్యక్షత వహించిరి.

29-9-44 నుండి 6-10-44 వరకు ఆంధ్రమహాకవి జయంతి సప్తాహము వివిధశాఖలచే నిర్వహింపబడినది. నన్నయ జయంతి ఓరుగల్లు, తిక్కన జయంతి ఖమ్మము, పోతన జయంతి జనగామ, సూరన జయంతి హైదరాబాదు, చేమకూర వెంకటకవి జయంతి మహబూబాబాదు, వెంకమాంబ జయంతి అలంపూరులలో జరుపబడినవి. ఈ కార్యక్రమములు దేశీయులలో సంచలనము కలిగించినవి.

పరీక్షలు

ఆంధ్రభాషా ప్రచారదృష్టితో ఇతర వృత్తులతో జీవించుచున్న వయోజనులు, స్త్రీలు, బాలురు, వృద్ధులు సులువుగ పరీక్షలలో పాల్గొనగలుగునట్లు తెలుగు పరీక్షలు నిర్వహింపవలసిన అవసరము అనాడు తెలంగాణమున కేర్పడియుండెను. నిజాం పరిపాలనలో గ్రామములందు విద్యాశాలలు లేకుండెను. తాలూకా కేంద్రము నందొక మాధ్య

మిక పాఠశాల ఉన్నచో అది ఉర్దూ బోధనాభాష గలదై ఉండెడిది. ఆ దుస్థితిని పోగొట్టి దేశీయులకు మాతృభాషాజ్ఞానము కలిగించు బాధ్యత పరిషత్తు వహింపవలసి వచ్చెను. పరీక్షలకొరక ప్రణాళికను సిద్ధము చేయుటకొరక ఉపసంఘము ఏర్పరచబడినది. అందు శ్రీ మాదిరెడ్డి హనుమంతరావునాయుడు, శ్రీ ఆదిరాజు వీరభద్రరావు పంతులు, శ్రీ లోకనంది శంకర నారాయణరావు, శ్రీ బిరుదు వెంకట శేషయ్య గారలు సభ్యులుగా నుండి, మొదట ప్రవేశ పరీక్షా ప్రణాళికను సిద్ధము చేసిరి.

18 - 19 జులై 1944 తేదీలలో మొట్టమొదటిసారి పరిషత్తు ప్రవేశ పరీక్ష హైదరాబాదు, అలియాబాద్ దర్వాజా, వరంగల్లు, ఖమ్మం, కరీంనగరం, శంకరంపేట, చినపెండ్యాల, మహబూబా బాదు కేంద్రములందు జరుపబడినది. తరువాత రెండవ సంవత్సర మున 4 - 5 - 6 అక్టోబరు 1945 తేదీలందు - ప్రాథమిక-ప్రవేశ పరీక్షలు, హైదరాబాదు, అలియాబాద్ దర్వాజా, సికిందరాబాదు, వరంగల్లు, ఖమ్మం, ఇప్పగూడెం, ఆరుమూరు, గోపాలపేట, జనగామ, గద్వాల, టేక్మాల కేంద్రములలో నిర్వహింపబడినవి. ఆ తరువాత మాధ్యమిక స్థాయిలో మాధ్యమిక పరీక్ష ప్రారంభింప బడినది. పరిషత్తు పరీక్షలు జిల్లాలోని వివిధ కేంద్రములలో జయ ప్రదముగ నిర్వహింపబడినవి. విశేషముగా పరిషత్తు శాఖలు, పరీక్షా కేంద్రములు వెలసినవి. అధికసంఖ్యలో బాలురు, వయోజనులు, స్త్రీలు పరిషత్తు పరీక్షలలో పాల్గొని ఉత్తీర్ణులు కాదొడగిరి.

ఉదాత్తలక్ష్యములతో ఆరంభింపబడిన పరిషత్తు చాల ఒడుదుడు కులలో పనిచేయవలసి వచ్చినది. అడుగడుగున ప్రభుత్వ నిరంకుశ శాసనములు పరిషత్తు కృషికి అవరోధములు కలిగించుచుండెను. గ్రామాలలో రాత్రి పాఠశాలలు, పరిషత్తు పరీక్షాకేంద్రములు నడుపు

చున్న కార్యకర్తలను పోలీసువారు అనుమాన దృష్టితో చూచుచు బెద రించుచుండిరి. ఈ అన్నిటిని అధిగమించి పనిచేయవలసి యుండినది.

పరిషత్తు ప్రథమాధ్యక్షులుగా ఎన్నుకోబడిన లోకనంది శంకర నార్యాయణరావుగారు ఉద్యోగమువలన స్థలాంతరము వెళ్ళవలసి వచ్చి నందున వారు రాజీనామా ఇచ్చిరి. వారి స్థానములో సురవరం ప్రతాప రెడ్డిగారు ఎన్నుకోబడినారు. సహాయకార్యదర్శి శ్రీ బూర్గుల రంగనాథ రావుగారు తమ పదవిని వదలుకొనగా ఆ స్థానమున కందాళ వెంకట నరసింహాచార్యులుగారు ఎన్నుకోబడిరి. ఎన్ని ప్రతిబంధకము లుండి నను పరిషత్తు క్రమక్రమముగా ప్రజాభిమానముతో శాఖోపశాఖలుగ విస్తరించుచుండెను. పరిషత్తు వార్షికోత్సవ సభలను నగరములోగాక జిల్లాలలో ఉన్నతస్థాయిలో జరుపునట్లు నిర్ణయింపబడినది.

ద్వితీయ మహాసభ - ఓరుగల్లు

తెలంగాణమునందు చైతన్య విలసితమైన వరంగల్లు నగర ములో పరిషత్తు ద్వితీయ మహాసభలు 29-29-30 డిసెంబరు 1944 తేదీలలో వైభవోపేతముగా జరిగినవి. శ్రీ ఉదయరాజు రాజేశ్వర రావుగారు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా, శ్రీ కాళోజి నారాయణరావు గారు కార్యదర్శిగా ఉండిరి. మహాసభను రాజాబహద్దూర్ కొత్వాల్ వెంకట్రామారెడ్డిగారు ప్రారంభించిరి. శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు అధ్యక్షత వహించిరి. 29వ తేది ఓరుగల్లు కోటలో కవిసమ్మేళన మునకు దుండగులు అవరోధము కలిగించినను స్థానిక కార్యకర్తల పట్టుదలవల్ల నిరంతరాయముగ కొనసాగినది. శ్రీ మునిపట్ల పట్టాభి రామారావుగారు అధ్యక్షత వహించిరి. పరిషత్తు పరీక్షలో నెగ్గిన విద్యార్థులకు శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు స్నాతకోపన్యాసము చేసి విజయపత్రము లిచ్చిరి.

ఈ మహాసభ తెలుగువారిలో నూతనోత్తేజమును కలిగించినది. ఈ సభల సమయమునందే పరిషత్తు నియమావళి మార్పుచెంది కార్యక్రమము విస్తరింపబడినది. పరిషత్తునకు ఒక "ముద్ర" ఆవిష్కరింపబడినది. నూత్న నియమావళిలో పరిషత్తు ఉద్దేశ-సాధనము లిట్లు నిర్ణయింపబడినవి:

ఉద్దేశములు :

(అ) ఆంధ్ర సంస్కృతి సారస్వతముల వికాసమునకై కృషి సలుపుట.

(ఆ) ప్రజలలో నిరక్షరాస్యతను నిర్మూలించి మాతృభాషద్వారా విద్యావ్యాప్తి గావించుట.

సాధనములు :

(1) సభలు-సమ్మేళనములు జరుపుట.
(2) ప్రాచీన సారస్వతమును, తత్సంబంధ విశేషములను సేకరించి ప్రకటించుట.
(3) పారిభాషిక, మాండలిక కోశములను సిద్ధము చేయుట.
(4) ఇతర సంస్థల తోడ్పాటుతో సాహిత్యాభివృద్ధికి కృషిచేయుట.
(5) తెలుగులో పరీక్షలు జరుపుట.
(6) రచయితలను ప్రోత్సహించుట.
(7) అనుబంధశాఖలను స్థాపించుట.
(8) ఉత్తమ గ్రంథములను ప్రకటించుట.

ఓరుగంటి సభలతరువాత పరిషత్తు రాష్ట్రములో విశేష వ్యాప్తి నందెను. ఆ సంవత్సరమునకు కీ. శే. సురవరం ప్రతాపరెడ్డిగారు అధ్యక్షులుగా కీ. శే. బిదురు వేంకట శేషయ్యగారు ప్రధాన కార్య

ద్వారిగా నూతన కార్యవర్గము ఎన్నుకోబడినది. అనేక విషయములపై ముఖ్య తీర్మానములు చేయబడినవి.

ప్రచురణలు

పరిషత్తు పక్షమున ప్రకటింపబడు ఉత్తమగ్రంథములు ప్రజా సారస్వతము, బాల సారస్వతము, పండిత సారస్వతము అను మూడు విధములుగా ఉండవలెనని నిర్ణయింపబడెను. 1944 లో శ్రీ ఖండవల్లి బాలేందు శేఖరముగారిచే వ్రాయింపబడిన "ఆంధ్రులచరిత్ర", శ్రీ సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారిచే వ్రాయించబడిన "కావ్యాలంకార సంగ్రహము"లు ప్రకటింపబడినవి. కొన్ని శాఖలుగూడ ప్రచురణ కార్యమును చేపట్టినవి. 1946లో నల్లగొండశాఖ పక్షమున "తొలి సంజ" అను ఖండకావ్య సంపుటి, అలంపురముశాఖ పక్షమున "ఆలంపూరు శిథిలములు" అను గ్రంథములు ప్రకటితములయ్యెను.

తృతీయ మహాసభ - నల్లగొండ

1945 డిసెంబరు నెలలో పరిషత్తు తృతీయ మహాసభలు జరుపుటకు నిశ్చయింపబడెను. శ్రీ బోయినేపల్లి వెంకట్రామారావుగారు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా, శ్రీ కంచినేపల్లి వెంకట్రామారావుగారు కార్యదర్శిగా ఆహ్వానసంఘ మేర్పడెను. అప్పటి నిజాం ప్రభుత్వ ఆరోగ్యమంత్రి శ్రీమాన్ ఆరావముదు అయ్యంగారు సభలను ప్రారంభించుటకు అంగీకరించిరి. కాని నల్లగొండజిల్లా కలెక్టరు పాక్షపాత బుద్ధితో సభలు జరుపుకొనుటకు అనుమతి నొసగనందున సభలు ఆగిపోయెను. తరువాత భగీరథప్రయత్నమువలన తృతీయమహాసభలు నల్లగొండలో 15-16-17 మార్చి 1946 లో జరుపుకొనుటకు కలెక్టరు అనుమతి లభించెను. ఆ సభలను ప్రారంభించుటకు రాజాబహద్దరు కొత్వాల్ వెంకట్రామారెడ్డిగారు విచ్చేసిరి. శ్రీ లోకనంది శంకర నారాయణరావుగారు సభాధ్యక్షత వహించిరి. మహాసభల అనంతరము

శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు అధ్యక్షులుగా, శ్రీ బిదురు వెంకట శేషయ్యగారు కార్యదర్శిగా మరల వెనుకటి కార్యవర్గమే ఎక్కువ మార్పులు లేకుండ ఎన్నుకోబడినది.

జిల్లా మహాసభలు

పరిషత్తు వార్షికోత్సవములుగాక గొప్పగా జిల్లామహాసభలుగూడ జరిపించబడినవి.

1. **అదిలాబాదుజిల్లా మహాసభ మంచిర్యాల** : 1-2-1946 తేదీన మంచిర్యాలలో ఆదిలాబాదు జిల్లా మహాసభలు జరిగినవి. శ్రీ రాజామురళీ మనోహరరావుగారు(నస్పూరు)అధ్యక్షులుగా, శ్రీ K V. కేశవులు కార్యదర్శిగా ఆహ్వానసంఘ మేర్పడి చక్కని ఏర్పాట్లు చేసినది. శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు అధ్యక్షులుగా ఉండిరి. ఈ మహాసభల సందర్భములో శ్రీ వానమామలై వరదాచార్యులుగారికి సన్మానము జరుపబడెను.

2. **మహబూబ్‌నగరం జిల్లా మహాసభలు - క్యాతూరు :** అలంపూరు తాలూకా క్యాతూరు గ్రామములో 26 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభలు జరుగుచున్నప్పుడు 2-3-1946 తేదీన మహబూబ్‌నగరంజిల్లా పరిషన్మహాసభలు జరిగినవి. శ్రీ సురవరం రంగారెడ్డిగారు అధ్యక్షులుగా, శ్రీ గడియారం రామకృష్ణశర్మ కార్యదర్శిగా ఆహ్వానసంఘ మేర్పడెను. మహాకవి శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రిగారు సభను ప్రారంభించిరి. శ్రీ అనుముల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు అధ్యక్షత వహించిరి. శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు, శ్రీ మారేపల్లి రామచంద్ర శాస్త్రి ప్రభృతులు ఉపన్యసించిరి.

3. **వరంగల్లుజిల్లా మహాసభలు - ఖమ్మము :** 14-15 జూన్ 1946 తేదీలందు ఖమ్మంమెట్టులో వరంగల్లు జిల్లా మహాసభలు జరుపబడినవి. శ్రీ పసుమర్తి వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షులుగా, శ్రీ తాళ్ళూరి రామానుజస్వామిగారు, శ్రీ ఇటికాల నీలకంఠరావుగారు కార్యదర్శులుగా ఆహ్వాన సంఘ మేర్పడెను. శ్రీ కొండపల్లి శ్రీనివాసరావుగారు అధ్యక్షత వహించిరి. శ్రీ దేవులపల్లి రామానుజరావు, శ్రీ గార్లపాటి రాఘవరెడ్డి ప్రభృతులు ఉపన్యసించిరి. ఈ సభల సందర్భములో శ్రీ కాళోజి నారాయణరావుగారిని ఘనముగా సన్మానించిరి.

4. **నల్లగొండజిల్లా మహాసభలు - నల్లగొండ :** స్థానిక రామకృష్ణ వసతి గృహములో 5-11-46 తేదీన నల్లగొండజిల్లా సారస్వత మహాసభలు జరిగినవి. శ్రీ పొట్లపల్లి రామారావుగారు సభాధ్యక్షత వహించిరి. జిల్లాలోని 25 గురు కవి పండితులు పాల్గొనిరి.

పరిషత్తు సహాయకులు

పరిషత్తు కృషిని ప్రశంసించుచు వనపర్తి రాజబంధువులయిన శ్రీ రాజారామదేవరావుగారు పరిషత్తునకు 500/-రూ. విరాళము నొసగి ప్రారంభ దశలో చాల సహాయము చేసిరి.

పరిషత్తు ప్రాథమిక-మాధ్యమిక-ప్రవేశపరీక్షలలో ప్రథములుగా ఉత్తీర్ణులైన ముగ్గురు విద్యార్థులకు రజతపతకము లిచ్చుటకై శ్రీ లోకనంది సాంబశివరావుగారు ఉదార విరాళము నొసగిరి.

1946 లో శ్రీ రాజామురళీమనోహరరావుగారు పరిషత్తునకు 'తెలుగు టైపు రైటరు'ను విరాళముగా ఇచ్చిరి. ఆ యంత్రమే నేటి వరకును చక్కగా పనిచేయుచున్నది.

నల్లగొండలో తృతీయ మహాసభలు జరిగిన తరువాత రాష్ట్రములో "ఇత్తెహాదుల్ ముసల్మీన్" సంస్థ కార్యక్రమాలు తీవ్రరూపము దాల్చ దొడగినవి. పరిషత్తు కృషివలన దేశప్రజలలో విజృంభించుచున్న చైతన్యము ప్రభుత్వ దృష్టికి వచ్చినది. పరిషత్తు కార్యకలాపాలకు 'గోలకొండ పత్రిక', 'తెలంగాణా', 'మీజాన్' పత్రికలు ప్రాధాన్యము నొసగి చాల తోడ్పడినవి. గుండాలు పరిషత్తు కార్యకర్తలను దౌష్ట్యములకు గురిచేయుచుండిరి. పరిషత్తు తన కార్యక్రమాలను కొనసాగించుటకు వీలులేని పరిస్థితులు కల్పించబడుచుండెను. రాజకీయ పరిస్థితులు ప్రజలలో భయాందోళనలను కలిగించుచుండెను. అందువలన తాత్కాలికముగా పరిషత్తు కార్యక్రమాలు స్తబ్ధత వహించవలసివచ్చెను.

చతుర్థ మహాసభలు - మహబూబ్ నగరం

పరిషత్తున కావరించిన స్తబ్ధతను పోగొట్టుటకై శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు మహబూబ్ నగరం జిల్లా కలెక్టరుగా పనిచేయుచుండిన తమ మిత్రులు శ్రీ ఇల్లిందల రామచంద్రారావుగారి తోడ్పాటుతో మహబూబునగరమునందు 5-6-7 మార్చి 1947 తేదీలలో చతుర్థ మహాసభలు జరిపించుటకు ప్రయత్నించిరి. శ్రీ కోటసిద్ది లింగప్పగారు అధ్యక్షులుగా, శ్రీ పి. నరసింహారావుగారు కార్యదర్శిగా ఆహ్వాన సంఘ మేర్పడెను. శ్రీ ఇల్లిందల రామచంద్రరావుగారు సభను ప్రారంభించిరి. డా॥ కందాళం రంగాచార్యులుగారు సభాధ్యక్షత వహించిరి. శ్రీ బుఱ్ఱా వెంకట సుబ్బారాయుడు, శ్రీ అడవి బాపిరాజు, శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి ప్రభృతులు ప్రసంగించిరి.

ఈ సభలు జరుగకుండ చేయుటకు స్థానిక మతదురహంకారులు చాల ప్రయత్నముచేసిరి గాని దైవానుగ్రహమున సభలు నిరంతరాయముగ జరిగినవి. ఆ సంవత్సరమునకు శ్రీ బుక్కా వెంకట సుబ్బారాయుడుగారు అధ్యక్షులుగా, శ్రీ బిదురు వెంకట శేషయ్యగారు కార్యదర్శిగా నూతన కార్యవర్గము ఎన్నుకోబడెను.

15 ఆగష్టు 1947 తేదీన భారతదేశము స్వాతంత్ర్యము పొందగనే "ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థ" కార్యకలాపాలు తీవ్ర రూపమును దాల్చినవి. దేశములో రజాకార్ ఉద్యమము బయలుదేరి అరాజక పరిస్థితులను కల్పించినది. అట్టిస్థితిలో పరిషత్తు కార్యదర్శి శ్రీ బిదురు వెంకట శేషయ్యగారు రాష్ట్రమును వదలిపోయిరి. శ్రీ కాండూరి నరసింహాచార్యులుగారు పరిషత్తు రికార్డులను తమ దగ్గర భద్రపరచిరి. ఈ కష్టకాలములో పరిషత్తును నామమాత్రముగా నిలుపుటయే దుర్ఘటముగా నుండెను.

శాఖలు

పరిషత్తు ప్రారంభమైనప్పటినుండి శ్రీ లోకనంది శంకర నారాయణరావు, శ్రీ బిదురు వెంకటశేషయ్య, శ్రీ గడియారం రామ కృష్ణశర్మ, శ్రీ కందాళ నరసింహాచార్యులుగారలు జిల్లాలలో పర్యటించి శాఖలను స్థాపించుటకు కృషిచేసిరి. వారి ప్రయత్న ఫలితముగా క్రిందిశాఖలు వెలసినవి :

వరంగల్లు జిల్లా

1. **వరంగల్లు శాఖ:** 11-11-1943 తేదీన స్థాపించబడినది. అధ్యక్షులు శ్రీ భాస్కర లింగశాస్త్రిగారు, కార్యదర్శి శ్రీ కాళోజి నారాయణరావుగారు.

2. **ఖమ్మము శాఖ:** 15-9-1943 తేదీన స్థాపించబడినది. అధ్యక్షులు శ్రీ ఆకుల పూర్ణానందంగారు, కార్యదర్శులు శ్రీ దాశరథి కృష్ణమాచార్యులు, శ్రీ యల్లాప్రగడ కృష్ణమూర్తిగారు.

3. **జనగామ శాఖ:** 25-11-43 తేదీన స్థాపితము. అధ్యక్షులు శ్రీ నోముల లక్ష్మీనారాయణగారు, కార్యదర్శి శ్రీ వడ్లమూడి కామేశ్వరరావుగారు.

మహబూబ్ నగరం జిల్లా

1. **అలంపూరు శాఖ:** 8-12-1943లో స్థాపించబడెను. అధ్యక్షులు శ్రీ గన్నమరాజు రామేశ్వరరావుగారు, కార్యదర్శి శ్రీ గడియారం రామకృష్ణశర్మ.

2. **మహబూబ్ నగరం శాఖ:** 8-11-44లో స్థాపితము. అధ్యక్షులు శ్రీ పి. వి. నరసింహారావుగారు. కార్యదర్శి శ్రీ ఎదిరె చెన్నకేశవులుగారు.

3. **గోపాలపేట శాఖ** : 1-1-45 లో స్థాపించబడినది. అధ్యక్షులు శ్రీ N. S ఆచార్యగారు, కార్యదర్శి శ్రీ జాజాల వాసుదేవ శర్మగారు.

4. **గద్వాల శాఖ** : 17-2-45 తేదీన స్థాపితము. అధ్యక్షులు శ్రీ నంద్యాల అనంత రాఘవాచార్యులుగారు, కార్యదర్శి శ్రీ గొట్టుముక్కుల కృష్ణమూర్తిగారు.

5. **వట్టెం శాఖ :** 1-7-46 లో స్థాపించబడినది. అధ్యక్షులు శ్రీ ఖండవల్లి నారాయణశాస్త్రిగారు, కార్యదర్శి శ్రీ పల్లెర్ల రామచంద్రశాస్త్రిగారు.

6. **నాగరకర్నూలు శాఖ :** 23-7-46 లో స్థాపితము. లధ్యక్షులు శ్రీ చిక్కేపల్లి రామచంద్రరావుగారు, కార్యదర్శి డి. రామకృష్ణశర్మగారు.

7. **రఘునాథపేట శాఖ :** 13-10-46 లో స్థాపితము. అధ్యక్షులు శ్రీ పురం ప్రతాపరెడ్డిగారు, కార్యదర్శి శ్రీ సురభి రామేశ్వర శాస్త్రిగారు.

నల్లగొండ జిల్లా

1. **నల్లగొండ శాఖ :** 13-7-44 లో స్థాపించబడినది. అధ్యక్షులు శ్రీ కె. వెంకటరామారావుగారు, కార్యదర్శి శ్రీ సుబ్బరామయ్యగారు.

2. **సూర్యాపేట శాఖ :**
సికిందరాబాదు శాఖ : 19-11-44 లో స్థాపితము. అధ్యక్షులు శ్రీ సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారు, కార్యదర్శి శ్రీ పిశుపాటి కృష్ణమూర్తిగారు.

అదిలాబాదు జిల్లా

1. **మంచిర్యాల శాఖ :** 26-11-44 లో స్థాపితము. అధ్యక్షులు శ్రీ ఆకుల రామకృష్ణయ్యగారు, కార్యదర్శి శ్రీ యం. దశరథంగారు.

కరీంనగరం జిల్లా

తోటపల్లి శాఖ : 1-10-43లో స్థాపితము. అధ్యక్షులు శ్రీ తోటపల్లి రంగారావుగారు, కార్యదర్శి శ్రీ చిన్న కొండలరావుగారు.

3. పోలీసుచర్య తరువాత

దైవానుగ్రహమున 1948 లో హైదరాబాదుపై పోలీసుచర్య జరిగి నైజాం నిరంకుశ పాలన అంతరించెను. తాత్కాలికముగా సైనిక ప్రభుత్వ మేర్పడెను. పరిస్థితుల ప్రాబల్యము వలన అణగారి యుండిన ప్రజాచైతన్యము ఒక్కసారిగా ఉప్పొంగినది. దేశీయులలో కలిగిన ఉత్సాహ ఫలితముగా పరిషత్తున కేర్పడిన స్తబ్ధస్థితి తొలగి పోయినది. మరల పరిషత్తు నుజ్జీవింపజేసి భాషాసేవ చేయుటకు యువకార్యకర్తల కవకాశము లభించెను.

శ్రీ కాండూరి నరసింహాచార్యులు గారి నుండి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారును, శ్రీ పులిజాల హనుమంతరావుగారు పరిషత్తు రికార్డును గ్రహించిరి. సక్రమముగా ఒక కార్యవర్గము ఏర్పడువరకు పరిషత్తు కార్యకలాపములు కొనసాగించుటకై ఒక ఉపసంఘము ఏర్పడెను. అందు శ్రీ మాదిరెడ్డి హనుమంతరావు నాయుడు, శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులు, శ్రీ దేవులపల్లి రామానుజ రావు, శ్రీ పులిజాల హనుమంతరావు, శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారలు సభ్యులుగా ఉండిరి.

స్వేచ్ఛాపూరితమైన వాతావరణములో ఉడుకురక్తము పొంగు చున్న యువనాయకత్వమున పరిషత్తు కార్యక్రమాలు ద్విగుణీకృతో త్సాహముతో ప్రారంభమైనవి. అంతవరకు తెలంగాణము వరకే పరిమితమైన పరిషత్తు కార్యకలాపాలు సకలాంధ్ర దేశమున విస్తరిం చుటకు తొలిసారిగ అవకాశము లభించినది. హైదరాబాదు ప్రజలు నిరంకుశ మతపాక్షిక ప్రభుత్వ పరిపాలనము నుండి విముక్తి పొందిన

తరువాత పరిషత్తు అయిదవ వార్షికోత్సవ మహాసభలు మహోన్నత స్థాయిలో తూపురాన్ గ్రామమందు జరుపుటకు నిశ్చయింపబడెను. అయిదవ మహాసభలు తూపురానులో జరుగనున్నట్లు పత్రికా ప్రకటన వెలువడిన వెంటనే 14-11-48 తేదీనాటి గోలకొండ పత్రిక ఆ వార్తను పురస్కరించుకొని క్రింది సంపాదకీయమును వ్రాసినది. అది అప్పటి పరిస్థితులను వెల్లడించును.

"16 నెలల అజ్ఞాతవాసము తరువాత ఆంధ్ర సారస్వత పరిషత్తు సభలు త్వరలో జరుగనున్న వనియు, తూపురానులో ఒక ఆహ్వాన సంఘ మేర్పాటు చేయబడిన దనియు వచ్చిన వార్త వీనులకు విందు చేసినది.

మన రాష్ట్రములో ఉర్దూ ప్రాబల్యము వలన తెలుగు భాషకు తీరని అపకారము జరిగినది. మన వారిలో కొందరు బంధువులతోడను, ఆప్తులతోడను ఉర్దూ భాషలోనే సంభాషణచేయు దౌర్భాగ్యము గూడ ప్రాప్తించినది. అన్నదమ్ములు, తండ్రికొడుకులు తమ గృహ వ్యవహారములను గూర్చి ఉర్దూ భాషలోనే ముచ్చటించుకొను దుర్గతి మనలో కొందరికి కలిగినది. మన గ్రామాలలోని పటేలు పట్వారీల పత్ర వ్యవహార భాష ఉర్దూ పదభూయిష్ఠమై పేరుకు మాత్రమే తెలుగుగా ఉన్నది. కావున తెలంగాణములో ఆంధ్ర భాషా ప్రచారము మిక్కిలి ఆవశ్యకమై యున్నది.

ఈ ఆవశ్యకతను గుర్తించిన కొందరు యువకులు ముందంజ వేసి పెద్దల ప్రోత్సాహముతో, పలుకుబడితో 'నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు'ను సుమారు ఆరు సంవత్సరాల క్రిందట స్థాపించిరి. పరిషత్తు కృషి ప్రశంసనీయము. అది ప్రజలలో వాఙ్మయ ప్రచారమును చక్కగా చేసినది.

గత సంవత్సరము జరిగిన అరాజక సంఘటనలు ప్రజాజీవిత మును స్తంభింపజేసినందువలన పరిషద్వార్షిక వనవాసమును, అజ్ఞాత వాసమును చేయవలసి వచ్చినది. ఇన్నాళ్ళు ప్రజాహిత సంస్థలకు ఉండిన ప్రతిబంధకములు ఇకముందు ఉండవని చెప్పవచ్చును.

నేడు మన రాజకీయరంగము అన్నివిధాల పెనుగులాటలలో కలుషితమై యున్నది. ప్రజాజీవనములోని కాలుష్యమును, కలుషము లను తొలగించుటకు సారస్వత సంస్థలు మహత్తర సాధనములు కాగలవు. పరిషత్తు ఈ మహాకార్యమును సాధింపగలదని ఆశించు చున్నాము." ఈ సంపాదకీయము ఆనాటి స్థితిగతులను కనులకు గట్టినట్లు చిత్రించినది. రాజకీయాలతో విసిగిపోయిన ప్రజానీకమునకు నిర్మల సారస్వతోద్యమము ఆదరపాత్రమగుటలో ఆశ్చర్యము లేదు.

అయిదవ మహాసభలు - తూపురాన్

4-5-6 ఫిబ్రవరి 1949 తేదీలలో హైదరాబాదుజిల్లా తూపు రాను గ్రామమునందు పరిషత్తు అయిదవ మహాసభలు గొప్పగా జరిగి నవి. శ్రీ కొత్తూరు సీతయ్యగుప్తగారు అధ్యక్షులుగా, శ్రీ రాయపరాజు వెంకట రామారావు గారు కార్యదర్శిగా ఏర్పడిన ఆహ్వాన సంఘము చక్కని ఏర్పాట్లు చేసినది. శ్రీ రాజా రామేశ్వరరావుగారు (వనపర్తి) మహాసభలను ప్రారంభించిరి. శ్రీ ఇల్లిందల రామచంద్రరావుగారు అధ్యక్షులుగా సభలను నిర్వహించిరి. ఆ సభాకార్యక్రమాలలో రాష్ట్రీ యులే కాక సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు కీ. శే. మల్లంపల్లి సోమ శేఖరశర్మ, శ్రీ మునిమాణిక్యము నరసింహారావుగారలు పాల్గొనిరి. ఈ సభలు పరిషత్తునకు నూతనోత్తేజమును కలిగించినవి. దేశీయులు వేలసంఖ్యలో పాల్గొనిరి. పరిషత్తు కార్యక్రమము ఒక మహోద్యమ ముగా రూపొందుటకు తగిన బీజావాపనము తూపురాన్ సభలలో జరి గినదని చెప్పవచ్చును. పరిషత్తు కార్యక్షేత్రము విస్తృతమైనది.

6-2-49 తేదీన పరిషత్తు నియమావళి మరల కొంత సవరింపబడినది. ఆ సంవత్సరమునకు శ్రీ ఇల్లిందలి రామచంద్రరావు అధ్యక్షులుగా, శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు ఉపాధ్యక్షులుగా, శ్రీ పులిజాల హనుమంతరావుగారు కార్యదర్శిగా నూతన కార్యవర్గము ఎన్నుకోబడెను.

శాఖలు

తెలంగాణమునందు మారుమూల పల్లెలలోకూడ పరిషత్తు శాఖలు ఏర్పడినవి. ప్రజలలో తెలుగుభాషపై ఆసక్తి పెరిగినది. మాతృభాషా ప్రచారము విరివిగా చేయబడినది. నిజాంప్రభుత్వము కృత్రిమముగ కల్పించిన అడ్డుగోడలు కూలిపోవుట వలన కార్యక్షేత్రము విస్తరించెను. పరిషత్తు నామమునందుండిన "నిజాం రాష్ట్ర" పదము తొలగింపబడి 'ఆంధ్ర సారస్వత పరిషత్తు'గా మారినది. రాయలసీమ, సర్కారు ప్రాంతములలో గూడ పరిషత్తు శాఖలు, పరీక్షా కేంద్రములు నెలకొల్పబడినవి. ఆంధ్రదేశమునందేకాక పరిషత్తు శాఖలు బొంబాయి, షోలాపూరు, గుల్బర్గా, బీదరు, బెంగుళూరు, సేలము జిల్లాలవంటి రాష్ట్రేతర ప్రాంతములలోగూడ స్థాపించబడినవి. ఆ ప్రాంతాలలోని ప్రవాసాంధ్రులకు పరిషత్తు శాఖలు విశేషముగా సేవచేయు అవకాశము లభించెను. అన్ని ప్రాంతాలలో దాదాపు 198 శాఖలు స్థాపింపబడినవి.

ఆరవ మహాసభ - మంచిర్యాల

తూపురాన్ సభల తరువాత పరిషత్తు సకలాంధ్రదేశమున వ్యాప్తి గాంచినందున ఆరవ మహాసభలను పెద్దఎత్తులో జరుపుటకు ఏర్పాట్లు చేయబడినవి.

19-20-21 ఏప్రిల్ 1950 తేదీలలో ఆదిలాబాదుజిల్లా మంచిర్యాల గ్రామమునందు పరిషత్తు ఆరవ వార్షికోత్సవ సభలు జరిగినవి.

రాజా మరశీమనోహరరావు గారు అధ్యక్షులుగా, శ్రీ కె.వి. కేశవులు గారు కార్యదర్శిగా ఏర్పడిన ఆహ్వానసంఘమువారు ఈ మహాసభలకు చక్కని సౌకర్యములు కలిగించి పరిషత్తు ప్రచారము నినుమడింపజేసిరి. సభలను శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు (ఆంధ్రప్రభ) ప్రారంభించిరి. శ్రీ ఇల్లిందల రామచంద్రరావుగారు అధ్యక్షత వహించిరి. ఈ సభలలో సుప్రసిద్ధ కవిపండితులు పాల్గొన్నారు. డా॥ చిలుకూరు నారాయణరావు, డా॥ గిడుగు సీతాపతి, శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారలు ప్రసంగించిరి. విద్వద్వరేణ్యులు శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు స్నాతకోపన్యాసము నొసగి పరిషత్తు పరీక్షలలో నెగ్గిన అభ్యర్థులకు విజయపత్రము లిచ్చి ఆశీర్వదించిరి. ఆ సంవత్సరమునకు శ్రీ పర్సా వెంకటేశ్వరరావుగారు అధ్యక్షులుగా, శ్రీ పులిజాల హనుమంతరావుగారు కార్యదర్శిగా నూత్న కార్యవర్గము ఎన్నుకోబడినది. ఈ ఎన్నికల తరువాత పరిషత్తు కొన్ని చిక్కుల నెదుర్కొని, దైవానుగ్రహమున వాని నధిగ మించ గలిగెను.

పరీక్షలు

అంతవరకు పరిషత్తు నడపుచుండిన ప్రాథమిక మాధ్యమిక ప్రవేశ పరీక్షలతోబాటు ఉన్నతస్థాయిలో విశారద-పూర్వభాగ, ఉత్తరభాగ పరీక్షల పాఠ్యప్రణాళిక సిద్ధము చేయబడెను. 1951 మార్చి నెలలో విశారద పూర్వభాగ పరీక్ష ఒక హైదరాబాదు కేంద్ర ములో ప్రారంభింపబడినది. 1953 మేనెలలో ఉత్తరభాగపరీక్ష జరుపబడినది.

పరిషత్తు ప్రాథమిక పరీక్ష ఎలిమెంటరీ స్థాయిలో, మాధ్యమిక పరీక్ష మిడిల్ స్థాయిలో, ప్రవేశపరీక్ష మెట్రిక్ స్థాయిలో ఉండునట్లు ప్రణాళికసిద్ధము చేయబడినది. ప్రజాస్వామ్య ప్రభుత్వమునకు అను సణ్యముగా వయోజన వోటింగుపద్ధతి రానున్నదని గ్రహించి పల్లె

ప్రజలలో చక్కని ప్రబోధము కలిగించుటకై పరీక్షలను సంవత్సరములో రెండుసార్లు జరుపునట్లు నిర్ణయింపబడెను.

ఆదిలాబాదు నుండి శ్రీకాకుళము జిల్లా దక్షిణమున చిత్తూరు మండలము వరకుగల సకలాంధ్రదేశమునను, బొంబాయి, మదరాసు, బెంగుళూరువంటి రాష్ట్రేతర భాగములలోను విరివిగా పరీక్షా కేంద్రములు వెలసినవి. ప్రతి సంవత్సరము పరిషత్తు పరీక్షలలో దాదాపు 4-5 వేలకు తక్కువ లేకుండ అభ్యర్థులు స్త్రీ పురుష వయో విచక్షణలేక పాల్గొన్నారు. దాదాపు 187 పరీక్షాకేంద్రములలో పరీక్షలు నిర్వహింపబడినవి. బాపట్లశాఖ కార్యకర్తల కృషిఫలితముగా స్థానికులైన శ్రీ నెమ్మని శేషమ్మగారు తమ భర్త జ్ఞాపకార్థము ప్రతి సంవత్సరము విశారద ఉత్తర భాగపరీక్షలో సర్వప్రథముడుగా నెగ్గిన విద్యార్థికి సముచిత బహుమతి ఇచ్చునట్లు 1116 రూప్యములు విరాళమిచ్చిరి.

భగీరథ ప్రయత్నమువలన అప్పటి హైదరాబాదు ప్రభుత్వము ప్రవేశపరీక్షను కొన్ని షరతులతో ఆమోదించెను. దాని ఫలితముగా ప్రవేశపరీక్షలో ఉత్తీర్ణులైనవారు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా నియుక్తులు కాగలిగిరి. దీర్ఘదృష్టితో పరిషత్తు నిర్వహించిన పరీక్షల ఫలితముగా పోలీసుచర్య జరిగిన వెంటనే రాష్ట్రములో ప్రజాప్రభుత్వము స్థాపించిన తెలుగు ప్రాథమిక పాఠశాలలకు తెలుగు బోధించు ఉపాధ్యాయుల కొరత లేకుండపోయినది. తరువాత విశారద పరీక్షగూడ ప్రభుత్వామోదము పొందెను.

ప్రచారకులు

పరిషత్తు ప్రచారమునకై ప్రత్యేకముగా ప్రచారకులు నియోగింపబడి జిల్లాలలో పనిచేసిరి. శ్రీ ఆకెళ్ళ సుబ్రహ్మణ్యంగారు కరీం

నగరం, నిజామాబాదు జిల్లాలలోను, శ్రీ గొట్టుముక్కల కృష్ణమూర్తి గారు నల్లగొండ జిల్లాలోను, శ్రీ దేవీప్రసాదుగారు మెదకుజిల్లాలోను, శ్రీ ఎదిరె చెన్న కేశవులు, శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ పల్లెర్ల జానకిరామశర్మగారలు మహబూబ్ నగరం జిల్లాలోను, శ్రీ నంబూరి సుబ్బరాజు, శ్రీ టి. కుమారస్వామిగారు వరంగల్లు జిల్లాలోను ప్రచారము చేసిరి. ఈ ప్రచారకుల కృషివలన తెలంగాణమున భాషా విషయములో చాల వెనుకబడియున్న నిజామాబాదు, ఆదిలాబాదు, మహబూబ్ నగరం జిల్లాలలో చక్కని చైతన్యము గలిగినది. నిజామాబాదు జిల్లాలో ఎందరో కార్యకర్తలు సృష్టింపబడినారు. 1952 నవంబరు 15 తేదీన నిజామాబాదు జిల్లాపరిషత్తు మహాసభలు జరిగినవి. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ టి. వి. నరసింగరావుగారు చక్కని ఏర్పాట్లు చేయించినారు. ఆ సభలను శ్రీ దేవులపల్లి రామానుజ రావుగారు ప్రారంభించిరి. శ్రీ చౌటుపల్లి హనుమంతరెడ్డిగారు అధ్యక్షత వహించిరి. ఈ సభల ప్రభావము జిల్లాలో గొప్ప పరిణామము కలిగించినది.

వయోజన విద్యాప్రచారము

పరిషత్తు లక్ష్యములలో నిరక్షరాస్యతా నిర్మూలనము ముఖ్యమైనది. తెలుగు పరీక్షలతోబాటు వయోజన విద్యా వ్యాప్తికి గూడ పరిషత్తు కృషి చేసినది. 1950 సంవత్సరమున జబ్బల్పూరులో జరిగిన "వయోజన విద్యా సదస్సు"లో పరిషత్తు ప్రతినిధులు పాల్గొని ఆ విషయము నాకళించికొని వచ్చిరి. 1950 సం॥ జూన్ 15 తేదీనుండి 30 తేదీవరకు పరిషత్తు పక్షమున హైదరాబాదులో "వయోజన విద్యా శిక్షణ కేంద్రము" నిర్వహింపబడెను. ఈ కేంద్రమునకు ప్రిన్సిపాలుగా సుప్రసిద్ధ వయోజన విద్యావేత్తలు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారును, ప్రధాన నిర్వాహకులుగా శ్రీ పాతూరి నాగభూషణము గారును పనిచేసిరి. ఈ కేంద్రమును ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆర్.

యస్. నాయక్‌గారు ప్రారంభించిరి. తెలుగు దేశమునందలి అన్ని మండలమునుండి 110 మంది విద్యార్థులు పాల్గొని శిక్షణ పొందినారు. చివరన అప్పటి విద్యాశాఖ డైరెక్టరు శ్రీ టి. సూర్యనారాయణరావు గారు అధ్యక్షత వహింపగా, డా॥ ఆర్.వి. రావుగారు స్నాతకోపన్యాసము చేసిరి. విజయపత్రము లొసగబడెను. 1951 ఫిబ్రవరి 17 తేదీనుండి 21 తేదీవరకు పరిషత్తు పక్షమున తెలంగాణము నందంతటను వయోజన విద్యావారము సమర్థవంతముగా జరుపబడినది.

తరువాత ప్రభుత్వ సహకారముతో పరిషత్తు హైదరాబాదు నగరమున 11 సాంఘిక విద్యా కేంద్రములను, తెలంగాణా జిల్లాలలో 64 వయోజన రాత్రి పాఠశాలలను నడిపినది. సింగరేణి బొగ్గుగనుల కార్మికుల కొరకై కొత్తగూడెము, ఇల్లెందు, బెల్లంపల్లి మొదలైన ప్రాంతాలలో 16 వయోజన పాఠశాలలు నిర్వహింపబడినవి. వేల సంఖ్యలో వయోజనులు పాల్గొని అక్షరాస్యులగుటయేగాక పరిషత్తు పరీక్షలలో ఉత్తీర్ణులైనారు.

గ్రంథాలయోద్యమము

పరిషత్తు గ్రంథాలయోద్యమ వ్యాప్తికి బలమైన చేయూతనిచ్చినది. 1952 సంవత్సరమున అఖిల భారత గ్రంథాలయ మహాసభలు హైదరాబాదులో జరిగినపుడు పరిషత్తు అధ్యక్ష కార్యదర్శులు అహ్వాన సంఘ కార్యదర్శులై ఆ సభలను ప్రశంసనీయంగా జరిపించిరి.

అప్పటి విద్యాశాఖ డైరెక్టరు శ్రీ పగిడి సేతు మాధవరావుగారు రాష్ట్రములో నిర్వహించిన ప్రాథమిక పాఠశాలా గ్రంథాలయోద్యమమునకు పూర్తిగా పరిషత్తే సహకరించి రెండులక్షల బాలసాహిత్య గ్రంథములను సేకరించి ఇచ్చినది.

సాంస్కృతిక కార్యక్రమాలు

పరిషత్తు రాష్ట్రమునందలి అనేక సాహిత్య సంస్థలతో వివిధ వైజ్ఞానిక కార్యక్రమాలతో పూర్తిగా సహకరించుచున్నది. కీర్తిశేషులైన చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారికి ఆస్థానకవి పట్టప్రదాన మహోత్సవము విజయవాడలో జరిపినపుడు పరిషత్తు ప్రతినిధులు పాల్గొని వారిని రజతకమలములతో సత్కరించి తమ భక్తిని వెల్లడించినారు. 1950 నవంబరులో మహారాష్ట్ర కర్ణాటక ఆంధ్రసాహిత్య సంస్థలు పరస్పర సహకారముతో హైదరాబాదు నగరమున సంస్కృతి సంగమోత్సవము జరిపినపుడు పరిషత్తు ప్రధానపాత్ర వహించినది. అఖిల భారత సంస్కృతి మహాసభ 1951 మార్చిలో ఢిల్లీనగరమున జరిగినపుడు పరిషత్తు కార్యదర్శి ఆ మహాసభా ప్రతినిధిగా వెళ్ళెను.

హైదరాబాదు నగరమున కళాశాల లన్నియు కలసి ఆంధ్రాభ్యుదయోత్సవములు జరుపు నడుపు విద్యార్థులను ప్రోత్సహించి పరిషత్తు సముచిత సహాయము చేసినది. ఉస్మానియా విశ్వవిద్యాలయములో ఆంధ్రాభ్యుదయోత్సవములు తొలిసారిగా జరుపుటకు పరిషత్తు భాగస్వామిగా ఉండెను.

రాయలసీమ, సర్కారు ప్రాంతములనుండి అప్పుడప్పుడు ప్రముఖ నాయకులు హైదరాబాదు విచ్చేసినపుడు వారికి యిక్కడి వారితో పరిచయము కలిగించుటకు పరిషత్తు పరిచయ గోష్ఠుల నేర్పాటు చేయుచుండెను. సాహిత్య సాంస్కృతిక సంస్థలద్వారా ఆంధ్రుల సమైక్యతకు పరిషత్తు చేయవలసినంత కృషి చేసినది.

స్తబ్ధత వహించిన లక్ష్మణరాయ పరిశోధక మండలి కార్యక్రమాలు మరల కొనసాగుటకు పరిషత్తు తోడ్పడినది. తెలంగాణా గ్రంథాలయ సంఘమునకు కార్యాలయ వసతి కల్పించినది. హైదరా

బాదులోని హిందీ, ఉరుదూ భాషా సంస్థలతో స్నేహ సంబంధాలు కలిగియున్నది. తెలుగు లిపి సంస్కరణ కార్యాలయమునకు పరిషత్తు కేంద్రమైనది. అఖిల భారత తెలుగు రచయితల సమావేశమునకు పరిషత్తు సహకరించినది. యువ భారతి కార్యకలాపాలకు పరిషత్తు తోడ్పడినది.

రాష్ట్రములో అనేక సారస్వత సభలు జరిపి ఉత్తమ కవి పండితుల నాహ్వానించి సన్మానములు చేసినది. శ్రీ మల్లంపల్లి సోమ శేఖరశర్మ, శ్రీ మునిమాణిక్యం నరసింహారావు, శ్రీ పింగళి లక్ష్మీ కాంతం, డా॥ నేలటూరి వెంకటరమణయ్య, శ్రీ గడియారం వెంకట శేష శాస్త్రి, శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు, శ్రీ వేదాల తిరువేంగళా చార్యులు, శ్రీ తల్లావఝుల శివశంకరస్వామి, శ్రీ విశ్వనాథ సత్య నారాయణ, శ్రీ నండూరి బంగారయ్య, డా॥ పుట్టపర్తి శ్రీనివాసా చార్యులు, శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి, శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి, శ్రీ కురుగంటి సీతారామయ్య వంటి విద్వాంసుల నాహ్వానించి వారిచే సాహిత్య - చారిత్రక, వైజ్ఞానికోపన్యాసము లిప్పించుట జరిగినది.

సాహిత్యముతోబాటు ఇతర కళలనుగూడ ప్రచారము గావించు టకు పరిషత్తు కృషిసల్పినది. వార్షికోత్సవ సమయములందు లలితకళా ప్రదర్శనమును, ఉపన్యాసములు ఏర్పాట్లు చేయబడుచుండెను. 1952 అక్టోబరులో శ్రీ నటరాజ రామకృష్ణగారిని ఆహ్వానించి హైదరాబాదు నగరమున పలుచోట్ల నాట్యకళా ప్రదర్శనములు తత్సంబంధమైన ఉపన్యాసములు జరిపించనైనవి. శ్రీ కొండపల్లి శేషగిరిరావు చిత్రకళా ప్రదర్శనలను రెండింటిని శ్రీ కె. రాజయ్యగారి చిత్రకళా ప్రదర్శన మును ఒకదానిని పరిషత్తు నిర్వహించినది. టాగోరు శత జయంతి ఉత్సవాలను, గురుజాడ అప్పారావు శత జయంతి ఉత్సవాలను నిర్వ హించుటకు పరిషత్తు ప్రధానపాత్ర వహించినది.

పరిషత్తు సాధించిన విజయాలు

తూపురాన్ సభలపుడు హైదరాబాదు రాష్ట్రములోని విద్యా విధానము మారవలెననియు, ఉస్మానియా విశ్వవిద్యాలయములో ప్రాంతీయ భాషలకు అర్హతస్థానము కల్పించబడవలెననియు, ప్రాచ్య విద్యాపట్టములు పొందిన పండితులకు విశ్వవిద్యాలయ పట్టభద్రులతో సమాన వేతనముల నీయవలెననియు, హైస్కూలు తరగతులలో గూడ మాతృభాషలద్వారా విద్యాబోధన జరుగవలెననియు తీర్మానములు చేయబడియుండెను. వాటిని ఆచరణకు తెప్పించుటకై తగిన కార్య విధానమును రూపొందించుటకు పరిషత్తు ఒక ఉపసంఘము నేర్పరచెను. అందు ఆచార్య తణికెళ్ళ వీరభద్రుడు, శ్రీ యం. హనుమంతరావు నాయుడు, శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులు, శ్రీ దేవులపల్లి రామానుజరావు, శ్రీ యన్. నరోత్తమరెడ్డిగారలు సభ్యులుగా ఉండిరి. ఈ రాయబారవర్గము అప్పటి విద్యాశాఖామాత్యులు, రాజా ధోండే రాజ్ బహద్దరుగారిని కలిసికొని సంప్రదింపులు జరిపి నివేదికలు సమర్పించిరి. ఈ ప్రతినిధి వర్గమువారు చేసిన చర్యలకు మంత్రిగారు సంతృప్తిచెంది హైస్కూలు తరగతులవరకు ప్రాంతీయ భాషలైన తెలుగు, మరాఠీ, కన్నడములలో విద్యాబోధన జరుగవలెనని ఉత్తరువు లొసగిరి. తరువాత ఇదే ప్రతినిధి వర్గమువారు ఉస్మానియా విశ్వవిద్యాలయము వైస్ ఛాన్సలరు నవాబ్ అలీయావర్ జంగ్ గారిని కలిసికొని గట్టిగా వాదించి, ఇంటర్మీడియట్, బి.ఏ. తరగతుల వరకు మాతృభాషలో విద్యాబోధన జరిపించుటకు అంగీకరింపజేసినారు.

పోలీసుచర్య తరువాత శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారు ఉస్మానియా విశ్వవిద్యాలయమును కేంద్రప్రభుత్వము స్వాధీనము చేసికొని హిందీ విశ్వవిద్యాలయముగా మార్చవలెనని ప్రయత్నించినపుడు పరిషత్తు తీవ్రముగా ప్రతిఘటించి నగరములో ఒక పౌర సంఘమును

స్థాపింపజేసినది. దాని ద్వారా ఆ ప్రయత్నమును విరమింపజేసినది. ప్రాచ్యవిద్యా పట్టభద్రులకు తక్కిన పట్టభద్రులతో సమాన వేతనము లిప్పించుటకు ప్రభుత్వముచే అంగీకరింపజేసినది.

ప్రభుత్వ కార్యాలయములలో ప్రజల మాతృభాషలకు తగిన పరిగణన లేనందున చాల ఇబ్బందులు కలుగుచుండెను. అందుకై పరిషత్తు తగిన ఆందోళన జరిపి ప్రభుత్వ వ్యవహారములు క్రమముగా తెలుగులోనే జరుపుటకు ఆమోదింపజేసినది.

1951-ఆగష్టు 30 తేదీన రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాదుగారు హైదరాబాదునకు విచ్చేసినపుడు పరిషత్తు ప్రతినిధులు వారిని దర్శించి పరిషత్తు కృషిని వివరించి ప్రభుత్వ సహాయము నర్థించిరి ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిపాలనా విధానమును గురించి తమ అసమ్మతి తెలిపి వారి సానుభూతి సంపాదించిరి.

ప్రభుత్వ సహకారము

పరిషత్తు కృషిని గుర్తించి అప్పటి హైదరాబాదు ప్రభుత్వము ముఖ్యముగా విద్యామంత్రి శ్రీ ఫూల్‌చంద్‌గాంధిగారు పరిషత్తునకు భవన నిర్మాణస్థలమును, ధనరూప వార్షిక విరాళమును అనుగ్రహించిరి. అప్పటి విద్యామంత్రి శ్రీ ఫూల్‌చంద్‌గాంధిగారు పరిషత్తునకు 1950 సంవత్సరమున హైదరాబాదులోని బొగ్గులకుంటలో 1815 చ. గజముల భూమిని ఉచితముగా ఇప్పించిరి. ప్రతి సంవత్సరము పరిషత్తునకు 18000 రూపాయలు గ్రాంటుగా ఇచ్చునట్లు ఉత్తరువు లొసగిరి. ఈ గ్రాంటే నేటివరకును అవిచ్ఛిన్నముగా కొనసాగు చున్నది. ఈ సందర్భములో పరిషత్తునకు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు చాల తోడ్పడిరి. అప్పటి విద్యామంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు పరిషత్తు ప్రవేశపరీక్షను ఆమోదించిరి. ఈ సందర్భ

ములో విద్యాశాఖ కార్యదర్శిగా ఉండిన శ్రీ యల్.యన్. గుప్తగారి సహాయము చిరస్మరణీయము. హైదరాబాదుజిల్లా కలెక్టరుగా ఉండిన శ్రీ పర్సా వెంకటేశ్వరరావుగారు సికింద్రాబాదు సమీపమున పరిషత్తునకు 3 ఎకరముల భూమిని ఉచితముగా ఇప్పించిరి. ఆ భూమి పరిషత్తునకు లభ్యమగుటలో శ్రీ ఎన్. దుర్గయ్యగారి సహాయము మరువరానిది.

సప్తమ వార్షికోత్సవ మహాసభలు - అలంపురము

వివిధ కార్యక్రమాల ద్వారా, పరీక్షలద్వారా యావదాంధ్ర దేశమున విశేష ప్రచారము నందిన పరిషత్తు మహబూబ్ నగరం జిల్లా లోని అలంపురములో సప్తమ మహాసభలను జరుపుటకు నిశ్చయించినది. శ్రీ చల్లా వెంకటరామారెడ్డిగారు అధ్యక్షులుగా, శ్రీ గన్నమరాజు రామేశ్వరరావు, శ్రీ గడియారం రామకృష్ణశర్మ కార్యదర్శులుగా ఆహ్వాన సంఘ మేర్పడెను. 11-12-13-14 జనవరి 1953 తేదీలలో అలంపురమున సప్తమ మహాసభలు మహోన్నత స్థాయిలో జరుపబడినవి. భారత ఉపాధ్యక్షులు డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ పండితులు సభలను ప్రారంభించిరి. శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు సభాధ్యక్షత వహించిరి. ఆస్థానకవి శ్రీ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రిగారు ఆశీర్వదించిరి. ఆంధ్రదేశము నందలి ప్రసిద్ధరచయితలు, విద్వాంసులు అందరును పాల్గొనిరి. ఈ సభకు వచ్చిన 30 వేలమంది ప్రజలను గాంచి భారత దేశపు నలుమూలలనుండి వచ్చియుండిన ప్రసిద్ధ పత్రికా ప్రతినిధులు ఆశ్చర్యచకితులైరి. ఈ సభలు ఆలిండియా కాంగ్రెసు సభలవలె జరిగినవని పత్రికలలో ప్రశంసాలేఖలు ప్రకటించిరి.

ఆ సంవత్సరమునకు శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు అధ్యక్షులుగా, శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు ఉపాధ్యక్షులుగా, శ్రీ పులిజాల హనుమంతరావుగారు ప్రధాన కార్యదర్శిగా నూతన

కార్యవర్గము ఎన్నుకోబడినది. ఈ మహాసభల తరువాత పరిషత్తు ద్విగుణీకృతోత్సాహముతో పనిచేసినది.

స్వాతంత్ర్యము లభించిన తరువాతగూడ ప్రభుత్వము పరిషత్తునకు తగినంత సహాయము చేసి ప్రోత్సహింపకపోయినను, పరిషత్తు పరీక్షలను ఆమోదించుటలో ఇబ్బందులను కలిగించుచున్నను నిరుత్సాహము నొందక కార్యకర్తలు ప్రజల ఆదరాభిమానములతో సంస్థను జయప్రదముగ నిర్వహించినారు.

భవన నిర్మాణారంభము

ప్రభుత్వముచే లభించిన స్థలమునందు పరిషత్తు కార్యాలయమునకై 1954 సంవత్సరమున కొన్ని గదులు నిర్మింపబడెను. ఆ గదులకు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ప్రారంభోత్సవము చేసిరి. ఆ సభకు ఉస్మానియా విశ్వవిద్యాలయోపాధ్యక్షులు డా॥ సూరి భగవంతముగారు అధ్యక్షత వహించిరి. దినదినము పెరుగుచున్న పరిషత్తు కార్యకలాపములకు ఆ కొద్దిపాటి గదులు సరిపోలేదు. పరిషత్తునకు అన్ని అవసరములు తీరగల పెద్ద భవనము, తగిన హాలును నిర్మించుటకై పరిషత్తు కార్యకర్తలు విశేషకృషి సాగించిరి.

1955లో శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు అధ్యక్షులుగా, శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు ఉపాధ్యక్షులుగా శ్రీ పులిజాల హనుమంతరావుగారు కార్యదర్శిగా నూతన కార్యవర్గము ఎన్నుకోబడినది.

ప్రచురణలు

పరిషత్తు ప్రణాళిక ననుసరించి ఉత్తమ గ్రంథములు వ్రాయించి ప్రకటించు కార్యమున గూడ తగిన కృషి చేసినది. పండిత సారస్వత విభాగములో కావ్యాలంకార సంగ్రహము, విక్రమాంకదేవ చరిత్ర, గీర్వాణ రూపకము, ప్రబంధపాత్రలను ప్రజా సారస్వత విభాగ

మున ఆంధ్రుల చరిత్ర, ఆంధ్రుల సాంఘిక చరిత్ర, ఆంధ్రులు-చరిత్ర, వ్యాకరణ వివరణము, సారస్వత మంజూష, మన రాజ్యాంగము, గ్రంథాలయములు, సైన్సుకథ, సారస్వత వ్యాసముక్తావళి, పౌర ధర్మశాస్త్రములను, బాలసారస్వత విభాగమునందు- బాబు కథలు, రవీంద్రుడు, షిల్లలే నయము, మిఠాయిచెట్టు, మన పండుగలు, మనదేశము, భారతదేశ జంతువులు, భారతదేశ ప్రజలు, జీవిత చరిత్రలు, పిల్లల ఆటలు, కన్నె పాటలు, వీరగాథలు 1-2-3 భాగాలు, ప్రతాపరుద్రీయము అను పుస్తకములను విద్వాంసులచే వ్రాయించి మొత్తము 36 గ్రంథాలను ప్రకటించినది. వయోజనవిద్యా ప్రచారము నకై పరిషత్తు వ్రాయించిన వయోజన విద్య, గ్రామలక్ష్మివాచకము, తెలుగు పలుకు పరమ ప్రయోజనకరములని విద్యావేత్తలచే ప్రశంస లందినవి. పరిషత్తు ప్రచురణలకై మంచిర్యాల మహాసభల అహ్వాన సంఘమువారు 5500 రూపాయలను, అలంపూరు మహాసభల ఆహ్వాన సంఘమువారు 5000/- రూపాయలను పరిషత్తునకు విరాళ మొసగి తోడ్పడిరి.

పరిషత్తు వ్రాయించి ప్రకటించిన-శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారి 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'కు 1955 సంవత్సరమున ఉత్తమ గ్రంథముగా పరిగణింపబడి కేంద్ర సాహిత్య అకాడెమీ వారిచే 5000 రూపాయల బహుమానము లభించినది.

సుప్రసిద్ధులైన పండితవరేణ్యులచే ఇప్పించబడిన ఆంధ్ర మహాభారతోపన్యాసములు,ఆంధ్ర భాగవతోపన్యాసములు ప్రకటింపబడినవి. ఈ రెండు గ్రంథములును ఉస్మానియా, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయములలో పాఠ్య గ్రంథములుగా నిర్ణయింపబడి యున్నవి.

రాజకీయ పరిణామములవలన ఆంధ్రదేశము ముక్కలైపోయి చాల భాగము మదరాసు రాష్ట్రములోను, కొంత ఒరిస్సాలో, కొంత

మైసూరులో, బహుభాగము హైదరాబాదు రాష్ట్రములో, కొంత మధ్య రాష్ట్రములలో చెదరిపోయినది. ఇందువలన ఆంధ్రజాతి నానా కష్టముల పాలైనది. స్వతంత్ర రాష్ట్రము లేనందువలన అనుభవించు కష్టములను దూరము చేసికొనుటకై మదరాసు రాష్ట్రములోని ఆంధ్ర సోదరులు ఆంధ్రరాష్ట్ర సిద్ధికై ఆంధ్రోద్యమమును ప్రారంభించిరి. బాపట్లలో 1913 సంవత్సరమున ప్రథమ మహాసభ జరిగి స్వతంత్ర ఆంధ్ర రాష్ట్రము కావలెనని తీర్మానించిరి. ఆ ఉద్యమ ప్రభావము శ్రీ పొట్టి శ్రీరాములుగారి ఆత్మబలిదానములవలన 1-10-1953 తేదీన ఆంధ్ర రాష్ట్ర మవతరించినది. విశేషభాగమైన తెలంగాణము లేనిదే రాష్ట్రము సమగ్రము కాదనియు, విశాలాంధ్ర సంసిద్ధికై మరొక ఉద్యమము అవసరమనియు ఆంధ్ర నాయకులు గుర్తించిరి. విజ్ఞులు, దూరదృష్టి గలవారు అయిన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఈ విశాలాంధ్రోద్యమము తమనుండి ఆరంభమైనచో వెనుకబడియున్న తెలంగాణా ప్రజలలో అనుమానములు కలుగవచ్చుననియు, భేదభావములు ప్రజల వచ్చు ననియు ఊహించిరి. ఈ ఉద్యమము తెలంగాణము నుండియే ప్రారంభము కావలయుననియు, అందువలన ఆంధ్రజాతి సమైక్యము సాధ్యమగుననియు విశ్వసించిరి. వెంటనే హైదరాబాదునకు వచ్చి ఆంధ్ర పితామహులు శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారితో మంతనములాడిరి. రాజనీతి విశారదులైన పంతులుగారు ఈ మహా కార్యమును నిర్వహింపగల సమర్థులని భావించి ఆ మహాకార్య భారమునకు శ్రీ దేవులపల్లి రామానుజరావు గారిని సూచించిరి. వారూహించినట్లే జరిగినది. పరిషత్తు కార్యకర్తలు విశాలాంధ్రోద్యమమునకు మూల స్తంభములైరి. వెంటనే విశాలాంధ్ర మహాసభ స్థాపించబడెను. ఎన్నో ప్రతిఘటనల నెదుర్కొనవలసి వచ్చెను. చివరకు 1956 లో హైదరాబాదు రాష్ట్రము మూడు ముక్కలై పోయెను. 1 నవంబరు 1956 తేదీన హైదరాబాదు రాజధానిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అవతరించినది. తెలుగువారి చిరకాల స్వప్నము సత్యమైనది. తరువాత పరిషత్తు బాధ్యతలు పెరిగినవి.

4. ఆంధ్రప్రదేశ్ అవతరణము తరువాత

భవన నిర్మాణము

1954 లో కార్యాలయమునకై నిర్మించిన కొన్ని గదులు అభివృద్ధి చెందుచున్న పరిషత్తు అవసరాలకు చాలలేదు. ఆంధ్రప్రదేశ్ అవతరణము తరువాత పరిషత్తు కార్యకర్తలు భవన నిర్మాణమునకై యథాశక్తి కృషి చేసిరి. ఇదివరలో హైదరాబాదు ప్రభుత్వము ఇచ్చియుండిన స్థలము నానుకొని విశాలమైన స్థలము పోలీసు స్టేషన్ భవనము ఉండినవి. ఆ స్థలము పూర్తిగా లభించినగాని పరిషత్తు భవన నిర్మాణము సాధ్యము కాదని ఇంజనీర్లు చెప్పిరి. ఆ చోటుకై ప్రభుత్వము నర్థించుట జరిగెను. అప్పుడు హోం మంత్రిగా ఉండిన డా॥ బెజవాడ గోపాలరెడ్డిగారు పరిషత్తు అవసరములను గుర్తించి నిరుపయోగముగ నుండిన పోలీసు స్టేషను భవన స్థలమును దాదాపు 1335 చదరపు గజముల వైశాల్యము గల భూమిని పరిషత్తునకు స్వాధీనముచేయ నిర్ణయించిరి. ఆ నిర్ణయము ననుసరించి అప్పటి భవనముల మంత్రి శ్రీ మందుముల నరసింగరావు గారును, స్థానిక సంస్థల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గారును ఈ భూమిని పరిషత్తు స్వాధీనము చేయుటలో పూర్తిగా సహకరించినారు. ఈ కార్యమునకు అప్పటి P.W.D. సహాయ కార్యదర్శి శ్రీ యమ్. రామప్ప గారు చాల తోడ్పడిరి. భూమి లభ్యమైన తరువాత ఇప్పటి ఆడిటోరియం నిర్మాణమునకు 1959 అక్టోబరులో కేంద్రప్రభుత్వ సాంస్కృతిక - వైజ్ఞానిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీరుద్దారు శంకుస్థాపనము గావించిరి. 1960 మే నెలలో చురుకుగా భవన నిర్మాణ కార్యము ప్రారంభమై కొనసాగినది. ఈ భవన నిర్మాణమునకు కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వములు ఆర్థిక సహాయము చేసి పూర్తిగా

తోడ్పడినవి. మునిసిపల్ కార్పొరేషనువారు, ఖమ్మము, హైదరాబాదు జిల్లా పరిషత్తులు, నిజాం షుగర్ ఫ్యాక్టరీవారు, కొందరు కంట్రాక్టర్లు, హైదరాబాదు జిల్లా గ్రంథాలయ సంస్థ ధన సహాయము చేసిరి. వీరందరి తోడ్పాటుతో పరిషత్తు ఉద్దేశించిన విధముగా తగిన భవనములు, పెద్ద ఆడిటోరియములు నిర్మాణము త్వరితగతిని కొనసాగినది.

రాష్ట్ర ప్రభుత్వము నుండి సకాలములో సముచిత సహాయము లభించుటలో అప్పటి విద్యామంత్రి శ్రీ యస్.బి.పి. పట్టాభిరామారావు గారును, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారును, ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారును విశేషముగ తోడ్పడి పరిషత్తు కృతజ్ఞతకు పాత్రులైనారు.

భవన నిర్మాణము కొనసాగుచున్నందున పరిషత్తు కార్యవర్గమును మార్చదలపక ఈ నిర్మాణకార్యము పూర్తి అగునంతవరకును వెనుకటి కార్యవర్గమే పనిచేయవలెనని మరల 1958 సంవత్సరమున సర్వసభ్య సమావేశమునాడు తీర్మానింపబడెను. ప్రధాన కార్యదర్శిగా ఉండిన శ్రీ పులిజాల హనుమంతరావుగారు తమ ఇంటి వ్యవహారములకై పూర్తి కాలము వినియోగింపవలసి వచ్చినందున తమ పదవిని వదలుకొనిరి. ఆ స్థానమున శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు నియమింపబడిరి.

పట్టుదలతో భవన నిర్మాణ కృషి సాగినందున 1962 నాటికి భవన నిర్మాణము పూర్తి అయినది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు 26-1-1962 తేదీన పరిషత్తు భవనముల ప్రవేశ మహోత్సవమును జరిపిరి. ఈ నిర్మాణ కార్యమున శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు తమ సర్వశక్తులు ధారపోసిరి. వారి పట్టుదల లేకయుండిన ఇంత మహా భవనము అంత త్వరగా నిర్మాణమై యుండెడిది కాదు.

పరిషత్తు భవనములకు వెనుకవైపున ఉన్న చిన్న మునిసిపల్ రోడ్డు స్థలమును 412 చ. గజముల విస్తీర్ణమొగల దానిని సిటీ మున్సిపల్ కార్పొరేషన్ వారు ఉచితముగా ఇచ్చిరి. ప్రస్తుతము పరిషత్తు భవనములకు హైదరాబాదు నగరమండలి ప్రధానమైన ప్రదేశములో 3650 చదరపు గజముల స్థలము లభించినది. ఇంతవరకు భవన నిర్మాణమునకై 3 లక్షల 10 వేల రూపాయలు వ్యయింపబడినవి.

గ్రంథాలయ పఠనాలయములు

పరిషత్తు కార్యాలయమున విలువగల ఉత్తమ గ్రంథములతో గ్రంథాలయ మేర్పడినది. దాదాపు 4950 గ్రంథములు సంస్కృత-ఆంధ్ర-ఆంగ్ల-ఉరుదూ-పారసీ-హిందీ- కన్నడ భాషలలో సేకరించబడినవి దేనివలన ఎందరో ప్రాచ్య భాషా పరీక్షలకు చదువు విద్యార్థులు, పరిశోధనచేయు పండితులు, సాహిత్యాభిమానులు ప్రయోజనమును పొందుచున్నారు. హైదరాబాదు గ్రంథాలయ సంస్థ వారు పరిషత్తు గ్రంథాలయ భవనమునకు 15000/- రూ. విరాళ మొసగిరి.

ఒక పఠనాలయము గూడ నడుపబడుచున్నది. ప్రతి దినము సాయంకాలము 4 గంటల నుండి రాత్రి 8 గంటలవరకు ఈ పఠనాలయము పనిచేయును. ఇందు తెలుగు-ఇంగ్లీషు-హిందీ భాషలలో దిన-వార-మాస పత్రికలు దాదాపు 16 వరకు తెప్పించబడుచున్నవి.

శ్రీ రాజా రామేశ్వరరావుగారు (వనపర్తి) తమ సంస్థానము ప్రాచీనకాలము నుండి సేకరించియుంచిన అమూల్యములైన ముద్రితాముద్రిత గ్రంథములు, ఇంగ్లీషు-సంస్కృతాంధ్ర-ఉరుదూ - పారసీ భాషలలో ఉన్న వానిని 887 టిని పరిషత్తు గ్రంథాలయమునకు 6 అల్మైరాలతో గూడ విరాళ మొసగినారు. ప్రతి సంవత్సరము ఈ గ్రంథాలయ పఠనాలయములకు ప్రభుత్వము 300/- రూపాయ

లను, హైదరాబాదు సిటీ గ్రంథాలయ సంస్థ 2500/- రూపాయలను గ్రాంటుగా ఇచ్చి తోడ్పడుచున్నవి.

పండిత శిక్షణ కళాశాల

ప్రభుత్వము నిర్వహించు తెలుగు పండితుల శిక్షణకళాశాలలో పరిషత్తు విశారద పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని స్వీకరింపనందున వారు చాల చాల ఇబ్బందులు పడుచుండిరి. అందుకు ప్రయత్నించి హైదరాబాదు నగరమున పరిషత్తు భవనములలో పండిత శిక్షణ కళాశాలను ప్రారంభించి విశారద వారికి శిక్షణ నిచ్చుటకు ప్రభుత్వానుమతి పొందుట జరిగినది. 22-10-1964 తేదీన పండిత శిక్షణ తరగతుల ప్రారంభోత్సవము జరుపబడెను. అప్పటి డి. పి. ఐ. శ్రీ ఎల్. బుల్లయ్యగారు అధ్యక్షత వహింపగా విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్ ఎన్. గుప్తగారు తరగతులను ప్రారంభించిరి. సంవత్సరమునకు రెండు తడవలుగా స్వల్పకాలిక శిక్షా ప్రణాళికతో ఈ శిక్షణ తరగతులు నిర్వహింపబడుచున్నవి. ఆంధ్రదేశమునందలి అన్ని జిల్లాలవారును, రాష్ట్రేతర ప్రాంతాలవారును వచ్చి ఈ తరగతులలో శిక్షణ పొందుచున్నారు.

ప్రాచ్య కళాశాల

ఉస్మానియా విశ్వవిద్యాలయము వారు పరిషత్తు విశారద పరీక్షను తమ ప్రాచ్యభాషల ఎంట్రెన్సు పరీక్షతో సమానముగా పరిగణించి ఆ పరీక్షలో ఉత్తీర్ణులైనవారు ఏ ప్రాంతమువారైనను నిరభ్యంతరముగా తమ Dip.O.L. పరీక్షలో పాల్గొనుటకు అనుమతించి తోడ్పడిరి. విశారదలో నెగ్గిన అభ్యర్థులు ప్రాచ్యభాషా పట్టములు పొంది విశేష ప్రయోజనము పొందవలెనను ఉద్దేశముతో పరిషత్తు భవనములలో 15-1-65 తేదీన సాయం ప్రాచ్యకళాశాల ప్రారంభించబడినది.

27-8-65 తేదీన పరిషత్తు ప్రాచ్యకళాశాలా ప్రారంభోత్సవము శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారి అధ్యక్షతలో జరిగినది. ఆర్థికమంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డిగారు ప్రారంభించిరి. శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు కళాశాల ఆవశ్యకతను వివరించిరి. ప్రసిద్ధ పండితులైన శ్రీ సరిపెల్లి విశ్వనాథశాస్త్రిగారు ప్రిన్సిపాలుగాను, ఆచార్య శ్రీ దివాకర్ల వేంకటావధాని, డా॥ బి. రామరాజు, డా॥ పల్లా దుర్గయ్య, డా॥ సి. నారాయణ రెడ్డి, డా॥ పి. యశోదారెడ్డి, డా॥ పాటిబండ మాధవశర్మ, డా॥ శ్రీరామశర్మ, శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి, శ్రీ పెరవలి లింగయ్యశాస్త్రి గారలు అధ్యాపకులుగాను ప్రతిఫలము గ్రహింపక పనిచేసి కళాశాలా స్థిరత్వమునకు తోడ్పడినారు.

ప్రభుత్వమునుండి కళాశాలకు గ్రాంటు లభించువరకును పరిషత్తు అన్ని వ్యయములను భరించి నిర్వహించినది. ప్రస్తుతము ప్రభుత్వ సహాయము లభించుచున్నది. ఈ కళాశాలలో డిప్-ఓ-యల్, బి-ఓ-యల్, యం-ఓ-యల్. పరీక్షలకు తరగతులు నడచుచున్నవి. ప్రతి సంవత్సరము స్త్రీలు-పురుషులు 200 మంది వరకు ఈ కళాశాలలో చదువుచున్నారు.

15-5-72 నాడు జరిగిన సర్వసభ్య సమావేశము ప్రాచ్య కళాశాల నిర్వహణకొరకు ప్రత్యేక సంఘాన్ని యీ క్రింది సభ్యులతో పరిషత్తు యేర్పాటు చేసినది.

(1) శ్రీ దేవులపల్లి రామానుజరావు (Chairman & Correspondent)
(2) శ్రీ యం. రామప్ప
(3) శ్రీమతి యశోదారెడ్డి M.A Ph.D.
(4) శ్రీ జి.వి. సుబ్రహ్మణ్యం M.A.Ph.D.
(5) శ్రీ కె. గోపాల కృష్ణారావు M.A.Ph.D.

(6) శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తి M.A.
(7) శ్రీ కె.కె. రంగనాథాచార్యులు కళాశాల ప్రిన్సుపాల్.
(8) ఉపాధ్యాయుల ప్రతినిధి శ్రీ ఆర్. శ్రీహరి
(9) విశ్వవిద్యాలయ ప్రతినిధి డా. సి. నారాయణరెడ్డి
(10) ప్రభుత్వ ప్రతినిధి
(Deputy Director of Oriental Languages)

ప్రచురణలు

పరిషత్తు ప్రాథమిక-ప్రవేశ పరీక్షల పాఠ్యగ్రంథములను ఇంచుమించుగ అన్నిటిని పరిషత్తు ప్రకటించుచున్నది. ఈ కాలములో ప్రజా సారస్వత విభాగమున భారతదేశచరిత్ర, భూగోళవిజ్ఞానము, చేతి పరిశ్రమలు, పల్లెపదాలు, స్త్రీల రామాయణపుపాటలు, స్త్రీల పౌరాణికపు పాటలు, ఉరుదూ - తెలుగు స్వబోధిని, ఇంగ్లీషు - తెలుగు స్వబోధిని, హిందీ-తెలుగు స్వబోధిని ప్రకటింపబడినవి. పండిత సారస్వత విభాగమున ఆంధ్ర వాఙ్మయ చరిత్ర, దశరూపకసారము, ప్రాక్పశ్చిమ తత్త్వశాస్త్ర చరిత్ర 2 భాగములు, సంస్కృత వాఙ్మయ చరిత్ర, తెలుగుహాస్యము, శ్రీనాథుని కవిత్వతత్త్వము, నేలటూరివారి వాఙ్మయ వ్యాసమంజరి, గాథాసప్తశతి, సాహిత్య సోపానములు అనునవి ప్రకటింపబడినవి. వీనిలో జానపద వాఙ్మయమునకు సంబంధించిన పల్లెపదాలు - స్త్రీల పాటలు ప్రత్యేకముగ పేర్కొనదగినవి. ఆంధ్రేతరులు ఉరుదూ-హిందీ-ఇంగ్లీషు భాషలద్వారా స్వయముగ తెలుగు నేర్చుకొనుటకు వ్రాయించి ప్రకటించిన స్వబోధినులు మిగుల ప్రయోజనకరములుగ ఉన్నవని ప్రశంసలు పొందినవి.

పుస్తక విక్రయశాల

ఉత్తమ గ్రంథములను ప్రకటించుటేకాక వానిని దేశమునందలి గ్రంథాలయములకు అందజేయుటకై పరిషత్తు భవనములలో విక్రయ

శాల ప్రారంభించబడినది. ఇందు పరిషత్తు ప్రచురణలు, ప్రసిద్ధ పండితులు వ్రాసిన గ్రంథములు, ఆంధ్రవాఙ్మయమునందలి అన్ని విధములైన ప్రక్రియలకు సంబంధించిన రచనలు సేకరించబడి విక్రయింపబడుచున్నవి. ధనార్జన దృష్టితోగాక ఉత్తమ గ్రంథములు పంపిణీచేసి తెలుగువారిలో పఠనాసక్తిని పెంపొందించు ఉద్దేశముతో ఈ విక్రయ విభాగము లాభప్రదము గాకపోయినను నిర్వహింపబడుచున్నది.

సాహిత్య కార్యక్రమాలు

ప్రతి సంవత్సరము పరిషత్తు పక్షమున ప్రసిద్ధ పండితులు-యువ రచయితలు రచించి ప్రచురించిన గ్రంథముల ఆవిష్కరణ సభలను, కృతి సమర్పణోత్సవములను, విద్వద్గోష్ఠులను, మహాపురుషుల జయంతులను, సాహిత్యోపన్యాసములను ప్రతి సంవత్సరము ఏర్పాటు చేసి దేశీయులలో సాహిత్యాభిరుచిని రచయితలకు ప్రోత్సాహమును కలిగించుచున్నది.

పరిషత్తు భవనముల ట్రస్టు నిర్మాణము

పరిషత్తు క్రమాభివృద్ధిని చెందుచు దాదాపు పది లక్షల రూపాయలు విలువచేయు భవనములతో మహాసంస్థగా రూపొందినది. కాల పరిస్థితుల ననుసరించి పరిషత్తు స్థిరాస్తులను రక్షించి ఇంకను అభివృద్ధి చేయుటకై సర్వాధికారములుగల అయిదుగురు సభ్యులతో ఒక ధర్మకర్తల సంఘమును ఏర్పాటుచేయు అవసరము ఉన్నట్లు గుర్తింపబడినది. 22-12-1971 తేదీనాడు జరిగిన సర్వసభ్య సమావేశమునందు శ్రీ నూకల నరోత్తమరెడ్డి, శ్రీ దేవులపల్లి రామానుజరావు, శ్రీ మాటేటి రామప్ప, శ్రీ గడియారం రామకృష్ణశర్మ, శ్రీ యస్.యన్. రెడ్డి (రిటైర్డు పోలీసు కమీషనరు) గారలు గల ట్రస్టు ఎన్నుకోబడినది. ఈ సభ్యులుగల పరిషత్తు భవనముల ట్రస్టుపై తీర్మానము ననుసరించి చట్టబద్ధముగ రిజిష్టరు చేయబడినది. పరిషత్తు భవనముల రక్షణ బాధ్యతలు ఈ ధర్మకర్తల సంఘపరము చేయబడినవి.

22-12-71 సర్వసభ్య సమావేశమున క్రింది కార్యవర్గము ఎన్నుకోబడినది.

శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు	(అధ్యక్షులు)
శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు	(ఉపాధ్యక్షులు)
శ్రీ మాటేటి రామప్పగారు	(ఉపాధ్యక్షులు)
శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు	(ప్ర. కార్యదర్శి)
శ్రీ ధవళా శ్రీనివాసరావుగారు	(స. కార్యదర్శి)
శ్రీ ఆదిరాజు వీరభద్రరావుపంతులు	(సభ్యులు)
డా॥ దివాకర్ల వేంకటావధానిగారు	,,
శ్రీ పర్సా వేంకటేశ్వరరావుగారు	,,
శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు	,,
శ్రీ పి. లింగయ్య శాస్త్రిగారు	,,
శ్రీ దాశరథి కృష్ణమాచార్యులుగారు	,,
డా॥ బి. రామరాజుగారు	,,
డా॥ పల్లా దుర్గయ్యగారు	,,
డా॥ సి. నారాయణరెడ్డిగారు	,,
డా॥ పి. యశోదారెడ్డిగారు	,,
డా॥ జి.వి. సుబ్రహ్మణ్యంగారు	,,
శ్రీ బెల్లంకొండ చంద్రమౌళి శాస్త్రిగారు	,,
శ్రీ చౌటుపల్లి హనుమంతరెడ్డిగారు	,,
శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవిగారు	,,
శ్రీమతి నాయని కృష్ణకుమారిగారు	,,
శ్రీ హరిపురం వేంకట్రామయ్యగారు	,,
శ్రీ వై. శివరామశాస్త్రిగారు (అడ్వొకేట్)	,,
శ్రీ వంగపల్లి విశ్వనాథంగారు	,,
శ్రీ కంచెనపల్లి చినవెంకట్రామారావుగారు	,,
శ్రీ కె. గోపాలకృష్ణారావుగారు	,,

మారిన పరిస్థితుల ననుసరించి 15 మే 1972 తేదీనాడు జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశము నందు పరిషత్తు నియమావళికి సవరణలు చేయబడినవి.

భవిష్యత్కార్యక్రమము

పరిస్థితు లనుకూలించినచో పరిషత్కార్యక్రమము విస్తరింపవలసియున్నది. పరిశోధనా విభాగమును ప్రారంభించవలసియున్నది. ఒక ఉత్తమ సాహిత్య మాసపత్రికను వెలువరచవలసియున్నది. త్వరలోనే పరిషత్తు రజతోత్సవాలు ఉన్నతస్థాయిలో జరుపవలసియున్నది. ఇందుకు దేశీయుల సంపూర్ణ సహకారము అవసరమైయున్నది.

4)

ౕ. శాఖలు-కార్యకర్తలు

నల్లగొండ జిల్లా

దేవరుప్పల శాఖ : పూర్తిగా వెనుకబడినప్రాంతమైన దేవరుప్పలలో కీ. శే. చొల్లేటి నరసింహశర్మగారు పరిషత్తు ప్రచారమునకై పల్లె పల్లె తిరిగి ప్రజలలో మాతృభాషాభిమానము కలిగించుటకు విశేష కృషి చేసినారు. వారి సేవాఫలితముగా ఆ ప్రాంతమున పరిషత్తు పరీక్షలు ప్రతి గ్రామమున నిర్వహింపబడి ఎందరో నిరక్షకులు భాషా పరిచయము సంపాదింప గలిగినారు. వారి కృషి ప్రశంసనీయము.

చండూరు శాఖ : ఈ శాఖ భాషాభివృద్ధికై చాల కృషి చేసినది. ముఖ్యకార్యకర్తలైన కీ. శే. చింతలపల్లి కృష్ణశర్మ, శ్రీ ధవళా శ్రీనివాసరావు, కీ. శే. సిరిప్రగడ భార్గవరావు, శ్రీ మద్దోజు సత్యనారాయణగారలు పరిసర గ్రామాలలో తెలుగు పరీక్షలను విరివిగా ప్రచారము చేసి పరిషత్తు పరీక్షలలో అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొనునట్లు చేసినారు. అనేక సాహిత్య సభలను, పండిత సన్మానములను జరిపి దేశీయులలో సాహిత్యాభిమానమును పెంపొందించినారు.

నారాయణపురం శాఖ : శ్రీ రామకవచం అనంతశాస్త్రిగారు ఈ శాఖను స్థాపించి పరిషత్తు పరీక్షలను ప్రచారము చేసినారు. విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించి పాటుబడినారు. ఈ ప్రాంతమున ప్రచారము చేయుటలో శ్రీ పి. లక్ష్మారెడ్డిగారు చక్కని కృషి చేసినారు.

గానుగపాడు శాఖ : 1949లో స్థాపితము. తెలంగాణమునందలి సుప్రసిద్ధ కవులలో ఒకరైన శ్రీ గంగుల శాయిరెడ్డిగారు ముఖ్య కార్య

కర్తగా ఈ శాఖ భాషాసేవ చేసినది. శ్రీ శాయిరెడ్డిగారు నల్లగొండ జిల్లాలో పరిషత్తు వ్యాప్తికిని, ఆంధ్రభాషా ప్రచారమునకును విశేష కృషి చేసినారు.

దేవరకొండ శాఖ: 1945లో ఉత్సాహవంతులైన యువకులచే స్థాపితమైనది. కొంతకాలము శ్రీ శఠకోపాచార్యులుగారు కార్యకర్తగా పనిచేసినారు. వయోజన పాఠశాలల ద్వారా విద్యా వ్యాప్తికి ఎంతో కృషిచేసినారు. ప్రస్తుతము శ్రీ నీలా జంగయ్యగారు ముఖ్య కార్యకర్తగా ఉండి పరిషత్తుకు సేవచేయుచున్నారు. ఉన్నత విద్యా వంతుడైన యీ యువ కార్యకర్త ఉత్సాహముతో సారస్వత ప్రచారము చేస్తూ అధిక సంఖ్యలో అభ్యర్థులను యీ పరీక్షలలో పాల్గొనునటుల చేయుచున్నారు.

మిర్యాలగూడెం శాఖ 1949 ఆగస్టులో స్థాపితమైనది. స్థానిక ప్రముఖులు భాషాభిమానియైన శ్రీ తడకమళ్ళ సీతారామచంద్రరావు గారు దీనికి అధ్యక్షులుగా ఉండిరి. పల్లె పల్లెలో తెలుగు ప్రచారము చేస్తూ, వయోజన రాత్రి పాఠశాలలు స్థాపించి ప్రచారము చేసినారు. ఈ గ్రామములోనే ఉత్సాహవంతులైన యువకు లెందరో పరిషత్తు ప్రచారమునకు తోడ్పడినారు. అందులో ముఖ్యులు శ్రీ జి. నారాయణ స్వామిగారు, శ్రీ యస్. శంకరరావుగారు.

సూర్యాపేట శాఖ: 1949 అక్టోబరు నెలలో స్థాపితమైనది. ముఖ్యకార్యకర్తగా శ్రీ చకిలం శ్రీనివాసరావుగారు చాలకాలము పనిచేసినారు. కొంతకాలము ఆ ప్రాంతములో శ్రీ గన్నారపు రాములు, శ్రీ జి. నారాయణస్వామిగారు భాషాప్రచారము చేసినారు. ప్రస్తుతము శ్రీయుతులు బి. హరనాధరావు. టి. రామలింగరాజుగారలు కార్యకర్తలుగా ఉండి పరీక్షలకు అభ్యర్థులను పంపుటలో సహకరిస్తున్నారు.

కోదాడు శాఖ: 1951లో స్థాపించబడినది. కార్యకర్తలుగా శ్రీ పందిరి గురునాధం, జె. సీతాశాస్త్రిగారలు పనిచేస్తున్నారు.

యాదగిరిగుట్ట శాఖ: 1950 సెప్టెంబరులో స్థాపితమైనది. ముఖ్య కార్యకర్త శ్రీ కె. కె. ఆచారిగారు. ఈ పవిత్ర దేవస్థానమున పరీక్షా కేంద్రము ఏర్పడుట మిక్కిలి సముచితమైనది. పరీక్షాభ్యర్థులు ఉత్సాహముగా పరీక్షలలో పాల్గొనుచున్నారు.

వరంగల్లు జిల్లా

వరంగల్లు శాఖ: ఈశాఖ పరిషత్తు ప్రారంభకాలములో శ్రీ జయంతి భాస్కరలింగశాస్త్రి, శ్రీ తయ్యాల రంగాచార్యులుగార్ల ఆధ్వర్యమున విశేషకృషిగావించి స్తబ్ధత వహింపగా తరువాత శ్రీ పల్లా రామకోటార్యగారు వ్యవస్థాపకులై పరిషత్తు పరీక్షలన్నిటికి విద్యార్థులను సిద్ధముచేసి కృషి సలిపినారు. ప్రస్తుతము శ్రీ జి.వి. రామానుజాచార్యులుగారు నిర్వహించుచున్నారు.

జనగామ శాఖ: పరిషత్తు ప్రారంభ కాలములో శ్రీ ఉపద్రష్ట వేంకట్రామయ్యగారు, శ్రీ వి. పి. రాఘవాచార్యులుగారు, శ్రీ రాగి నరసింహులుగారు ఈ శాఖద్వారా భాషా ప్రచార కృషి విశేషముగ చేసినారు.

బచ్చన్నపేట శాఖ: శ్రీ చెన్నమాధవుని నారాయణరాజుగారు ఈ ప్రాంతములో శాఖను స్థాపించి పరిసర గ్రామాలలో భాషా ప్రచారము విరివిగా చేసినారు.

పరకాల శాఖ: శ్రీ ఎం. ఎన్. రంగాచార్యులుగారు ఈ శాఖను స్థాపించి పరిషత్తు పరీక్షలను ప్రచారము చేయుచు ప్రతి పరీక్షకు విద్యార్థులను సిద్ధము చేయుచున్నారు.

నర్సంపేట శాఖ: ఇది 1952 లో శ్రీ ఎం. వరదాచార్యులు గారిచే స్థాపించబడినది. పరిషత్తు పరీక్షాకేంద్రమును నిర్వహించినది. శ్రీ నరసయ్య, శ్రీ పి. కట్టయ్య, శ్రీ వేంకటాచార్యులుగార్లు కార్యకర్తలుగా పనిచేయుచున్నారు.

ఖమ్మం జిల్లా

ఖమ్మం శాఖ: పరిషత్తు ప్రారంభకాలములో శ్రీ ఇటికాల నీలకంఠరావు, శ్రీ యల్లాప్రగడ కృష్ణమూర్తిగార్లు ఈ శాఖపక్షమున ప్రశంసనీయ కృషిచేసినారు. తరువాత స్తబ్ధత వహింపగా మరల ఇచట శ్రీ. ఎం. సత్యనారాయణగారు పరీక్షా కేంద్రమును నిర్వహించుటకు కృషి చేయుచున్నారు.

వేంసూరు శాఖ: శ్రీ బెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రిగారు ఖమ్మం జిల్లాలో పరిషత్తు ప్రచార కార్యమునకై చాల పాటుపడినారు. వారి ఆధ్వర్యములో ఈ శాఖ పరీక్షలు నిర్వహించి సాహిత్యాభిమానము కలిగించినది.

నిధానపురం శాఖ: 1952 లో స్థాపితము. ముఖ్య కార్యకర్త శ్రీ టి. శ్రీ రంగయ్యగారు. వీరు సిరిపురములో గూడ పరీక్షాకేంద్రమును స్థాపించినారు. ఆ ప్రాంతములో పరిషత్తు పరీక్షలను విరివిగా ప్రచారము చేసినారు. ఉత్తమభాషా సేవకులైన వీరికృషి ప్రశంసనీయమైనది.

కొత్తగూడెం శాఖ: 1967 లో స్థాపితమైనది. స్థానికులైన శ్రీ చేకూరి కాశయ్య MLA గారి ప్రోత్సాహమువలన శ్రీ తోట రామచంద్రయ్యగారు ముఖ్యకార్యకర్తగా పనిచేస్తున్నారు. వీరు ఆ ప్రాంతాలలో పర్యటించి అభ్యర్థులను ప్రోగుచేసి అధిక సంఖ్యలో పరీక్షలకు పంపుతూ సారస్వతసేవ చేస్తున్న యువకులు.

కరీంనగరం జిల్లా

జగిత్యాల శాఖ శ్రీ కాసం శివరాజ గుప్తగారిచే ఈ శాఖ స్థాపితమైనది. పరిషత్తు పరీక్షా నిర్వహణము, సాహిత్య సమావేశాల నిర్వహణము చక్కగా చేసి ఈ శాఖ అదర్శవంతముగా పనిచేసినది.

హుజూరాబాదు శాఖ: శ్రీ బి. అచ్యుతరాజుగారిచే ఈ శాఖ స్థాపించబడినది. వీరి కృషి వలన ఎందరో పరిషత్తు పరీక్షలలో పాల్గొన్నారు. సాహిత్యసభలు చక్కగా నిర్వహింపబడి ప్రజలలో ప్రబోధము గావించినది.

కరీంనగరం శాఖ: పరిషత్తు ప్రారంభకాలములో శ్రీ బోయినేపల్లి వేంకటరామారావుగారిచే ఈ శాఖ స్థాపించబడి భాషాసేవ చేసినది. కొంత కాలమునుండి ఈ శాఖ కార్యకర్తగా శ్రీ టి. మధుసూదనరాజు గారు పనిచేస్తున్నారు. పరీక్షలకు ప్రతిసారి అధిక సంఖ్యలో అభ్యర్థులను కూర్చోబెట్టి సారస్వతసేవ చేస్తున్నారు.

ఆదిలాబాదు జిల్లా

చెన్నూరు శాఖ: 1949 లో స్థాపితము. శ్రీ కె. వి. కేశవులు, శ్రీ విశ్వనాథరావు కాచేగారల ప్రోత్సాహమున శ్రీ దీనానాథరావు కాచే గారు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ఆదిలాబాదు జిల్లాలోని ముఖ్య స్థలములలో పర్యటించి పరిషత్తు పరీక్షలను ప్రచారము చేసిరి.

నిర్మల శాఖ: 1949 స్థాపితము. శ్రీ టి. నారాయణ, శ్రీ పోసెట్టి, శ్రీ డి. వేంకటస్వామిగారల కృషివలన ఈ ప్రాంతములో పరిషత్తు పరీక్షలు విరివిగా ప్రచారము నందినవి. పలువురు పరీక్షలలో పాల్గొని ప్రయోజనమును పొందినారు.

మెదకు జిల్లా

జోగిపేట శాఖ: 1948 లో స్థాపించబడినది. శ్రీ మఠం సిద్ధి వీరయ్యగారు అధ్యక్షులుగా, శ్రీ ఎం. రంగ కృష్ణమాచార్యులుగారు కార్యదర్శిగా ఈ శాఖ పరిషత్తు పరీక్షలన్నిటికి విద్యార్థులను సిద్ధము చేసి పరీక్షా కేంద్రమును నిర్వహింపజేసినది. వార్షిక సభలు, సాహిత్య గోష్ఠులు జరుపబడినవి. మెదకు జిల్లా రచయితల సంఘ స్థాపనకు ఈ శాఖయే దోహదమొనర్చినది. కొంతకాలము శ్రీ రాచవీర దేవర గారుకూడ యీ ప్రాంతములో పరిషత్తు పరీక్షలకు అభ్యర్థులను ప్రోత్సహించుటకై కృషి చేసినారు.

సిద్ధిపేట శాఖ 1949 లో ఈ శాఖ వేముగంటి నరసింహాచార్యులు, శ్రీ హరిపురము వేంకట్రామయ్య గారల ప్రయత్నముచే నెలకొన్నది. ఈ శాఖ కార్యకర్తలు పరిసర గ్రామాలలో ప్రచారము చేసి పరిషత్తు పరీక్షలకు అభ్యర్థులను సిద్ధముచేసిరి. 1964 వరకు ఇచట పరీక్షా కేంద్రము చక్కగా నడుపబడినది. ఒక లిఖిత వారపత్రిక "స్వతంత్రాంధ్ర" నిర్వహింపబడినది. సాహిత్యసభలు, కళాకారులకు సన్మానాలు జరుపబడినవి. ఇందు శ్రీ కె. రాజయ్య, శ్రీ మద్ది వెంకటేశం, శ్రీ కె. చంద్రమౌళి, శ్రీ జి. గట్టయ్య, శ్రీ టి. కిషన్ మొదలైనవారు ముఖ్య కార్యకర్తలుగా పనిచేయుచున్నారు.

వంగారెడ్డి శాఖ : ఇది 1949లో శ్రీదేవీ ప్రసాద్‌గారిచే స్థాపించబడినది. పరిషత్తు పరీక్షలకు ముఖ్య కేంద్రముగా ఉండినది. పరీక్షలలో పాల్గొను విద్యార్థులకు తరగతులు నిర్వహించుట, రాత్రి పాఠశాలల ద్వారా వయోజనులను అక్షరాస్యులుగా చేయుట, బీద విద్యార్థులకు ఉచితముగా పాఠ్యగ్రంథములను, శుల్కములను ఇప్పించి సహాయము చేయుట మొదలైన సేవాకార్యములు చక్కగా శ్రద్ధతో సలుపబడినవి.

దుబ్బాకశాఖ : ఈ శాఖ 1951లో స్థాపించబడినది. శ్రీ కాసోజు లక్ష్మణాచార్యులు గారు చక్కని కృషి చేయుచున్నారు. పరీక్షలు, రాత్రి పాఠశాలలు, గ్రంథాలయము నిర్వహింప బడుచున్నవి. సారస్వత సమావేశములు జరుపబడినవి.

నారాయణఖేడు శాఖ: ఈ శాఖ 1966 లో స్థాపించ బడినది. ముఖ్య కార్యకర్త శ్రీ అద్దంకి తిరుమల వేంకట కృష్ణమాచార్యులుగారు. కన్నడ దేశ సరిహద్దులో ఉన్న ఈ ప్రాంత ప్రజలలో తెలుగు భాషా ప్రచారము చాలా అవసరము. శ్రీ ఆచార్యులుగారు ప్రత్యేక శ్రద్ధతో తాలూకాలోని ముఖ్య స్థలములకు వెళ్ళి ప్రచారము చేయుచున్నారు. పరిషత్తు ప్రాథమిక, ప్రవేశ పరీక్షలు నిర్వహింపబడుచున్నవి. ఈ శాఖ పక్షమున శ్రీ వేంకటేశ్వర సుప్రభాతము, శ్రీరామ సుప్రభాతములు ప్రకటింపబడినవి.

నర్సాపూరు శాఖ: ఈ శాఖ 1961 లో ప్రారంభింపబడినది. ముఖ్య కార్యకర్తలు శ్రీ ఎస్. సీనయ్య. శ్రీ ఇప్ప విఠల్‌రెడ్డి, శ్రీ వెంకటేశ్వరరావు గార్లు ఈ శాఖ పక్షమున అన్ని పరీక్షలలో విద్యార్థులు పాల్గొనుచున్నారు. "సాయి," "కుంభీర" అను లిఖిత మాసపత్రికలు నిర్వహింపబడుచున్నవి. గ్రంథాలయము చక్కగా పనిచేయుచున్నది.

కానుకుంట శాఖ : 1964 లో స్థాపితమైనది. ముఖ్య కార్యకర్త శ్రీ ఎస్. సీనయ్యగారు. మీరు ఆ ప్రాంతమునగల పల్లె పల్లెలో భాషా ప్రచారము చేస్తూ ప్రతిసారి అభ్యర్థులను పరీక్షలకు పంపుతూ సారస్వత సేవ చేస్తున్న ఉత్సాహవంతులు.

మెదకు శాఖ : 1958 లో స్థాపితమైనది. ముఖ్య కార్యకర్తగా శ్రీ సిరుసనగండ్ల శ్రీనివాసాచార్యులుగారు పనిచేస్తున్నారు. వీరు ప్రతి పరీక్షలకు అభ్యర్థులను సిద్ధముచేసి వివిధ కేంద్రాలకు పంపుతూ సారస్వత సేవ చేస్తున్నారు.

హైదరాబాదు జిల్లా

ఇబ్రహింపట్నం శాఖ : శ్రీ ఆరుట్ల రామచంద్రాచార్యులుగారు ఈ శాఖను స్థాపించి చక్కగా నిర్వహించినారు. పరిషత్తు పరీక్షలను ప్రచారము చేసి ఎందరో విద్యార్థులు పాల్గొనునట్లు చేసినారు. అప్పుడప్పుడు ప్రసిద్ధపండితుల నాహ్వానించి సాహిత్యోపన్యాసము లిప్పించినారు. ఈ శాఖకు శ్రీ బాగాత్ రామరావుగారు పూర్ణసహకారము నిచ్చిరి.

పెద్దేముల్ శాఖ : ఈ గ్రామమున శ్రీ యం. గంగయ్య గారు కార్యకర్తగా ఉన్నారు. 1962 నుండి పరిషత్తు పరీక్షలకు విద్యార్థులు పాల్గొనుటలో విశేషమైన కృషిచేస్తూ పనిచేస్తున్నారు. 1972 నుండి పెద్దేముల్ - తాండూరులలో కేంద్రాలు ఏర్పాటు చేసి సారస్వత సేవ చేస్తున్నారు.

మహబూబ్ నగరము జిల్లా

మహబూబ్ నగరము శాఖ : ఈ శాఖ పరిషత్తు ప్రారంభ కాలములో శ్రీ పి. నరసింహారావుగారు అధ్యక్షులుగా, శ్రీ ఎదిరె చెన్నకేశవులు, శ్రీ పల్లెర్ల జానకిరామశర్మలు కార్యదర్శులుగా చక్కని కృషి చేసిరి. కొంతకాలము స్తబ్దత వహించియుండెను. తరువాత 1957 నుండి ఇది పునరుద్ధరింపబడినది. శ్రీ తోటపల్లి కృష్ణమూర్తి గారు పరీక్షలకు విద్యార్థులను సిద్ధము చేసి, రాత్రి పాఠశాలలు నిర్వహించి సాంఘిక సేవా కార్యములు జరిపించినారు.

నారాయణపేట శాఖ : 1954 లో శ్రీ సాయిబణ్ణ బండారెగారి కృషివలన స్థాపితమైనది. పరీక్షలకు ఎందరినో ప్రోత్సహించి ఆ ప్రాంతమున విశేషముగా కృషిచేసినారు. ప్రస్తుతము ఈ కేంద్రము నిర్వహణ బాధ్యతను శ్రీ దరెగోయిని శ్రీశైలంగారు వహించుచున్నారు. ఉత్సాహముగల యీ కార్యకర్త ఉన్నతవిద్య నభ్యసిస్తూ పరిషత్తుకు ఎంతో సేవ చేయుచున్నారు.

నాగరకర్నూలు శాఖ : 1960 లో స్థాపితమైనది. పూర్వము ఆకారపు బాలస్వామి గుప్తగారు పనిచేయుచుండిరి. ప్రస్తుతము శ్రీ డి.ఎస్.ఎం. సుబ్బరాయశర్మగారు కార్యకర్తగా పని చేస్తున్నారు. పరిషత్తు పరీక్షలను ప్రచారముచేసి అధిక సంఖ్యలో అభ్యర్థులను పరీక్షలకు పంపుతున్నారు.

నిజామాబాదు జిల్లా

నిజామాబాదు శాఖ : పరిషత్తు ప్రారంభకాలమున శ్రీ జి. వేంకటస్వామి, శ్రీ వేంకటాచార్యులచే స్థాపించబడగ ఈ శాఖ తరువాత స్తబ్ధత వహింపగా 1965 లో మరల శ్రీ చవాకుల నరసింహమూర్తి గారు పునరుద్ధరించి అన్ని పరీక్షలకు విద్యార్థులను సిద్ధము చేయుచున్నారు.

కామారెడ్డి శాఖ : ఈ శాఖను శ్రీ విఠలరెడ్డి, శ్రీ దోర్బల విశ్వనాథ శర్మగారలు చక్కగా నిర్వహించిరి. ప్రస్తుతము శ్రీ యస్. పాండురంగశర్మ గారు పరిషత్తు పరీక్షలన్నిటికి విద్యార్థులను సిద్ధము చేయుచున్నారు.

ఆర్మూరు శాఖ : 1970 లో స్థాపితమైన యీ కేంద్రము నేడు అధిక సంఖ్యలో అభ్యర్థులను సమీకరిస్తున్నది. ఇందుకు శ్రీ యు. వి. ఎల్. ఎన్. మూర్తికవి గారి కృషి ప్రత్యేకముగా పేర్కొనవలసి ఉన్నది. ఉత్సాహవంతుడైన యీ కార్యకర్త అభ్యర్థులకు ఉచితముగా పాఠాలు చెప్పుతూ సారస్వత సేవ చేయుచున్నారు.

గుంటూరు జిల్లా

బాపట్ల శాఖ : 1951 లో స్థాపితము. దీనిని శ్రీ లంకా లక్ష్మినారాయణ శాస్త్రిగారు స్థాపించిరి. ఈ శాఖ పక్షమున సారస్వత పాఠశాల నిర్వహింపబడుచున్నది. ఇది ఆంధ్ర ప్రాంతములో మొదటి

శాఖ. పరీక్షలకు తరగతులు నడుపబడుచున్నవి. ఈ శాఖ కార్యకర్తల ప్రయత్నము వలన శ్రీ నెమ్మాని సుదర్శనశాస్త్రిగారి స్మారకార్థము పరిషత్తు విశారద పరీక్షలో సర్వ ప్రథముడుగా ఉత్తీర్ణుడైన విద్యార్థికి తగిన సత్కారము చేయుటకై 1000 రూపాయలు పరిషత్తునకు సమర్పింపబడినవి. ప్రస్తుతము శ్రీ లంకా వెంకట్రామయ్యగారు పనిచేయు న్నారు.

నరసారావుపేట శాఖ : ఇది 1965 లో స్థాపించబడినది. ముఖ్య కార్యకర్త శ్రీ లంకా లక్ష్మీనృసింహశర్మగారు. ఈ కేంద్రము క్రమాభివృద్ధి పొంది ప్రస్తుతము ప్రతి పరీక్షలో దాదాపు 250 మంది విద్యార్థులు పాల్గొనునంతటి కృషి చేసినది. పరీక్షార్థులకు తగిన బోధనా సౌకర్యములు కూర్చి, పరిసరములలో సాహిత్య ప్రయోజనములను ప్రచారము చేసి ఈ శాఖ ఉత్తమ భాషాసేవ చేయుచున్నది.

తెనాలి శాఖ : 1966 లో స్థాపితమైనది. స్థానిక హిందీ మహా విద్యాలయము నిర్వాహకులు శ్రీ బోయపాటి నాగేశ్వరరావు గారు ముఖ్య కార్యకర్తగా పనిచేయుచూ, పరిషత్తు పరీక్షలను ప్రచారము చేసి అధిక సంఖ్యలో అభ్యర్థులను పరీక్షలకు పంపుచున్నారు.

కృష్ణా జిల్లా

విజయవాడశాఖ: 1962 లో స్థాపితము. కార్యకర్తశ్రీవి. శ్యామ సుందరదేవుగారు. ఈ శాఖ పరిషత్తు పరీక్షలను ప్రచారముచేసి ఉచితముగా విద్యార్థులకు తరగతులను నడిపించి 1200 మంది విద్యార్థులు పాల్గొనునట్లు చేసినది. అప్పుడప్పుడు ప్రసిద్ధ పండితులచే సాహిత్య సమావేశములను జరిపించినది.

ఘంటశాల శాఖ : ఇది 1964 లో స్థాపించబడినది. ముఖ్య కార్యకర్త శ్రీ చింతలపాటి లక్ష్మీనరసింహ శాస్త్రిగారు. వీరు పరిషత్తు పరీక్షలన్నిటికిని విద్యార్థులను సిద్ధము చేయుచున్నారు.

మచిలీపట్నం శాఖ : 1961 జూలైలో స్థాపితమైనది. ముఖ్య కార్యకర్త చెరువు సత్యన్నారాయణమూర్తిగారు. వీరు పరిషత్తు పరీక్షలను ప్రచారముచేసి, అభ్యర్థులకు శిక్షణ తరగతులను గూడా నిర్వహించి సారస్వతసేవ చేస్తున్నారు.

అనంతపురం జిల్లా

ధర్మవరము శాఖ : శ్రీ అవ్వారి నారాయణగారిచే ఈ శాఖ 1965లో స్థాపించబడినది. పరిషత్తు పరీక్షలకు ఈ కేంద్రము నుండి ఇంతవరకు 400 మంది పాల్గొన్నారు. అన్ని పరీక్షలకు విద్యార్థులు సిద్ధము చేయబడుచున్నారు.

రాయదుర్గం శాఖ 1960 జనవరిలో స్థాపితమైనది. ముఖ్య కార్యకర్తగా శ్రీ బి. సీతారామరాజుగారు పనిచేస్తున్నారు. వీరు సమీప గ్రామాలలో ప్రచారముచేసి పరీక్షలకు అభ్యర్థులను పంపుచున్న భాషాసేవకులు.

శ్రీకాకుళము జిల్లా

శ్రీకాకుళము శాఖ : ఇది 1964 లో స్థాపించబడినది. ముఖ్య కార్యకర్త శ్రీ ఆరవెల్లి లక్ష్మీనారాయణాచార్యులుగారు. ఒరిస్సాకు సరిహద్దులో ఉన్న ప్రాంతమునందు ఆంధ్రభాషా ప్రచారమునకు విశేష కృషిచేయుచున్న ఈ కేంద్రము నుండి ప్రతి పరీక్షకు విశారద వరకు పలువురు విద్యార్థులు పాల్గొని ప్రయోజనము పొందుచున్నారు.

సీతానగరము శాఖ ఈ శాఖ 1965 లో స్థాపితమైనది. శ్రీ సామవేదుల రామగోపాలశాస్త్రిగారి కృషి ఫలితముగా పరీక్షార్థులకు బోధనా సౌకర్యము లేర్పడి అన్ని పరీక్షలలో విద్యార్థులు పాల్గొను చున్నారు.

కర్నూలు జిల్లా

ఆదోని శాఖ : ఇది 1955లో స్థాపించబడినది. ఇందు శ్రీ సీతా రామశర్మ, శ్రీ వి. హొన్నప్ప, శ్రీ వీరయ్య గారలు ముఖ్య కార్య కర్తలుగా కృషిచేయుచున్నారు. పరిషత్తు పరీక్షలలో పాల్గొను విద్యా ర్థులకు ఉచితముగా తరగతులు నిర్వహింపబడుచున్నవి. కన్నడ దేశము సరిహద్దులోఉన్న ఈ శాఖ కృషి ప్రశంసనీయము.

కర్నూలు శాఖ : 1965 లో స్థాపితము. ముఖ్య కార్యకర్త శ్రీ బి. మాణిక్యశర్మగారు. పరిషత్తు పరీక్షలన్నింటికిని కొంతకాలము శిక్షణ తరగతులు నిర్వహింపబడినవి. ఈ శాఖ పక్షమున శ్రీ సుర వరం ప్రతాపరెడ్డిగారి వర్థంతి జరుపబడినది. ప్రతి సంవత్సరము ఈ కేంద్రమునుండి అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొనుచున్నారు.

చిత్తూరు జిల్లా

తిరుపతి శాఖ : శ్రీ కొర్లగుంట కృష్ణయ్యగారిచే ఈ శాఖ 1962లో స్థాపించబడినది. పరిషత్తు పరీక్షలకు స్థానిక పండితులు శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ, శ్రీ కుప్పస్వామిపిళ్ళె, శ్రీ పులికంటి రామచంద్రారెడ్డి, శ్రీ పరాంకుశం వేంకటశేషాచార్యులుగారల సహాయ ముచే తరగతులు నిర్వహింపబడినవి. ఈ శాఖ పక్షమున 'ఆంధ్ర సారస్వత సమితి' ప్రారంభించబడి అనేక సాహిత్య సమావేశములను నిర్వహించినది. ఈ సభలలో ప్రసిద్ధ విద్వాంసులు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ పింగళి లక్ష్మీకాంతం, శ్రీ జి. యన్ రెడ్డి,

శ్రీ జీరెడ్డి చెన్నారెడ్డి మొదలైనవారు పాల్గొని ప్రసంగించినారు. ఇచట పరీక్షాకేంద్రమునందు ఇంతవరకు 3000 మంది పరిషత్తు పరీక్షలలో పాల్గొన్నారు. రాయలసీమలోని కడప, కర్నూలు, నెల్లూరు అనంతపురం, బళ్ళారి జిల్లాలనుండి, మదరాసు-చెంగల్పట్టు-చిత్తూరు-ఉత్తరార్కాడు జిల్లాలనుండి అధిక సంఖ్యలో విద్యార్థులు ఈ కేంద్రమున పరీక్షలు వ్రాసినారు. ఈ శాఖ నిర్వహించిన వార్షికోత్సవములు గూడ ప్రత్యేకముగ పేర్కొనదగియున్నవి. ప్రతి సంవత్సరము 8, 9 నూర్లమంది విద్యార్థులను పరిషత్తు పరీక్షలలో పాల్గొనునట్లు చేసి ప్రశంసనీయముగ పనిచేయుచున్నది.

సత్యవీడుశాఖ : ఆంధ్ర-మద్రాసు రాష్ట్రలకు సరిహద్దుగానున్న యీ సత్యవీడులో 1963లో పరిషత్తుశాఖ ఏర్పడినది. దీనికి ముఖ్య కార్యకర్త శ్రీ ఇ. వి. సుబ్రహ్మణ్యంగారు. వీరు ఆ ప్రాంతమున భాషా ప్రచారముచేసి పరీక్షలకు అభ్యర్థులను పంపుచున్నారు.

నెల్లూరు జిల్లా

నెల్లూరుశాఖ : ఇది శ్రీ నాదెళ్ళ స్వామిశాస్త్రిగారిచే 1966 లో స్థాపితమైనది. స్థాపించబడి నప్పటినుండియు ఇచట పరిషత్తు పరీక్షలు అవిచ్ఛిన్నముగా నిర్వహించబడుచున్నవి. ఇంతవరకు ఇందు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

తూర్పు గోదావరి జిల్లా

రాజమండ్రిశాఖ : ఇది 1966లో స్థాపించబడినది. ముఖ్యకార్య కర్త శ్రీ చల్లా రామగణపతిశాస్త్రిగారు. ప్రతిసారి పరిషత్తు పరీక్షలను నిర్వహించి, సాహిత్యగోష్ఠులను జరిపి ఈ శాఖ భాషాసేవ చేయుచున్నది.

కడప జిల్లా

కడపశాఖ : ఇది 1967లో స్థాపించబడినది. ఈ శాఖకు సుప్రసిద్ధ విద్వాంసులు శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు అధ్యక్షులు. ముఖ్యకార్యకర్తలు శ్రీ రంగనాథం, శ్రీ కె. చెంచు సుబ్బయ్య, శ్రీ కె. మద్దయ్యగార్లు. ఆ ప్రాంతములలో పరిషత్తు పరీక్షలను ప్రచారముచేసి పరీక్షాకేంద్రమును నిర్వహించి, అనేక సాహిత్య సభలను జరిపి ఈ శాఖ చక్కగా భాషాసేవచేయుచున్నది.

విశాఖపట్టణము జిల్లా

విశాఖపట్టణ శాఖ : ఇది 1963 లో స్థాపించబడివది. ముఖ్యకార్యకర్త శ్రీ కల్యాణం వీరస్వామిగారు. వీరు పరిషత్తు పరీక్షలను ప్రచారము చేయుటేకాక విద్యార్థులకు శిక్షణ తరగతులను గూడ నిర్వహించుచున్నారు. ప్రతి పరీక్షలో ఈ ప్రాంతమునందలి విద్యార్థులు పాల్గొనుచున్నారు.

పశ్చిమ గోదావరిజిల్లా

భీమవరంశాఖ : 1963 లో స్థాపితమైనది. ఆ ప్రాంతమున మనపరిషత్తు ప్రచారముచేసిన ముఖ్యులలో శ్రీ ఎన్. వి. కె. సుబ్బరాజుగారు. వీరు స్థానిక కళాశాలలో లెక్చరరుగా ఉంటూ పరిషత్తు చేయు భాషా ప్రచారమునకు పూర్తి సహకారము అందజేసినారు.

మహారాష్ట్రము

బొంబాయిశాఖ : రాష్ట్రేతర నగరమైన బొంబాయిలో 1949 లో పరిషత్తుశాఖ స్థాపించబడినది. ఇందుకు విశేషముగా కృషి చేసినవారు శ్రీ టి. నరసింహము, శ్రీ దాసిరి లింబాద్రి, ఈ శాఖకు 10 సంవత్సరముల కాలము శ్రీ మఠం వాసుదేవమూర్తిగారు అధ్యక్షులుగా ఉండి విశేషకృషి చేయుటలో తోడ్పడినారు. ఈ శాఖ కృషి

ప్రశంసనీయమైనది. తరగతులను నిర్వహించి 1500 విద్యార్థులను పరిషత్తు పరీక్షలలో పాల్గొన జేసినది.

ఆంధ్ర విద్యార్థి సంఘమును స్థాపించి విద్యార్థుల విద్యావికాస మునకు తోడ్పడినది. రాత్రి పాఠశాలలద్వారా కార్మికులకు చదువు నేర్పినది. మునిసిపల్ కార్పొరేషన్‌ద్వారా తెలుగు విద్యాశాలలను ఎక్కువ చేయించినది. ఆంధ్రదేశమునుండి విద్వాంసుల నాహ్వానించి సాహిత్య సభలను జరిపించినది. ఈ శాఖద్వారా ఎందరో శ్రామికులు ఉన్నత విద్యావంతులై ఉద్యోగములను నిర్వహించుచున్నారు. ఇందలి కార్యకర్తలలో శ్రీ బల్ల రామచంద్రం, శ్రీ పబ్బా వెంకటేశ్వర్లు, శ్రీ సూరం బాలయ్య, శ్రీ సిరిసిల్ల లక్ష్మణ్, ఎల్లారం నారాయణ మొదలైనవారు ముఖ్యులు. ఇంకను ఎందరో ఉత్సాహముతో పని చేయుచున్నారు.

మైసూరు రాష్ట్రము

బెంగుళూరు శాఖ : 1964 లో స్థాపితము. రాష్ట్రేతర ప్రాంత మైన బెంగుళూరు నగరములో తెలుగువారి విజ్ఞానాభివృద్ధికై పాటు బడుచున్న "ఆంధ్ర సారస్వత విజ్ఞాన సంఘము" పక్షమున పరిషత్తు శాఖ ఏర్పడినది. శ్రీ కె.ఎస్. జానకి రామయ్య, శ్రీ బి.ఆర్. వెంకటా చలపతి, శ్రీ హెచ్.ఎస్. వెంకటేశయ్యగారు ముఖ్య కార్యకర్తలుగా పనిచేయుచున్నారు. పరిషత్తు పరీక్షలు నిర్వహింపబడినవి. శ్రీ విస్సా అప్పారావుగారి వంటి ప్రసిద్ధ పండితుల నాహ్వానించి సాహిత్య సమావేశములనుగూడ జరిపించినారు. పానుగంటివారి శత జయంతి నిర్వహింపబడినది.

తమిళనాడు

హోసూరు శాఖ : ఇది తమిళనాడులోని ధర్మపురి జిల్లాలో ఉన్న శాఖ. రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యమునకు గురియైన అధిక సంఖ్యాకులైన

తెలుగువారికి మాతృభాషా జ్ఞానమును కలిగించుటకై భాషాసేవకులు శ్రీ కె.ఎస్. కోదండరామయ్యగారు 1962లో ఇచట శాఖను స్థాపించిరి. వారి నిరంతర కృషి ఫలితముగా తమిళనాడు సరిహద్దు ప్రాంతమందున్న తెలుగువారికి పరిషత్తు పరీక్షలలో పాల్గొను అవకాశము లభించుచున్నది. ఈ కేంద్రమున చెంగల్పట్టు - ఉత్తరార్కాడు జిల్లాలలోని తెలుగు విద్యార్థులు పాల్గొనుచున్నారు. రాష్ట్రేతర ప్రాంతమునందు తెలుగువారి భాషాభివృద్ధికై పాటుబడుచున్న ఈ కేంద్రముద్వారా ఎందరో విశారద పరీక్షలో ఉత్తీర్ణులై ఆ రాష్ట్రమున తెలుగు ఉపాధ్యాయులుగా పని చేయుచున్నారు.

ఈ శాఖ పక్షమున 'ఆంధ్ర సంస్కృతి సమితి' ప్రారంభింపబడి సాహిత్య సభలను విజయవంతముగ జరుపుచున్నది. ఆ సభలలో సుప్రసిద్ధాంధ్ర కవి పండితులు శ్రీ యన్. వెంకట్రావు, శ్రీ నండూరి రామకృష్ణమాచార్యులు, శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ, శ్రీ పప్పూరి రామాచార్యులు మొదలైనవారు పాల్గొని ఉపన్యసించినారు. తాళపత్ర గ్రంథములు, జానపద గ్రంథములు సేకరించుటలో విశేష శ్రద్ధ వహించి పనిచేయుచున్నారు. ఈ శాఖలో శ్రీ కె. యస్. జానకి రామయ్య, శ్రీ కుప్పయ్యశెట్టి, శ్రీ హెచ్. యస్. వెంకటేశయ్య, శ్రీ పి.ఆర్.వి. పతి, శ్రీ పి. జనార్దనం నాయుడు, శ్రీ కుప్పయ్యనాయుడు మొదలైన ముఖ్య కార్యకర్తలు పనిచేయుచున్నారు.

మారిషస్ శాఖ : ఇది మధ్యధరా సముద్రములోని ఒక ద్వీపము. ఇందు అందరును భారతీయులే. తెలుగు వారును ఉన్నారు. వారి అభివృద్ధికి పాటుపడిన వారిలో కీ॥ శే॥ శ్రీరామమూర్తి అప్పన్నగారు హైదరాబాదుకు వచ్చి తెలుగువారిని కలుసుకొని వెళ్ళిరి. వారిచే మారిషస్ శాఖ స్థాపించబడి కృషి చేయుచున్నది.

కార్యకర్తలు

జిల్లాలలో పరిషత్తు ప్రచారముచేసి, శాఖలను స్థాపించి భాషాభివృద్ధికై పాటుపడిన కార్యకర్తల వివరాలను సేకరించుటకు ప్రయత్నించి విఫలులమైతిమి. అందువలన నేటి పరిషదభివృద్ధికి చిరకాలము నుండి కృషి చేసిన, చేయుచున్న పరిషత్కార్యాలయ కార్యకర్తలను పరిచయము చేయుచున్నాము.

పరిషత్తు కార్యాలయ కార్యకర్తల పరిచయము

పరిషత్తు కార్యాలయములో కార్యకర్తలుగా కొంతమంది యువకులు చేరి భాషాభివృద్ధి చేసుకొని ప్రభుత్వోద్యోగులుగా ఇతర సంస్థల కార్యకర్తలుగా వెళ్ళినారు. వారిలో శ్రీయుతులు టి. రాజేశ్వరశర్మ, వి. కృష్ణారావు, బి. సురమౌళి, వి. ప్రభాకరశర్మ, పాండురంగయ్య, పి. లక్ష్మినారాయణ, మహేశ్వరం వేంకటేశ్వర్లు, బి. జగన్మోహన్ రావు, రాజేందర్, సంజీవకుమార్, పి. తిరుమలరావు మొదలగువారు. కార్యకర్తలుగా మరియు బిట్ల నారాయణ, బి. నాగభూషణం బి. సత్యనారాయణ, పి. రాంచంర్ పరిచారకులు శ్రద్ధతో పనిచేసిరి.

శ్రీ దూపాటి సాకేతరాజు: జన్మస్థానం హైదరాబాదు జిల్లా. చిన్న వయస్సునుండి ఆయుర్వేద ఫార్మసీలో ఉద్యోగం చేస్తూ పోలీసు చర్యకు పూర్వం ఇతర ప్రజా ఉద్యమాలలో, పరిషత్తు మహాసభలలో పాల్గొనుచు, 1949 జూలై మాసమునుండి పరిషత్తు కార్యకర్తగా నియుక్తులై పరీక్షలు, గ్రంథాలయశాఖలతో పాటు తెలుగు టైపు మొదలగు పనులను 1975 వరకు చేసినారు.

శ్రీ టి. కుమారస్వామి: జన్మస్థానం వరంగల్లు జిల్లా. పోలీసు చర్యకు పూర్వము ఉపాధ్యాయులుగా పనిచేయుచు వయోజన పాఠశాలలను నిర్వహించినారు. గ్రామీణ ప్రజానీకములో విద్యావ్యాప్తిని గురించి

కృషి చేసినారు. ప్రచారకులుగా జిల్లాలో పర్యటించుచు పరిషత్తు పరీక్షలకు విద్యార్థులను ప్రోత్సాహించి, పరీక్షా కేంద్రములు స్థాపించుటకు కార్యకర్తలకు సహకరించినారు. జూలై 1963 నుండి పరిషత్తు కార్యాలయములో కార్యకర్తగా పనిచేస్తూ, 1976 లో ఆకస్మికంగా మరణించిరి.

శ్రీ బి. ప్రసాదరావు (B.com, LLB) : పరిషత్తు లెక్కల విభాగమునకు 1950 నుండి 1965 వరకు పరిశీలకులుగా శ్రద్ధతో పనిచేసినారు.

శ్రీ ఆవంచ హరికిషన్‌రావు : జన్మస్థానం నల్లగొండ జిల్లా. పోలీసు చర్యకు పూర్వము వీరు కొంతకాలము ఉపాధ్యాయులుగా నుండి వయోజన పాఠశాలలను, గ్రంథాలయ పఠనాలయాలను నిర్వహించినారు. మెడికల్ ఫార్మసీ ఆర్గనైజరుగా కొంతకాలము పని చేసినారు. 1949 సంవత్సరములో శానిటరీ సబ్ ఇన్‌స్పెక్టర్ ట్రయినింగు శిక్షణపొందుతూ పరిషత్తు కార్యాలయముతో సంబంధము కలిగించుకొని, జనవరి 1950 సంవత్సరంలో పరిషత్తు కార్యాలయ కార్యకర్తగా చేరినారు. కార్యాలయములో సాధారణ నిర్వహణ, లెక్కల విభాగము మొదలగు పనులు బాధ్యతతో నిర్వహించుచున్నారు.

శ్రీ మరింగంటి బాలరాజు : జన్మస్థానం మెదకు జిల్లా. ప్రజా ఉద్యమాలలో పనిచేసిన యువకుడు. ఏప్రిల్ 1958 సంవత్సరంనుండి పరిషత్తు కార్యాలయమున కార్యకర్తగా చేరి, ప్రచురణ విక్రయ విభాగంలో పని చేయుచున్నారు.

శ్రీ మేక వీరారెడ్డి : జన్మస్థానం చర్లపల్లి గ్రామం. జిల్లా నల్లగొండ. 1974 జనవరి సంవత్సరంలో పరిషత్తులో కార్యకర్తగా చేరి తెలుగు పండిత శిక్షణ కాళాశాలలో పనిచేసినారు. కొంతకాలం

పుస్తక విక్రయ విభాగంలో పనిచేసినారు. 1989 నుండి పరీక్షా విభాగంలో పనిచేయుచున్నారు.

శ్రీ యాళ్ళ ప్రేమ్‌కుమార్: జన్మస్థానం గాలిగూడెం, జిల్లా మహబూబ్‌నగరము. 1982 ఆగస్టు సంవత్సరంలో పరిషత్తు కార్యకర్తగా చేరి, గ్రంథాలయ విభాగంలో మరియు తెలుగు పండిత శిక్షణ కళాశాలలో పని చేస్తున్నారు.

శ్రీ ఎన్. స్వామి: జన్మస్థానం నల్లగొండ జిల్లా. ఫిబ్రవరి 1969 సంవత్సరంలో తాత్కాలిక కార్యకర్తగా చేరినారు. ప్రచురణ విక్రయ విభాగములో పనిచేసిఉండిరి. తదుపరి ప్రభుత్వ ఉద్యోగంలో వెళ్ళినారు. అయినప్పటికిని పరిషత్తుతో యథాప్రకారం సంబంధం ఉంచుకొని, లెక్కల విభాగంలో పనిచేయుచు సహకరించుచున్నారు.

శ్రీ యం. నారాయణ : జన్మస్థానం మహబూబ్‌నగరం జిల్లా. 1965 నుండి పరిషత్తు మరియు ప్రాచ్యకళాశాలలో అటెండర్‌గా పనిచేస్తూ ఉన్నాడు.

శ్రీ యన్. సాయిలు : జన్మస్థానం మెదక్ జిల్లా. 1970 సంవత్సరంనుండి పరిషత్తు భవనముల చౌకీదారుగా పనిచేస్తూ ఉన్నాడు.

శ్రీ కె. పాండు : జన్మస్థానం హైదరాబాదు జిల్లా. 1986 నుండి పరిచారకుడుగా పనిచేస్తూ ఉన్నాడు.

అనుబంధము – 1

1. కార్యనిర్వాహక వర్గములు

(1) **1943-44 సంవత్సరము** **హైదరాబాదు**

శ్రీ లోకనంది శంకరనారాయణరావుగారు B.A.L.L.B.	(అధ్యక్షులు)
శ్రీ బుక్కపట్టణము రామానుజాచారిగారు	(ఉపాధ్యక్షులు)
శ్రీమతి రంగమ్మ ఓబుళరెడ్డిగారు	(ఉపాధ్యక్షులు)
శ్రీ బిదురు వెంకట శేషయ్యగారు	(ప్ర. కార్యదర్శి)
శ్రీ బూర్గుల రంగనాథరావుగారు	(స. కార్యదర్శి)
శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారు	(కోశాధిపతి)
శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు	(సభ్యులు)
శ్రీ ఆదిరాజు వీరభద్రరావు పంతులుగారు	,,
శ్రీ రావాడ సత్యనారాయణగారు	,,
శ్రీ భాస్కరభట్ల కృష్ణారావుగారు	,,
శ్రీ సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారు	,,
శ్రీ చిదిరెమఠం వీరభద్రశర్మగారు	,,
శ్రీ కాళోజి నారాయణరావుగారు	సభ్యులు (వరంగల్లు)
శ్రీ నందగిరి వెంకట్రావుగారు	,, (మహబూబ్ నగరం)
శ్రీ పోల్కంపల్లి వెంకట్రామారావుగారు	,, (కరీంనగరు)
శ్రీ జానపాటి సత్యనారాయణగారు	,, (నిజామాబాదు)
శ్రీ వెంకట రాజేశ్వరజోషిగారు	,, (మెదకు)
శ్రీ గవ్వా అమృతరెడ్డిగారు	,, (నల్లగొండ)
శ్రీ డా॥ ఎం. చెన్నారెడ్డిగారు	,, (అత్రాఫ్‌బల్దా)

శ్రీ లోకనంది శంకరనారాయణరావుగారు కారణాంతరము వలన అధ్యక్షపదవికి రాజీనామా చేయగా, ఆ స్థానమున శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు ఎన్నుకోబడిరి. స. కార్యదర్శిత్వమునకు శ్రీ బూర్గుల రంగనాథరావుగారు రాజీనామా చేయగా, వారి స్థానములో శ్రీ కందాళ వెంకట నరసింహాచారిగారు నియుక్తులైరి.

(2) **1944-45 సంవత్సరము** (ఓరుగల్లు)

శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు (అధ్యక్షులు)
శ్రీ ఉదయరాజు రాజేశ్వరరావుగారు } (ఉపాధ్యక్షులు)
శ్రీ బుక్కపట్టణం రామానుజాచార్యులుగారు } (ఉపాధ్యక్షులు)
శ్రీ చెలమచెర్ల రంగాచార్యులుగారు (ప్ర. కార్యదర్శి)
శ్రీ అడుసుమిల్లి దత్తాత్రేయశర్మగారు } (స. కార్యదర్శు)
శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు } (స. కార్యదర్శు)
శ్రీ మాడపాటి హనుమంతరావుగారు (కోశాధిపతి)
శ్రీ బిదురు వెంకట శేషయ్యగారు (సభ్యులు)
శ్రీ సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారు ,,
శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు ,,
శ్రీ కంచెనపల్లి చినవెంకట్రామారావుగారు ,,
శ్రీ రాగి నరసింహులుగారు ,,
శ్రీ పి. నరసింహారావుగారు ,,
శ్రీ వెలిమల రామగోపాలరావుగారు ,,
శ్రీ వానమామల వరదాచార్యులుగారు ,,
శ్రీ చయనులవారి సదాశివశర్మగారు ,,
శ్రీ పరిమి లక్ష్మీనారాయణగారు ,,
శ్రీ బి. కేశవులుగారు ,,
శ్రీ వానమామల లక్ష్మణాచార్యులుగారు ,,

ఎన్నికలైన తరువాత కొలది కాలముననే శ్రీ చ. రంగాచార్యులు గారు కార్యదర్శి పదవికి రాజీనామా ఇచ్చినందున వారి స్థానమునకు శ్రీ బిదురు వెంకట శేషయ్యగారు ఎన్నుకోబడిరి.

(3) **1946 సంవత్సరము** (నల్లగొండ)

శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారు (అధ్యక్షులు)

వెనుకటి కార్యవర్గమే మార్పులు లేకుండ మరల ఎన్నుకోబడినది.

(4) **1947-48 సంవత్సరములు** **(మహబూబ్‌నగరము)**

శ్రీ బుఱ్ఱా వెంకటసుబ్బారాయుడుగారు	**(అధ్యక్షులు)**
డా॥ కందాళ రంగాచార్యులుగారు	**(ఉపాధ్యక్షులు)**
శ్రీ బిదురు వెంకటశేషయ్యగారు	**(ప్ర. కార్యదర్శి)**
శ్రీ కె. వి. నరసింహశాస్త్రిగారు శ్రీ ఎమ్. చూడామణిగారు	**(స. కార్యదర్శులు)**
శ్రీ మా. హనుమంతరావుపంతులుగారు	**(కోశాధిపతి)**
శ్రీ ఆదిరాజు వీరభద్రరావు పంతులుగారు	**(సభ్యులు)**
శ్రీ వి. భీమయ్యగారు ఎమ్.ఎస్.సి.	,,
శ్రీ మాదిరెడ్డి హనుమంతరావునాయుడుగారు	,,
శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారిగారు	,,
శ్రీ భాస్కరభట్ల కృష్ణారావుగారు	,,
శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు	,,
శ్రీ కాండూరి నరసింహాచార్యులుగారు	,,
శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు	,,

ఈ ఎన్నికల తరువాత దేశములో వాతావరణము చెడిపోయినందున కార్యదర్శి శ్రీ బిదురు వెంకటశేషయ్యగారు రాష్టము వదలి వెళ్ళిపోయిరి. శ్రీ కాండూరు నరసింహాచార్యులుగారు పరిషత్తు రికార్డులను తమ ధగ్గర ఉంచికొని భద్రపరచిరి.

(5) **1949 సంవత్సరము** **(తూప్రాన్)**

శ్రీ ఇల్లిందల రామచంద్రరావుగారు	**(అధ్యక్షులు)**
శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు	**(ఉపాధ్యక్షులు)**
శ్రీ పులిజాల హనుమంతరావుగారు	**(ప్ర కార్యదర్శి)**
శ్రీ వెల్దుర్తి మాణిక్యరావుగారు శ్రీ వెంకటరామయ్యజోషీగారు	**(స. కార్యదర్శులు)**

శ్రీ బూర్గుల రంగనాథరావుగారు	(కోశాధిపతి)
శ్రీ మాడపాటి హనుమంతరావుపంతులుగారు	(సభ్యులు)
శ్రీ ఆదిరాజు వీరభద్రరావుగారు	,,
శ్రీ బిదురు వెంకట శేషయ్యగారు	,,
శ్రీమతి సంగెం లక్ష్మీబాయమ్మగారు	,,
శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు	,,
శ్రీ కాళోజి నారాయణరావుగారు	,,
శ్రీ పోలా కృష్ణమూర్తిగారు	,,
శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనముగారు	,,
శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు	,,
శ్రీ ధవళా శ్రీనివాసరావుగారు	,,
శ్రీ ఎస్. చెన్నారెడ్డిగారు	,,
శ్రీ తాళ్లూరి రామానుజస్వామిగారు	,,
శ్రీ వెంకటరాజేశ్వరజోషీగారు	,,
శ్రీ రాయపరాజు వెంకటరామారావుగారు	,,
శ్రీ పి.వి. నరసింహారావుగారు	,,
శ్రీ కె.వి. కేశవులుగారు	,,
శ్రీ వెంకటరాజన్న అవధానిగారు	,,

(6) **1950 సంవత్సరము** (మంచిర్యాల)

శ్రీ పర్సా వెంకటేశ్వరరావుగారు	(అధ్యక్షులు)
శ్రీ ఎస్. దుర్గయ్యగారు శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు	(ఉపాధ్యక్షులు)
శ్రీ ఎన్. నరోత్తమరెడ్డిగారు	(కోశాధిపతి)
శ్రీ పులిజాల హనుమంతరావుగారు	(ప్ర. కార్యదర్శి)
శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు శ్రీ వెంకటరామయ్యజోషీగారు	(స. కార్యదర్శులు)

శ్రీ ఆదిరాజు వీరభద్రరావుగారు	(సభ్యులు)
శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనముగారు	,,
శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు	,,
శ్రీమతి సంగెం లక్ష్మీబాయమ్మగారు	,,
శ్రీ పి. వి. నరసింహారావుగారు	,,
డా॥ శకుంతలాదేవిగారు	,,
శ్రీ ధవళా శ్రీనివాసరావుగారు	,,
శ్రీ వెంకటరాజేశ్వర జోషీగారు	,,
శ్రీ కె. వి. కేశవులుగారు	,,
శ్రీ రాజా వెంకటమురళీమనోహరరావుగారు	,,
శ్రీ పి. లక్ష్మారెడ్డిగారు	,,
శ్రీ బెల్లె జగదీశ్వరయ్యగారు	,,
శ్రీ కె. వేదాంతాచారిగారు	,,
శ్రీ చౌటుపల్లి హనుమంతరెడ్డిగారు	,,
శ్రీ జె. గౌతమరావుగారు	,,
శ్రీ పల్లా దుర్గయ్యగారు	,,
శ్రీ ఎన్. కె. రావుగారు	,,
శ్రీ గార్లపాటి రాఘవరెడ్డిగారు	,,

(7) **1952 సంవత్సరము** **(హైదరాబాదు)**

శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు **(అధ్యక్షులు)**

శ్రీ ఎం. రామప్పగారు
శ్రీ ఎస్. నరోత్తమరెడ్డిగారు } **(ఉపాధ్యక్షులు)**

శ్రీ పులిజాల హనుమంతరావుగారు **(ప్ర కార్యదర్శి)**

శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు
శ్రీ దాశరథి కృష్ణమాచార్యులుగారు } **(స. కార్యదర్శులు)**

శ్రీ పద్మా వెంకటేశ్వరరావుగారు **(కోశాధిపతి)**

శ్రీ ఆదిరాజు వీరభద్రరావుగారు (సభ్యులు)
శ్రీ వేదాంతాచారిగారు ,,
శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు ,,
శ్రీ పల్లా దుర్గయ్యగారు ,,
శ్రీ భేరం వెంకటనాథశాస్త్రి గారు ,,
శ్రీమతి సంగెం లక్ష్మీబాయమ్మగారు ,,
డా॥ కె. శకుంతలాదేవిగారు ,,
శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవిగారు ,,
శ్రీ గుండవరపు హనుమంతరావుగారు ,,
శ్రీ యన్.కె. రావు అడ్వొకేటుగారు ,,
శ్రీ చౌటుపల్లి హనుమంతరెడ్డిగారు ,, (నిజామాబాదు)
శ్రీ వెంకటరాజేశ్వర జోషిగారు ,, (మెదకు)
శ్రీ పి. నరసింహారావుగారు ,, (మహబూబ్ నగరం)
శ్రీ కె.వి. కేశవులుగారు ,, (ఆదిలాబాదు)
శ్రీ జె. గౌతమరావుగారు ,, (కరీంనగరం)
శ్రీ కంచినేపల్లి చినవెంకటరామరావుగారు ,, (నల్లగొండ)
శ్రీ ధవళా శ్రీనివాసరావుగారు ,,

(8) **1954 సంవత్సరము** **(అలంపురము)**

శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు **(అధ్యక్షులు)**
శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు } **(ఉపాధ్యక్షులు)**
శ్రీ ఎమ్. రామప్పగారు }
శ్రీ పులిజాల హనుమంతరావుగారు **(ప్ర. కార్యదర్శి)**
శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు } **(స. కార్యదర్శులు)**
శ్రీ ధవళా శ్రీనివాసరావుగారు }
శ్రీ ఆదిరాజు వీరభద్రరావుగారు **(సభ్యులు)**
శ్రీ జె.వి. నరసింగరావుగారు ,,

డా॥ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు	(సభ్యులు)
శ్రీ పర్సా వెంకటేశ్వరరావు	,,
శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు	,,
శ్రీ పల్లా దుర్గయ్యగారు	,,
శ్రీ గుండవరపు హనుమంతరావుగారు	,,
శ్రీ చుండి జగన్నాథంగారు	,,
శ్రీ జె. గౌతమరావుగారు	,,
శ్రీ చౌటుపల్లి హనుమంతరెడ్డిగారు	,,
శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవిగారు	,,
డా॥ దివాకర్ల వేంకటావధానిగారు	,,
శ్రీ కె. వెంకట్రామారావుగారు	,,
శ్రీ వెంకట రాజేశ్వరజోషిగారు	,,
డా॥ కె. శకుంతలాదేవిగారు	,,

(9) **1958 సంవత్సరము** (హైదరాబాదు)

శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు	(అధ్యక్షులు)
శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు శ్రీ ఎం. రామప్పగారు	(ఉపాధ్యక్షులు)
శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు	(ప్ర. కార్యదర్శి)
శ్రీ ధవళా శ్రీనివాసరావుగారు	(స. కార్యదర్శి)
శ్రీ ఆదిరాజు వీరభద్రరావు పంతులుగారు	(సభ్యులు)
డా॥ దివాకర్ల వేంకటావధానిగారు	,,
శ్రీ పర్సా వెంకటేశ్వరరావుగారు	,,
శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు	,,
శ్రీ పల్లా దుర్గయ్యగారు	,,
శ్రీ గుండవరపు హనుమంతరావుగారు	,,
శ్రీ చుండి జగన్నాథంగారు	,,
శ్రీ చౌటుపల్లి హనుమంతరెడ్డిగారు	,,

శ్రీ వెంకటరాజేశ్వరజోషిగారు	,,
శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవిగారు	,,
శ్రీమతి నాయని కృష్ణకుమారిగారు	,,
శ్రీ కె.వి. కేశవులుగారు	,,
శ్రీ ఎస్. చెన్నారెడ్డిగారు	,,
శ్రీ కె. వేదాంతాచారిగారు	,,
డా॥ శకుంతలాదేవిగారు	,,

(10) **1960 సంవత్సరము**

భవన నిర్మాణము పూర్తికానందున పై కార్యవర్గమే మరల ఎన్నుకోబడినది.

(11) **1963 సంవత్సరము** (హైదరాబాదు)

శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు	(అధ్యక్షులు-కోశాధిపతి)
శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు	(ఉపాధ్యక్షులు)
శ్రీ మాటేటి రామప్పగారు	(ఉపాధ్యక్షులు)
శ్రీ గడియారం రామకృష్ణశర్మ	(ప్ర. కార్యదర్శి)
శ్రీ ధవళా శ్రీనివాసరావుగారు	(స కార్యదర్శి)
శ్రీ ఆదిరాజు వీరభద్రరావుగారు	(సభ్యులు)
డా॥ దివాకర్ల వేంకటావధానిగారు	,,
శ్రీ ఫర్నా వెంకటేశ్వరరావుగారు	,,
శ్రీ బి.పి.ఆర్. విఠల్ I.A.S. గారు	,,
శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు	,,
శ్రీ దాశరథి కృష్ణమాచార్యులుగారు	,,
శ్రీ సి. నారాయణరెడ్డిగారు	,,
శ్రీ బెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రిగారు	,,
శ్రీ పల్లా దుర్గయ్యగారు	,,
శ్రీ పి. ముద్దుకృష్ణగారు	,,

శ్రీ బి. రామరాజుగారు	(సభ్యులు)
శ్రీ పెరవలి లింగయ్యశాస్త్రిగారు	,,
శ్రీ కె. వేదాంతాచారిగారు	,,
శ్రీ బి. వి. రమణారావుగారు	,,
శ్రీ సరిపెల్లి విశ్వనాథశాస్త్రిగారు	,,
శ్రీ చౌటుపల్లి హనుమంతరెడ్డిగారు	,,
శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవిగారు	,,
శ్రీమతి పి. యశోదారెడ్డిగారు	,,
శ్రీమతి నాయని కృష్ణకుమారిగారు	,,
శ్రీ హరిపురం వెంకట్రామయ్యగారు	,,

(12) **1967 సంవత్సరము** (హైదరాబాదు)

భవన నిర్మాణము పూర్తికానందున వెనుకటి కార్యవర్గమే మార్పు లేకుండా పనిచేయవలెనని తీర్మానించబడినది.

13) **1971 సంవత్సరము** (హైదరాబాదు

రజతోత్సవములు జరిపించవలసి యున్నందున వెనుకటి కార్యవర్గమే పని చేయవలెనని నిర్ణయించుచు సభ్యులలో కొలది మార్పులు చేయబడినవి.

శ్రీ ఎన్. సరోత్తమరెడ్డిగారు	(అధ్యక్షులు)
శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు శ్రీ మాటేటి రామప్పగారు	(ఉపాధ్యక్షులు)
శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు	(ప్ర. కార్యదర్శి)
శ్రీ ధవళ శ్రీనివాసరావుగారు	(స. కార్యదర్శి)
శ్రీ ఆదిరాజు వీరభద్రరావుగారు	(సభ్యులు)
డా॥ దివాకర్ల వేంకటావధానిగారు	,,
శ్రీ పర్సా వెంకటేశ్వరరావుగారు	,,
శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు	,,

శ్రీ పి. లింగయ్యశాస్త్రిగారు	,,
శ్రీ దాశరథిగారు	,,
శ్రీ బి. రామరాజుగారు	,,
శ్రీ పల్లా దుర్గయ్యగారు	,,
డా॥ సి. నారాయణరెడ్డిగారు	,,
శ్రీ బెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రిగారు	,,
శ్రీ చౌటుపల్లి హనుమంతరెడ్డిగారు	,,
శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవిగారు	,,
డా॥ పి. యశోదారెడ్డిగారు	,,
డా॥ నా. కృష్ణకుమారిగారు	,,
శ్రీ హరిపురం వెంకట్రామయ్యగారు	,,
శ్రీ వై. శివరామశాస్త్రి (అడ్వొకేట్) గారు	,,
శ్రీ వి. విశ్వనాథం (లెక్చరర్) గారు	,,
డా॥ జి. వి. సుబ్రహ్మణ్యంగారు	,,
శ్రీ కె. చినవెంకట్రామారావుగారు	,,
శ్రీ కె. గోపాలకృష్ణారావుగారు ఎం. ఏ.	,,

ఆంధ్రసారస్వత పరిషత్తు

కార్యనిర్వాహక వర్గము - 1977 - 78

1.	శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు	అధ్యక్షులు
2.	శ్రీ దేవులపల్లి రామానుజరావు	ఉపాధ్యక్షులు
3.	శ్రీ మాటేటి ర్సామప్ప	ఉపాధ్యక్షులు
4.	శ్రీ గడియారం రామకృష్ణశర్మ	ప్రధాన కార్యదర్శి
5.	కె. కె. రంగనాథాచార్యులు	సహాయ కార్యదర్శి
6.	ఆదిరాజు వీరభద్రరావు	సభ్యులు
7.	డా॥ దివాకర్ల వేంకటావధాని	,,
8.	శ్రీ పర్సా వేంకటేశ్వరరావు	,,
9.	శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి	,,
10.	శ్రీ పి. లింగయ్యశాస్త్రి	,,
11.	శ్రీ దాశరథి కృష్ణమాచార్యులు	,,
12.	శ్రీ బి. రామరాజు	,,
13.	శ్రీ పల్లా దుర్గయ్య	,,
14.	శ్రీ సి. నారాయణరెడ్డి	,,
15.	శ్రీమతి పి. యశోదారెడ్డి	,,
16.	శ్రీ జి. పి. సుబ్రహ్మణ్యం	,,
17.	శ్రీ బెల్లంకొండ చంద్రమౌళి శాస్త్రి	,,
18.	శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డి	,,
19.	శ్రీమతి ఇల్లిందల సరస్వతిదేవి	,,
20.	శ్రీమతి నాయని కృష్ణకుమారి	,,
21.	శ్రీ హరిపురం వెంకట్రామయ్య	,,
22.	శ్రీ వై. శివరామశాస్త్రి	,,
23.	శ్రీ వంగపల్లి విశ్వనాథం	,,
24.	శ్రీ కాంచనపల్లి చినవేంకటరామారావు	,,
25.	శ్రీ కె. గోపాలకృష్ణరావు	,,

ఆంధ్ర సారస్వత పరిషత్తు
కార్యనిర్వాహక వర్గము - 1980 - 81

1.	శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు	అధ్యక్షులు
2.	శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు	ఉపాధ్యక్షులు
3.	శ్రీ మాటేటి రామప్పగారు	ఉపాధ్యక్షులు
4.	శ్రీ గడియారము రామకృష్ణశర్మగారు	ప్రధాన కార్యదర్శి
5.	శ్రీ కె. కె. రంగనాథాచార్యులు	సహాయ కార్యదర్శి
6.	శ్రీ పర్సా వెంకటేశ్వరరావు	సభ్యులు
7.	శ్రీ వై. శివరామశాస్త్రి	,,
8.	శ్రీ పేర్వారం జగన్నాథం	,,
9.	డా॥ యస్.వి. రామారావు	,,
10.	డా॥ సి. నారాయణరెడ్డి	,,
11.	శ్రీ వి. విశ్వనాథం	,,
12.	డా॥ బి. రామరాజు	,,
13.	శ్రీ కాంచనపల్లి చిన్నవెంకటరామారావు	,
14.	డా॥ పల్లా దుర్గయ్య	,,
15.	డా॥ జి.వి. సుబ్రహ్మణ్యం	,,
16.	డా॥ కె. గోపాలకృష్ణారావు	,,
17.	డా॥ నాయని కృష్ణకుమారి	,,
18.	శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి	,,
19.	డా॥ యశోదారెడ్డి	,

ఆంధ్ర సారస్వత పరిషత్తు
తిలక్‌రోడు, హైదరాబాదు - 500001

15-12-1983 తేదీనాడు జరిగిన మహాజన సభలో చేయబడిన తీర్మానమును అనుసరించి పరిషత్తు కార్యవర్గములోని ఖాళీలను పూర్తిచేసి అవసరమైన మార్పులను చేసిన తర్వాత కార్యవర్గము క్రింది విధముగా రూపొందినది :

1.	శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు	అధ్యక్షుడు మరియు కోశాధికారి
2.	శ్రీ యం. రామప్పగారు	ఉపాధ్యక్షుడు
3.		
4.	శ్రీ గడియారం రామకృష్ణ శర్మగారు	ప్రధాన కార్యదర్శి
5.	శ్రీ కె. కె. రంగనాధాచార్యులుగారు	సహాయ కార్యదర్శి
6.	డా॥ దాశరథిగారు	సభ్యులు
7.	డా॥ సి. నారాయణరెడ్డిగారు	,,
8.	డా॥ బి. రామరాజుగారు	,,
9.	డా॥ కె. గోపాలకృష్ణారావుగారు	,,
10.	శ్రీ కాంచనపల్లి చినవెంకటరామారావుగారు	,,
11.	శ్రీ పేర్వారం జగన్నాథంగారు	,,
12.	డా॥ యస్. వి. రామారావుగారు	,,
13.	డా॥ ఇరివెంటి కృష్ణమూర్తిగారు	,,
14.	డా॥ రవ్వా శ్రీహరిగారు	,,
15.	శ్రీ నీలా జంగయ్యగారు	,,
16.	శ్రీమతి రావి భారతిగారు	,,
17.	శ్రీ మురళీధర్‌రావుగారు	,,

ప్రత్యేకాహ్వానితులు

1. డా॥ జి. వి. సుబ్రహ్మణ్యంగారు
2. డా॥ నాయని కోటేశ్వరిగారు
3. శ్రీ పాండురంగయ్యగారు
4. శ్రీ కేశవపంతుల్లు నరసింహశాస్త్రిగారు
వక్త : డా॥ జి.వి. సుబ్రహ్మణ్యంగారు.

తేది 4-3-1983 : ప్రత్యేక ఉపన్యాస సభ జరిగినది.
అధ్యక్షులు : న్యాయమూర్తి శ్రీ కె. పున్నయ్యగారు.
ఉపన్యాసం : సి. పి. బ్రౌన్‌గారినిగూర్చి.
వక్త : ఆచార్య బి. రామరాజుగారు.
తేది 22-4-84 : ఉపన్యాస సభ జరిగెను.
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
అంశం : వసు చరిత్ర కవితారీతులు.
ఉపన్యాసకులు : శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రిగారు.
తేది 7-1-1985 : సాహిత్య సభ జరుపబడినది.
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
అంశం : కందుకూరి వీరేశలింగంగారి కావ్యాలు.
వక్త : డా॥ వి.వి.ఎల్. నరసింహారావుగారు.
తేది 25-2-1985: సాహిత్యసభ.
అధ్యక్షులు : శ్రీ గజ్జెల మల్లారెడ్డిగారు.
అంశం : వడ్డాది సుబ్బరాయ కవి సాహిత్యం.
వక్త : ఆచార్య కేతవరపు రామకోటి శాస్త్రిగారు.
తేది 18-3-1985 : సాహిత్య సమావేశం జరుపబడినది.
అధ్యక్షులు : డా॥ నాయని కృష్ణకుమారిగారు.
అంశం : కణాదం పెద్దన "ముకుంద విలాసం"గూర్చి.
వక్త : శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు.
తేది 29-3-1985: వేదం వేంకటరాయశాస్త్రిగారి వ్యాఖ్యానాలు.
అధ్యక్షులు : ఆచార్య ఉండేల మాల కొండారెడ్డిగారు.
ఉపన్యాసకులు : ఆచార్య అమరేశం రాజేశ్వర శర్మగారు.
తేది 19-8-1985: "మన శాసన సాహిత్య విశేషాలు."
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
ఉపన్యాసకులు : శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు.

తేది 25-9-1985: "తెలుగులో పౌరాణిక నాటకాలు"
అధ్యక్షులు : ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు.
ఉపన్యాసకులు : డా॥ పోణంగి శ్రీరామ అప్పారావుగారు.

తేది 27-11-1985: "తెలుగులో సామాజిక నాటకాలు"
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు
ఉపన్యాసకులు : కళాప్రపూర్ణ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తిగారు.

తేది 23-1-1986: "తెలుగులో నాటకం"
అధ్యక్షులు : డా. నాయని కృష్ణకుమారిగారు.
వక్త : డా॥ కొర్రపాటి గంగాధరరావుగారు.

తేది 25-8-1986: సాహిత్యసభ జరిగినది.

తేది 27-3-1987: శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి సంస్మరణ సభ జరిగినది.
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
అంశం : వేటూరివారి సాహిత్యకృషి.
వక్త : డా॥ బిరుదురాజు రామరాజుగారు.

తేది 26-8-1987: సాహిత్యసభ జరిగినది.
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
ఉపన్యాసం : "మహా కవుల కల్పనా శిల్పము"
వక్త : శ్రీ కరుణశ్రీగారు.

తేది 27-11-1987: సాహిత్యసభ జరిగినది.
అధ్యక్షులు : డా॥ జి.వి. సుబ్రహ్మణ్యంగారు.
అంశం : "కట్టమంచి రామలింగారెడ్డి సాహిత్య విమర్శ"
వక్త : డా॥ మరుపూరు కోదండరామరెడ్డిగారు.
పరిచయ ప్రసంగం: శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

తేది 25-8-1988: సాహిత్యసభ జరుపబడినది.
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు
అంశం : "నాచన సోముడు"
ఉపన్యాసకులు : డా॥ ఇరివెంటి కృష్ణమూర్తిగారు.

తేది 30-1-1989: "చిన్న కథ" అంశంమీద ఉపన్యాసం జరిగింది.
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
ముఖ్య అతిథి : పరిమళా సోమేశ్వర్‌గారు.
అంశం : "తెలుగు కథ స్వరూప స్వభావాలు"
ఉపన్యాసకులు : డా॥ పోరంకి దక్షిణామూర్తిగారు.

తేది 31-1-1989: "తెలుగు కథ తొలిదశ"
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
ముఖ్య అతిథి : డా॥ కేతు విశ్వనాథరెడ్డిగారు.
ఉపన్యాసకులు : శ్రీ మధురాంతకం రాజారాంగారు.

తేది 1-2-1989 : మూడవ సమావేశం జరుపబడినది.
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
ముఖ్య అతిథి : శ్రీ దాశరథి రంగాచార్యులుగారు.
అంశం : "నేటి తెలుగు కథ"
ఉపన్యాసకులు : డా॥ నాయని కృష్ణకుమారిగారు.

తేది 31-8-1989: ఎర్రంరెడ్డి రంగనాయకమ్మ స్మారకోపన్యాసం.
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
అంశం : "కాళిదాస కృతుల్లో లలిత కళలు"
వక్త : డా॥ పుల్లెల శ్రీరామచంద్రుడుగారు.

తేది 17,18 ఫిబ్రవరి 1989: రెండు రోజులు ఆచార్య సి. నారాయణ రెడ్డిగారు జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా "సి.నా.రె. సాహిత్య సమాలోచనం" అన్న పేరుతో గోష్ఠి కార్యక్రమం నిర్వహింపబడినది.

ప్రారంభకులు : గౌ. శ్రీ యన్. జనార్దన్‌రెడ్డిగారు (రెవిన్యూ శాఖామాత్యులు)

తేది 18-2-1989: గోష్ఠి కార్యక్రమం జరిగింది.

సమాపనోత్సవం : గౌ॥ శ్రీ కె. రామచంద్రారెడ్డిగారు ముఖ్య అతిథిగా విచ్చేసినారు.

అధ్యక్షులు : డా॥ దేవులపల్లి రామానుజరావుగారు.

తేది 23-8-1990: ఎర్రంరెడ్డి రంగనాయకమ్మ స్మృత్యర్థ సమావేశం జరిగింది.

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
అంశం : "రాయప్రోలువారి రూప నవనీతం"
ఉపన్యాసకులు : ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావుగారు.

తేది 6-11-1990: సాహిత్యసభ ఏర్పాటు చేయబడింది.

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
అంశం : "తెలుగు ప్రబంధాలు - ఆముక్తమాల్యద"
వక్త : శ్రీ కనుమలూరి వెంకట శివయ్యగారు.

గ్రంథావిష్కరణ సభలు

తేది 13-1-1967: "కవితా పుష్పకం" గ్రంథావిష్కరణ.
అధ్యక్షులు : శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు.
రచయిత : డా॥ దాశరథిగారు.
సమర్పణ : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారికి.
కావ్య ప్రశంస : (1) డా॥ సి. నారాయణరెడ్డిగారు, (2) శ్రీ మరుపూరు కోదండరామిరెడ్డిగారు.

తేది 13-1-1967: గ్రంథావిష్కరణ.
అధ్యక్షులు : శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు.
రచయిత : డా॥ బి. రామరాజు.
గ్రంథము : శివరాత్రి మాహాత్మ్యము.
గ్రంథపరిచయము: డా॥ దివాకర్ల వేంకటావధానిగారు.

తేది 14-4-1967: శ్రీమాన్ వానమామలై వరదాచార్యులుగారి "పోతన చరిత్ర" ఆవిష్కరణ సభ జరుపబడినది.
అధ్యక్షులు : శ్రీ పింగలి జగన్మోహనరెడ్డిగారు, ఆం.ప్ర. ప్రధాన న్యాయమూర్తులు.
ఆవిష్కరణ : మదరాసు మాజీ ప్రధాన న్యాయమూర్తులు శ్రీ పి. వి. రాజమన్నారుగారు.
కావ్య ప్రశంస : డా॥ బి. రామరాజుగారు,
డా॥ సి. నారాయణరెడ్డిగారు.

తేది 16-4-1967: డా॥ సి. నారాయణరెడ్డిగారి "ఆధునికాంధ్ర కవిత్వము" - సిద్ధాంత గ్రంథ ఆవిష్కరణ సభ.
అధ్యక్షులు : విద్యామంత్రి శ్రీ టి.వి. రాఘవులుగారు.
గ్రంథ ప్రశంస : డా॥ అడపా రామకృష్ణారావుగారు.

తేది 26-8-1967: శ్రీ బీర్నీడి ప్రసన్న కవిగారి "పృథ్వీభాగవత" గ్రంథం ఆవిష్కరణ సభ.

అధ్యక్షులు : శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు.

అంకితం : శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారికి.

కావ్య ప్రశంస : దివాకర్ల వేంకటావధానిగారు.

తేది 19-9-1967: శ్రీ 'బోయి' భీమన్నగారి "అకాండ తాండవ" గ్రంథం.

అధ్యక్షులు : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు.

అంకితం : ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు.

ఉపన్యసించినవారు : డా॥ సి. నారాయణరెడ్డిగారు.

తేది 2-10-1967 : గుంటూరు శేషేంద్రశర్మగారి "షోడశి" (రామాయణ రహస్యములు)

గ్రంథావిష్కరణ: శ్రీ ఆవుల సాంబశివరావుగారు.

గ్రంథ ప్రశంస : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు, డా॥ సి. నారాయణరెడ్డిగారు, శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి గారు

తేది 22-10-1969 : డా॥ అరిపిరాల విశ్వంగారి కవితా సంపుటి "రేపటి స్వర్గం."

అధ్యక్షులు : శ్రీ శీలం సిద్దారెడ్డిగారు- (నీటిపారుదల శాఖా మాత్యులు).

ఆవిష్కరణ : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ప్రఖ్యాత సినిమా దర్శకులు శ్రీ ప్రత్యగాత్మగారికి అంకిత మొసగబడినది.

తేది 17-2-1970 : శ్రీ గట్టి లక్ష్మీనరసింహశాస్త్రిగారు అనువదించిన "శిశుపాల వధ" కావ్యం ఆవిష్కరణ సభ.

అధ్యక్షులు : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు.

ఆవిష్కరణ : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

తేది 28-8-1970 : శ్రీ జె. బాపురెడ్డి "గేయనాటికలు."
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
ఆవిష్కరణ : విద్యాశాఖ అదనపు కార్యదర్శి ఎం. వి. రాజ గోపాల్ ఐ. ఎ. యస్. గారు.
అంకితం : శ్రీ గుమ్మడి వేంకటేశ్వరరావుగారికి.
గ్రంథపరిచయం : డా॥ సి. నారాయణరెడ్డిగారు, డా॥ దివాకర్ల వేంకటావధానిగారు.

తేది 12-10-1970 : శ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరరావుగారి "ధర్మనిర్ణయము." నవల.
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
ఆవిష్కరణ : హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ ఆవుల సాంబశివ రావుగారు.
గ్రంథ ప్రశంస : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు, డా॥ అడపా రామకృష్ణారావుగారు, శ్రీ వై. యజ్ఞనారాయణగారు.

తేది 31-12-1970 : శ్రీ వానమామలై వరదాచార్యులుగారి "విప్ర లబ్ధ."
అధ్యక్షులు : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు.
ఆవిష్కరణ : న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావుగారు.
అంకితం : శ్రీ రాజారెడ్డిగారికి.
గ్రంథ ప్రశంస : డా॥ పల్లా దుర్గయ్యగారు.

తేది 3-1-1971: శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి గారు రచించిన "గాంధి తాతయ్య"
అధ్యక్షులు : విద్యామంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారు.
ఆవిష్కరణ : శ్రీ పి. వి. నరసింహారావుగారు.
గ్రంథ పరిచయము : శ్రీ కపిల కాశీపతిగారు, డా॥ అయ్యగారి వీర భద్రరావుగారు.

తేది 10-1-1971: మైసూరు విద్యానిలయమున ఆంధ్రభాషోప న్యాసకులు శ్రీ బాడాల ధామకవిగారు రచించిన "లేపాక్షి - స్వప్నదర్శనము."

అధ్యక్షులు : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు.

కావ్యప్రశంస : డా॥ జి. వి. సుబ్రహ్మణ్యంగారు.

తేది 6-7-1971 : పరిషత్తు భవనంలో శ్రీ ఉత్పల సత్యనారాయణాచార్యగారు రచించిన "ఈ జంట నగరాలు హేమంత శిశిరాలు" పద్య కావ్యము.

అధ్యక్షులు : ఆచార్య దివాకర్ల వేంకటావధానిగారు.

ఆవిష్కరణ : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

గ్రంథ ప్రశంస : డా॥ సి. నారాయణరెడ్డిగారు, డా॥ పాటిబండ మాధవశర్మ, డా॥ జి. వి. సుబ్రహ్మణ్యంగారు.

తేది 7-8-1971 : శ్రీమతి పరిమళా సోమేశ్వర్‌గారు రచించిన "భర్తను లొంగదీసుకోవడం ఎలా" అను గ్రంథం.

కృతిస్వీకర్త : శ్రీముని మాణిక్యం నరసింహరావుగారు.

తేది 28-11-1971 : శ్రీ వేముగంటి నరసింహాచార్యులు, శ్రీ తిరుమల శ్రీనివాసాచార్యులుగారలు రచించిన "జీవన స్వరాలు" కావ్యము.

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

అంకితము : శ్రీ దాశరథిగారికి.

తేది 16-1-1972: శ్రీ ఎల్. మాలకొండయ్యగారు రచించిన "జీవిత వలయాలు" కావ్యము.

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : శ్రీ శీలం సిద్ధారెడ్డిగారు.

గ్రంథ ప్రశంస : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు, డా॥ సి. నారాయణరెడ్డిగారు, శ్రీ బోయి భీమన్నగారు, శ్రీ జె. బాపురెడ్డిగారు, శ్రీ పోతుకూచి సాంబశివరావుగారు.

తేది 3-8-1973 : డా॥ అరిపిరాల విశ్వంగారి "హాశెబీడు" కావ్యం.
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
ఆవిష్కరణ : శ్రీ సి. సుదర్శన్‌గారు.
అంకితం : శ్రీ కబళవాయి చెన్న కేశవరావుగారికి
గ్రంథపరిచయం : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు, డా॥ సి. నారాయణరెడ్డిగారు.

తేది 26-9-1973: వివిధ కవులు వ్రాసిన "తెలుగు - ఇంగ్లీషు" కవితా సంకలనము ఆవిష్కరింపబడెను.
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు.
ఆవిష్కరణ : శ్రీ వరాహగిరి శంకరగిరి, M. P. గారు.
గ్రంథ ప్రశంస : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు, డా॥ అడపా రామకృష్ణ రావు గారు, డా॥ సి. నారాయణరెడ్డి గారు, శ్రీ ఇస్మాయిల్, శ్రీ జె. బాపురెడ్డి, శ్రీ జె. ఎమ్. గిరి గ్లానీ గార్లు.

తేది 22-4-1974: నాడు డాక్టర్ బోయి భీమన్న గారి "గుడిసెలు కాలిపోతున్నై" కావ్య ఆవిష్కరణ.
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు.
ఆవిష్కరణ : డా॥ బెజవాడ గోపాలరెడ్డి గారు.
కృతి స్వీకర్త : మాన్యశ్రీ వేంకట స్వామిగారు (కేంద్రమంత్రి)
గ్రంథ ప్రశంస : శ్రీ కోదాటి రాజమల్లు గారు.

తేది 9-9-1974 : డా॥ పి. యశోదారెడ్డిగారి సిద్ధాంత గ్రంథము "తెలుగులో హరి వంశములు."
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు.
ఆవిష్కరణ : డా॥ బెజవాడ గోపాలరెడ్డి గారు.
గ్రంథ ప్రశంస : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు, డా॥ కె. వీరభద్రరావు గారు.

తేది 25-11-1974: డాక్టర్ యన్. గంగప్ప గారి "క్షేత్రయ్య పద సాహిత్యము."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు.

కృతికర్త : మాన్యశ్రీ మండలి వేంకట కృష్ణారావు గారు.

గ్రంథ ప్రశంస : డా॥ తూమాటి దొణప్పగారు.

తేది 9-2-1975 : డా॥ యస్. వి. రామారావుగారి "తెలుగులో సాహిత్య విమర్శ" సిద్ధాంత గ్రంథం.

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

గ్రంథ ప్రశంస : డా॥ బి. రామరాజుగారు.

తేది 31-5-1975: దాశరథిగారు రచించిన "ఆలోచనాలోచనాలు" "కాంతి కవాటం" గ్రంథాలు.

అధ్యక్షులు : విద్యామంత్రి మాన్యశ్రీ మండలి వేంకట కృష్ణారావుగారు.

ఆవిష్కరణ : ముఖ్యమంత్రి మాన్యశ్రీ జలగం వెంగళరావుగారు.

కృతి సమర్పణ : మాన్యశ్రీ జలగం వెంగళరావుగారికి "ఆలోచనాలోచనలు"

గ్రంథ ప్రశంస : డా॥ జి.వి. సుబ్రహ్మణ్యంగారు.

తేది 24-8-1975: శ్రీ బోయి భీమన్నగారి "బొమ్మ" కావ్యము.

అధ్యక్షులు : డా॥ బెజవాడ గోపాలరెడ్డిగారు.

ఆవిష్కరణ : ఆర్థిక మంత్రి మాన్యశ్రీ పిడతల రంగారెడ్డిగారు.

కావ్య ప్రశంస : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు.

తేది 13-9-1975: "స్వామి పుష్కరిణి"

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

కావ్య ఆవిష్కరణ: డా॥ దివాకర్ల వేంకటావధానిగారు.

కావ్య ప్రశంస : డా॥ నాయని కృష్ణకుమారి, డా॥ జి.వి. సుబ్రహ్మణ్యంగారు, శ్రీ మల్లంపల్లి శరభయ్యగారు, శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రిగారు.

తేది 24-3-1976: "దర్శనము"

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : డా॥ బి. రామరాజుగారు.

కృతికర్త : శ్రీ నీలా జంగయ్యగారు.

కృతిభర్త : శ్రీ కె. రోశయ్యగారు.

కావ్య ప్రశంస : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు, డా॥ సి. నారాయణరెడ్డిగారు, డా॥ పల్లా దుర్గయ్యగారు, డా॥ అరిపిరాల విశ్వంగారు, శ్రీ కొత్తూరి సీతయ్య గుప్తగారు.

తేది 26-3-1976 : "వైశాలిని" నాటక గ్రంథం.

అధ్యక్షులు : శ్రీ ఆవుల సాంబశివరావుగారు.

ఆవిష్కరణ : విద్యామంత్రి మాన్యశ్రీ యం. వి. కృష్ణారావుగారు.

గ్రంథ ప్రశంసలు : డా॥ బి. రామరాజుగారు; డా॥ జి. వి. సుబ్రహ్మణ్యంగారు; శ్రీ కె. రాజన్నశాస్త్రిగారు.

తేది 10-9-1976 : శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవిగారి "తేజోమూర్తులు."

అధ్యక్షులు : శ్రీ నూకల నరోత్తమరెడ్డిగారు.

ఆవిష్కరణ : డా॥ బెజవాడ గోపాలరెడ్డిగారు.

గ్రంథ ప్రశంస : డా॥ ముకురాల రామారెడ్డిగారు.

తేది 27-9-1976 : "విక్రమాంక దేవచరిత్ర" కావ్యము.

అధ్యక్షులు : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు.

ఆవిష్కరణ : గ్రామీణ అభివృద్ధి శాఖామాత్యులు గౌ॥ శ్రీ పరకాల శేషావతారముగారు.

గ్రంథ ప్రశంసలు : శ్రీ అవధానం చంద్రశేఖర శర్మగారు.
శ్రీ తిరుమల రామచంద్రగారు.

తేది 12-10-1976 : శ్రీ యన్. గోపిగారు రచించిన "తంగేడు పూలు" ఖండ కావ్యం.

అధ్యక్షులు : కుందుర్తి ఆంజనేయులు.

ఆవిష్కరణ : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

కృతి సమర్పణ : డా॥ సి. నారాయణరెడ్డిగారికి.

కావ్య ప్రశంస : డా॥ నాయని కృష్ణకుమారిగారు.

తేది 1-1-1977 : డా॥ సముద్రాల ఆంజనేయులుగారు రచించిన "నాగార్జున కొండ."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : విద్యాశాఖామాత్యులు శ్రీ మండలి వేంకట కృష్ణా రావుగారు.

కావ్యప్రశంస : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు, శ్రీ టి. ఎన్. శేషాచార్యులుగారు, శ్రీమతి వాసిరెడ్డి సీతాదేవిగారు.

తేది 8-8-1977 : డా॥ జ్ఞానానంద కవి గారు రచించిన కావ్యాలు 1) క్రీస్తు ప్రబంధము, 2) వెలుగుబాట, 3) నా జీవిత గాథ.

అధ్యక్షులు : డా॥ బెజవాడ గోపాలరెడ్డి గారు.

తేది 22-8-1977: శ్రీమతి కె. జ్యోతిర్మయి గారి కావ్యాలు "భావన" "దివ్వెలు"; "దీప్తి."

అధ్యక్షులు : తెలుగు అకాడమీ అధ్యక్షులు శ్రీ యన్. వెంకట స్వామి గారు.

ఆవిష్కరణ : శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు.

తేది 17-11-1977: శ్రీ టి. గౌరీ శంకర్ గారు రచించిన "రేపటి మనిషి."

ముఖ్య అతిథి : శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు.

అధ్యక్షులు : డా॥ పి. యస్. ఆర్. అప్పారావు గారు.

ఆవిష్కరణ : శ్రీ కుందుర్తి ఆంజనేయులు గారు.

తేది 25-11-1977: ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రచురించిన "ప్రపంచ రాజ్య సర్వస్వము" శ్రీమతి ఎ. లక్ష్మీ రమణగారి "స్నేహ చిత్రాలు."

అధ్యక్షులు : శ్రీ మండలి వేంకట కృష్ణారావు గారు.

తేది 29-11-1977 : శ్రీమతి జె. వరలక్ష్మిగారు రచించిన "యుగ యుగాల్లో భారతీయ మహిళ."

అధ్యక్షులు : డా॥ బెజవాడ గోపాలరెడ్డి గారు.

ఆవిష్కరణ : శ్రీమతి శారదా ముఖర్జీగారు, గవర్నరు, ఆంధ్ర ప్రదేశ్.

తేది 8-1-1978 : శ్రీ నీలా జంగయ్య గారు రచించిన "రామలింగ పదాలు."

ఆవిష్కరణ : డా॥ సి. నారాయణరెడ్డి గారు.

కృతి సమర్పణ : శ్రీ వేలూరి లింగయ్య గుప్త గారికి.

తేది 26-1-1977: అణ్ణంగనాచార్యులుగారు రచించిన "కైమోడ్పు" గ్రంథం.

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : శ్రీ ఎం. ఆర్. నాయుడుగారు.

ముఖ్య అతిథి : శ్రీమతి వై. సత్యావతిగారు.

తేది 30-3-1977: శ్రీ బోయి భీమన్నగారు రచించిన "శివాలకలు."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : డా॥ దివాకర్ల వెంకటావధానిగారు.

గ్రంథ ప్రశంస : శ్రీమతి లతగారు, డా॥ సి. నారాయణరెడ్డిగారు.

తేది 24-4-1978: శ్రీ కలపటపు రామగోపాలరావుగారు రచించిన 1. "అగ్నికణాలు" 2. "పురాణఖిల్లా" (రేడియో నాటికలు) 3. "పవిత్రహృదయాలు."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ముఖ్య అతిథి : శ్రీ మాల కొండయ్య (IAS) గారు గ్రంథాలు ఆవిష్కరించిరి.

గ్రంథప్రశంసలు : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు, డా॥ యం.వి. శాస్త్రిగారు; శ్రీ కోకా రాఘవరావుగారు మరియు శ్రీ శశాంకగారు.

తేది 29-4-1978: శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తిగారు రచించిన "వందేమాతరం."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : డా॥ బెజవాడ గోపాలరెడ్డిగారు.

కావ్య ప్రశంస : డా॥ దాశరథిగారు; డా॥ సి. నారాయణరెడ్డిగారు.

తేది 15-5-1978: శ్రీ ఉత్పల సత్యనారాయణాచార్యులుగారు వ్రాసిన "స్వప్నాల దుప్పటి" కావ్యము.

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు.

కావ్య ప్రశంస : శ్రీ కె. కె. రంగనాథాచార్యులుగారు.

తేది 15-5-1978: శ్రీ మాలకొండయ్యగారు రచించిన "కాలంవెంట కవి."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : ఆం. ప్ర. గవర్నరు శ్రీమతి శారదాముఖర్జీగారు.

కావ్య ప్రశంస : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు, శ్రీ బోయి భీమన్నగారు.

తేది 26-10-1978 : డా॥ నాయని కృష్ణకుమారిగారు రచించిన "అగ్నిపుత్రి" "పరిశోధన"; డా॥ చేకూరి రామారావు, డా॥ సంపత్కుమారగార్లు రచించిన "వచన పద్యం - లక్షణ చర్చ."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : డ్రాII బెజవాడ గోపాలరెడ్డిగారు.

తేది 28-1-1979: డా॥ తూమాటి దొణప్పగారు రచించిన "హరికథా సర్వస్వం."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : శ్రీ పురిపండా అప్పలస్వామిగారు.

గ్రంథప్రశంస : ఆచార్య బి. రామరాజుగారు, డా॥ అంతటి నరసింహంగారు.

తేది 3-3-1979 : డా॥ సి. ఆనందరామం గారు వ్రాసిన "మళ్ళీ వచ్చిన వసంతం."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : డా॥ సి. నారాయణరెడ్డిగారు.

గ్రంథ ప్రశంస : డా॥ నాయని కృష్ణకుమారిగారు.

తేది 5-10-1979: డాక్టర్ సి. నారాయణరెడ్డిగారి తెలుగు కవితలకు డాక్టర్ శ్రీరామశర్మగారు చేసిన హిందీ అనువాదము "దీప్‌కీ నూపర్."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : ప్రొ. జి. రామిరెడ్డిగారు (ఉపాధ్యక్షులు, ఉస్మానియా యూనివర్సిటీ).

ముఖ్య అతిథి : డా॥ భీమసేన్ నిర్మల్‌గారు.

కావ్య ప్రశంస : శ్రీ వేణుగోపాల్‌గారు.

తేది 20-10-1981: కోట కమలాదేవిగారి "ఐదు నవలలు"
ఆవిష్కరణ : శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు (సాంస్కృతిక వ్యవహారాల శాఖా మంత్రి).

తేది 1-2-1982 : శ్రీ పేర్వారం జగన్నాథంగారు రచించిన "సాగర సంగీతం"
ఆవిష్కరణ : డా॥ దాశరథిగారు.

తేది 10-2-1982 : శ్రీ వేదుల సూర్యనారాయణశర్మగారు రచించిన "అంతరార్థ రామాయణము."
ఆవిష్కరణ : శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు (సాంస్కృతిక వ్యవహారాల శాఖమంత్రి).

మార్చి 1982 : డా॥ ఎన్. గోపిగారి "ప్రజాకవి వేమన."
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

తేది 26-7-1982 : శ్రీ అంతటి నరసింహంగారు వ్రాసిన "శంపాలత", చీకట్లో కాంతిరేఖలు".
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరాజావుగారు.
ముఖ్య అతిథి : శ్రీ కోన ప్రభాకరరావుగారు (ఆం. ప్ర. ఆర్థిక శాఖామంత్రి).
ప్రారంభకులు : శ్రీ ఐ. రామకృష్ణంరాజుగారు (సాంస్కృతిక వ్యవహారాల శాఖామంత్రి).
ఆవిష్కరణ : "శంపాలత"ను శ్రీ రామకృష్ణంరాజుగారు.
ఆవిష్కరణ : డా॥ అక్కినేని నాగేశ్వరరావుగారు "చీకట్లో కాంతిరేఖలు."
కృతి ప్రశంసలు : శ్రీ అనంతయ్యగారు, ఆకురాతి నాగేశ్వరరావుగారు, గంగిశెట్టి లక్ష్మీనారాయణగారు, శ్రీ పోరంకి దక్షిణామూర్తిగారు.

తేది 19-11-1982 : శ్రీ నీలా జంగయ్యగారు వ్రాసిన "శారదాంబ పద్యాలు."
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
ఆవిష్కరణ : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు.
ముఖ్య అతిథి : శ్రీ కొణిజేటి రోశయ్యగారు.
గ్రంథపరిచయము : డా॥ తిరుమల శ్రీనివాసాచార్యులుగారు, శ్రీ భట్టిప్రోలు కృష్ణమూర్తిగారు.

తేది 25-11-1982: శ్రీ నీలా జంగయ్య కవిగారు వ్రాసిన "చిద్విలాసం ఆట వెలదులు"
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు.
ముఖ్య అతిథులు : శ్రీ వై. రాజశేఖరరెడ్డి గారు (విద్యాశాఖ మంత్రి).
కృతి ప్రశంస : డా॥ ఏటుకూరి ప్రసాద్‌గారు, శ్రీ టి. గౌరీశంకర్ గారు.

తేది 18-4-1983: డా॥ చేకూరి రామారావుగారు రచించిన "తెలుగులో వెలుగులు"; "చేరా గేయాలు."
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు.
ఆవిష్కరణ : శ్రీ ఆవుల సాంబశివరావు గారు.
కృతి ప్రశంస : ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావు గారు, ఆచార్య అడపా రామకృష్ణరావు గారు, డా॥ కె.కె. రంగనాధాచార్యులు గారు.

తేది 20-4-1983: డాక్టర్ సి. నారాయణరెడ్డి గారి కవితలకు డా॥ యస్. యస్. ప్రభాకరరావు గారు చేసిన ఆంగ్లానువాద గ్రంథం.
అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
ఆవిష్కరణ : శ్రీ పి. ఆనంద గజపతిరాజు గారు (విద్యాశాఖామాత్యులు).
గ్రంథ ప్రశంస : ఆచార్య సత్యనారాయణ సింగ్ గారు, ఆచార్య అడపా రామకృష్ణరావు గారు.

తేది 2-9-1983 : శ్రీ జూనియర్ సముద్రాల గారి "కృష్ణదాసి" (తిరుప్పావై అనువాదము).

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు.

ఆవిష్కరణ : డా॥ దాశరథి గారు.

కృతి ప్రశంస : డా॥ జి.వి. సుబ్రహ్మణ్యం గారు, డా॥ అరిపిరాల విశ్వంగారు.

తేది 31-12-1983: శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తిగారు రచించిన "తెలుగు ఒక వెలుగు - జాతి ఒక జ్యోతి".

అధ్యక్షులు : డా॥ దాశరథి గారు.

ఆవిష్కరణ : శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు.

ముఖ్య అతిథి : డా॥ సి. నారాయణరెడ్డి గారు.

గ్రంథ ప్రశంస : డా॥ అక్కిరాజు రమాపతిరావు గారు.

తేది 28-1-1984: అద్దంకి తిరుమల వెంకట కృష్ణమాచార్యులుగారు రచించిన "తిరుమల తెరువులు"

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : ఆచార్య దివాకర్ల వేంకటావధానిగారు.

గ్రంథ పరిచయం: డా॥ జి.వి. సుబ్రహ్మణ్యంగారు, డా॥ ఇరివెంటి కృష్ణమూర్తిగారు.

తేది 23-3-1984: కీ.శే. మాడపాటి హనుమంతరావుగారి "మల్లికా గుచ్ఛము" పరిషత్తు ప్రచురణ.

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : శ్రీ రావి నారాయణరెడ్డిగారు.

తేది 3-6-1984 : డా॥ తంగిరాల వేంకట సుబ్బారావుగారు రచించిన "తెలుగు వీరగాథ కవిత్వము."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ముఖ్య అతిథి : శ్రీ గుంటూరు శేషేంద్రశర్మగారు.

తేది 26-11-1984: శ్రీ కపిలవాయి లింగమూర్తిగారు రచించిన "దుర్గా భర్గ శతకములు."

అధ్యక్షులు : డా॥ దివాకర్ల వేంకటావధానిగారు.

ఆవిష్కరణ : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

గ్రంథ పరిచయం: డా॥ పుల్లెల శ్రీరామచంద్రుడుగారు, డా॥ వి.వి. ఎల్. నరసింహారావుగారు, శ్రీ పెద్దపాటి నాగేశ్వరరావుగారు.

తేది 2-12-1984: శ్రీమతి పుట్టపర్తి నాగపద్మినిగారి "సాహితీ మంజూష."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

గ్రంథ పరిచయం: డా॥ కె.కె. రంగనాథాచార్యులుగారు.

తేది 4-10-1985: డా॥ శలాక రఘునాథ శర్మగారు రచించిన సంస్కృత మహాభారతానికి తెలుగులో వ్యాఖ్యాన గ్రంథం.

ఆవిష్కరణ : న్యాయమూర్తి శ్రీ పి. కోదండరామయ్యగారు.

తేది 4-11-1985: డాక్టర్ కొలకలూరి ఇనాక్ గారి కథా సంకలనము "ఊరబావి".

గ్రంథావిష్కరణ: డా॥ సి. నారాయణరెడ్డిగారు.

తేది 31-1-1987: శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవిగారి నవలికల సంకలనం "రాజహంసలు".

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : డాక్టరు సి. నారాయణరెడ్డిగారు.

గ్రంథపరిచయం : డా॥ జి. వి. సుబ్రహ్మణ్యంగారు.

తేది 29-3-1987; శ్రీ నీలా జంగయ్య కవిగారు రచించిన "తెలుగులో తత్త్వకవులు."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
ఆవిష్కరణ : డా॥ వి. వి. ఎల్. నరసింహారావుగారు.
గ్రంథపరిచయం : డా॥ జయధీర్ తిరుమలరావుగారు.

తేది 9-10-1987: శ్రీ ఆర్. శ్రీహరిగారు సంకలనం చేసిన "నల్లగొండ జిల్లా మాండలిక పదకోశం."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.
ఆవిష్కరణ : డా॥ బి. రామరాజుగారు.
గ్రంథప్రశంసలు : ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యంగారు
ఆచార్య యం. కులశేఖరరావుగారు
శ్రీ కె. వేంకట శివయ్య ఐ. ఎ. యస్. గారు.

తేది 8-2-1988 : ఆచార్య పేర్వారం జగన్నాథంగారి సంపాదకత్వంలో సంకలనం సాహిత్య వ్యాస సంపుటి "అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు."

అధ్యక్షులు : దేవులపల్లి రామానుజరావుగారు.
ముఖ్య అతిథి
గ్రంథావిష్కరణ: } శ్రీ స్వామి రంగనాథానందగారు.
గ్రంథ ప్రాశస్త్యం : ఎం. శివరామకృష్ణగారు.
డా॥ జి. వి. సుబ్రహ్మణ్యంగారు.
శుభాకాంక్షలు : శ్రీ కాళోజినారాయణరావుగారు.
శ్రీ గుంటూరు శేషేంద్రశర్మగారు.
శ్రీ పొత్తూరి వేంకటేశ్వరరావుగారు.

తేది 25-3-1988: డా॥ సి. ఆనందరామం రచించిన "సమాజం సాహిత్యాలు"

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : డా. సి. నారాయణరెడ్డిగారు.

అంకితం : డా॥ నాయని కృష్ణకుమారిగారికి.

గ్రంథపరిచయం : శ్రీ ఎన్. రామలింగేశ్వరుడుగారు.

తేది 23-3-1988 : డా॥ అనుమాండ్ల భూమయ్యగారు రచించిన "వ్యాసభారతి."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : నాయని కృష్ణకుమారిగారు.

అంకితం : ఆచార్య పేర్వారం జగన్నాధంగారికి.

గ్రంథపరిచయం : డాక్టర్ ఎల్లూరి శివారెడ్డిగారు, డా॥ పి. సుమతీ నరేంద్రగారు, ఆచార్య తిరుమలగారు, డా॥ పోరంకి దక్షిణామూర్తిగారు.

తేది 27-11-1988: కవిరత్న నీలా జంగయ్యగారు రచించిన "స్వర్ణ కమలం."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : ఆచార్య యం. కులశేఖరరావుగారు.

కృతి స్వీకరణ : శ్రీ పురం విశ్వనాథంగారు.

వక్తలు : డా॥ అక్కిరాజు రమాపతిరావుగారు, డా॥ ఇరివెంటి కృష్ణమూర్తిగారు.

తేది 30-11-1988: డాక్టర్ యం. లావణ్య సరస్వతిగారి "రాయప్రోలు సుబ్బారావుగారి రచనల పరిశీలన - తత్త్వ వివేచన".

అధ్యక్షులు
ఆవిష్కరణ } : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

గ్రంథపరిచయం : ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావుగారు, ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యంగారు.

తేది 3-3-1989 : డా॥ కే. రాజన్న శాస్త్రిగారి సిద్ధాంత గ్రంథం, "ధ్వని-మనుచరిత్రము".

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : డా॥ సి. నారాయణరెడ్డిగారు.

గ్రంథపరిచయం : ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడుగారు, ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యంగారు, శ్రీ ఉత్పల సత్యనారాయణాచార్యులుగారు.

తేది 13-3-1989: డా॥ కె. ఎ. సింగరాచార్యులుగారి సిద్ధాంతగ్రంథం "ఆంధ్ర మహాభారతములో కృత్‌తద్ధిత ప్రయోగ పరిశీలనము."

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ, గ్రంథపరిచయం : డా॥ చేకూరి రామారావుగారు.

తేది 3-5-1989 : ఆవిష్కరణ సభ ఏర్పాటు చేయబడినది.

గ్రంథం : "శ్రీమద్ వాసుదేవ రామాయణము".

అధ్యక్షులు : డా॥ దేవులపల్లి రామానుజరావుగారు.

గ్రంథావిష్కరణ: జస్టిస్ శ్రీ పి. కోదండరామయ్యగారు.

గ్రంథకర్త : శ్రీ పశర్లపాటి వాసుదేవశాస్త్రిగారు.

గ్రంథప్రశంసలు : ఆచార్య జి. వి. సుబ్రహ్మణంగారు, శ్రీ తిరుమల శ్రీనివాసాచార్యులు గారు, శ్రీ ఉత్పల సత్యనారాయణాచార్యులు గారు, శ్రీ వడలి మందేశ్వరరావు గారు.

తేది7-12-1989 : డా॥ ఎల్లూరి శివారెడ్డిగారి సిద్ధాంత గ్రంథం "మహాభారతము - తిక్కన రసపోషణ",

అధ్యక్షులు : డా॥ దేవులపల్లి రామానుజరావుగారు.

ముఖ్యఅతిథి } : డా॥ సి. నారాయణరెడ్డి గారు.
ఆవిష్కరణ }

గ్రంథప్రశంసలు : ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యగారు, ఆచార్య యం. కులశేఖరరావుగారు, ఆచార్య యస్. వి. రామారావుగారు, ఆచార్య వేటూరి ఆనందమూర్తి గారు, శ్రీ ఉత్పల సత్యనారాయణాచార్యులు గారు.

తేది 27-2-1990 : డా॥ బి. సుశీలగారి "ములుగు పాపయారాధ్యులు గారి దేవి భాగవతము" సిద్ధాంత గ్రంథం ఆవిష్కరణ.

అధ్యక్షులు : డా॥ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : ఆచార్య యం. కులశేఖరరావు గారు.

గ్రంథ సమీక్ష : ఆచార్య ఆర్. శ్రీహరిగారు.

తేది 7-4-1990 : డా॥ ఆర్. శ్రీహరిగారు రచించిన "మాతృగీతం"

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు గారు.

అంకితం : శ్రీ మాటేటి రామప్పగారికి.

గ్రంథప్రశంసలు : ఆచార్య ఎమ్. గోపాలరెడ్డిగారు, డాక్టర్ కె. కమల గారు, ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావుగారు, ఆచార్య కోవెల సుప్రసన్నాచార్యులుగారు.

తేది 21-5-1990 : ఆచార్య భీంసేన్ నిర్మల్ గారు అనువదించిన "ఘాట్ కే దేవతా" (శ్రీ దాశరథి రంగాచార్యులు గారి "చిల్లర దేవుళ్ళు" నవలకు హిందీ అనువాదం)

అధ్యక్షులు : శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు.

ముఖ్యఅతిథి : శ్రీ గోపాల్‌రావు ఎక్బోటేగారు.

ఆవిష్కరణ : ఆచార్య సి. నారాయణరెడ్డిగారు.

గ్రంథప్రశంసలు: ఆచార్య రాధేశ్యాం శర్మగారు, డా॥ సి. హెచ్. రాములు గారు.

తేది 26-6-1990: కీ. శే. కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు రచించిన "మహాభారతం" (ఆది సభాపర్వాల వచనానువాదం)

అధ్యక్షులు : డా॥ దేవులపల్లి రామానుజరావుగారు.

ముఖ్య అతిథి : శ్రీ సమరసింహారెడ్డి గారు (ఆ. ప్ర. వ్యవసాయ శాఖామాత్యులు)

ఆవిష్కరణ : ఆచార్య సి. నారాయణరెడ్డిగారు.

గ్రంథపరిచయం : ఆచార్య ఎస్. లక్ష్మణమూర్తిగారు.

తేది 16-10-1990: డా॥ కె. యాదగిరిగారు రచించిన "రాయప్రోలు సౌందర్య దర్శనం."

అధ్యక్షులు : డా॥ దేవులపల్లి రామానుజరావుగారు.

ఆవిష్కరణ : ఆచార్య సి. నారాయణరెడ్డిగారు.

గ్రంథపరిచయం : ఆచార్య యస్. వి. రామారావుగారు. డా॥ ఎల్లూరి శివారెడ్డిగారు.

శుభాకాంక్షలు : ఆచార్య కోవెల సుప్రసన్నాచార్యులుగారు, ఆచార్య పేర్వారం జగన్నాథంగారు, డా॥ అనుమాండ్ల భూమయ్యగారు.

తేది 10-12-1990: శ్రీ ఏనుగొండ కృష్ణమాచార్యులుగారు రచించిన "నైజాం రాష్ట్ర చరిత్ర - సమీక్ష."

అధ్యక్షులు : డా॥ దేవులపల్లి రామానుజరావుగారు.

ముఖ్యఅతిథి
గ్రంథావిష్కరణ } : శ్రీ చేగొండి హరిరామజోగయ్యగారు (ఆం. సమాచార సంబంధాల శాఖామాత్యులు).

గ్రంథస్వీకృతి : శ్రీ కె. వీరారెడ్డి (M.L.A) గారు.

గ్రంథప్రశంసలు : ఆచార్య సరోజినీ రేగానిగారు, శ్రీ వెంకట రామారావుగారు.

తేది 11-1-1991: డా॥ తెన్నేటి నాగరంజనిగారు రచించిన "రామదాసు కీర్తనలు-స్వరలయ విన్యాసం-సాహిత్య రసపోషణ."

అధ్యక్షులు : డా॥ దేవులపల్లి రామానుజరావుగారు.

ముఖ్యఅతిథి / గ్రంథావిష్కరణ : ఆచార్య సి. నారాయణరెడ్డిగారు.

తేది 22-1-1991: శ్రీమతి మారంరాజు ఉదయగారు రచించిన "మాడపాటి హనుమంతరావు గారి జీవితము - రచనలు."

అధ్యక్షులు : డా॥ దేవులపల్లి రామానుజరావుగారు.

ముఖ్య అతిథి / గ్రంథావిష్కరణ : ఆచార్య సి. నారాయణరెడ్డిగారు.

శుభాశీస్సులు : శ్రీ వందేమాతరం రామచంద్రరావుగారు.

తేది22-11-1991: వై. పి. రాజు గారు రచించిన "బుర్రకథలు - సామాజిక స్పృహ".

అధ్యక్షులు : డా॥ దేవులపల్లి రామానుజరావు గారు.

ముఖ్యఅతిథి / గ్రంథావిష్కరణ ఆచార్య సి. నారాయణరెడ్డి గారు.

గ్రంథపరిచయం : డా॥ కసిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు.

తేది24-12-1991: శ్రీ వేపుగంటి నరసింహాచార్యులు గారు రచించిన "భావతరంగిణి."

అధ్యక్షులు : డా॥ దేవులపల్లి రామానుజరావు గారు.

ముఖ్యఅతిథి / గ్రంథావిష్కరణ ఆచార్య సి. నారాయణరెడ్డి గారు.

గ్రంథపరిచయం : డా॥ తిరుమల శ్రీనివాసాచార్యులు గారు.

సారస్వత వేదిక

ప్రారంభ సమావేశం

3-10-1973 ఆదివారం సాహితీ సాంస్కృతిక సంస్థ ఆంధ్ర సారస్వత పరిషత్తు చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమైంది. రచయితలకు, విమర్శకులకు, సాహిత్యాభిమానులకు వేదికగా సారస్వత వేదిక ప్రారంభమైన రోజు అది. 'ఆంధ్రపత్రిక' సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణ గారు ఆ వేదికను ప్రారంభించారు. రచయితలు, విమర్శకులు, విశ్వవిద్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధ్యక్షులు ఆ ప్రారంభోత్సవ సభకు వచ్చారు.

సారస్వత పరిషత్తు కార్యవాహక ఉపాధ్యక్షులు శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు ఆ సభకు అధ్యక్షత వహిస్తూ ఆహూతులకు స్వాగతం పలికారు. 1943 లో ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపించిన నాటి పరిస్థితులను సమీక్షిస్తూ ఎన్నో అననుకూల పరిస్థితులలో ఆ రోజుల్లో పరిషత్తు చేసిన తెలుగు భాషా సేవను, తెలుగు భాషా ప్రచారాన్ని గురించి వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి, ఆంధ్రులందరు ఏకమైన ప్రస్తుత పరిస్థితులలో పరిషత్తు ప్రారంభించిన కార్యక్రమాలను ప్రభుత్వమే బహుముఖంగా కొనసాగిస్తున్నందున పరిషత్తు కార్యక్రమాలలో క్రొత్త మార్పులు చేపట్టవలసిన అవసరం కలిగిందని, నవ్యత కోసం చేసే ప్రయత్నంలో భాగమే సారస్వత వేదిక స్థాపన అని వారన్నారు. నేడు ఎన్నో రచయితల సంఘాలున్నా అనేక కారణాల వల్ల భాగ్యనగరంలోని కవులు, రచయితలు, విమర్శకులు ఒకచోట చేరి సౌమనస్యంతో చర్చించుకొనే అవకాశం లేకుండా

వుందని, ఈ కృషిని సాగించాలన్న లక్ష్యంతోనే సారస్వత వేదికను ప్రారంభిస్తున్నామని రామానుజరావు గారన్నారు. ముఖ్యంగా వర్ధమాన రచయితలు ఈ వేదికను వుపయోగించుకోవాలని, పెద్దలు దీన్ని ఆశీర్వదించి వేదిక పురోభివృద్ధికి తగిన సూచనలను చేయాలని కూడా వారు కోరారు.

సారస్వత వేదిక సమావేశకర్త కె. కె. రంగనాథాచార్యులు సారస్వత వేదిక లక్ష్యాలను, కార్యక్రమాలను వివరిస్తూ, ఆర్భాటంతో కాక, అల్పారంభమే పురోభివృద్ధికి మూలమని, పరిమిత సభ్యులతో ప్రారంభమవుతున్న సారస్వత వేదిక క్రమక్రమంగా ఒక సమగ్ర రూపాన్ని పొందాలని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కాలంలో నచ్చిన వారిని ఆకాశానికి ఎత్తడం, గిట్టనివారిది సాహిత్యమే కాదనే విపరీత ధోరణులు ప్రబలుతున్నాయి. అట్లాకాక దృక్పథం ఏదైనా ఆయా రచయితలు చేస్తున్న సాహితీ సృష్టిలోని సాహిత్య గుణాన్ని మాత్రం సహృదయతతో విమర్శించి వారిని ప్రోత్సహించ వలసిన అవసరం ఈనాడు అధికంగా వున్నది. ఇట్లాంటి ప్రోత్సాహాన్ని అందించడమే సారస్వత వేదిక ప్రధాన లక్ష్యమని చెప్తూ, యువ రచయితలకు ప్రధానంగా ఈ వేదిక స్థానమిస్తుందని రంగనాధాచార్యులు పేర్కొన్నారు.

సారస్వత వేదికను ప్రారంభిస్తూ శ్రీ శివలెంక రాధాకృష్ణగారు ఇలా అన్నారు :

"సాహిత్యం గూర్చి చెప్పడానికి నేను తగినవాణ్ని కాదు. ఈ రోజుల్లో పత్రికలు నడపడం ఎంతో ఇబ్బందిగా వుంది. మన దేశంలో నవలా రచయితలకు, అందులో సినిమా రచయితలకు మాత్రమే బాగా డబ్బు ముడుతుంది. తక్కిన ప్రక్రియలలో రచనలు చేసేవారి ఆర్థిక పరిస్థితులు అంత సంతృప్తిగా లేవు. పాశ్చాత్య దేశాలలో కేవలం

రచనా వ్యాసంగంతోనే జీవించే వారున్నారు. వాళ్ళతో పోలిస్తే మన రచయితలకు తగినంత ప్రోత్సాహంలేదు. ఈ స్థితిలో సారస్వత పరిషత్తు గతంలో ఎంతో కృషి చేసింది. ఇకముందు ఈ సారస్వత వేదిక గూడా రచయితలను ప్రోత్సహించే విధంగా కృషి చేయవలసి యుంటుంది."

సమావేశానికి వచ్చిన పెద్దలు. యువరచయితలు సారస్వత వేదిక నిర్వహణను గూర్చి, కార్యక్రమాల తీరుతెన్నులను గురించి తమ అభిప్రాయాల్ని వెలిబుచ్చారు. ప్రఖ్యాత సంస్కృత విద్వాంసులు శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి ప్రసంగిస్తూ, సాహితీ సంఘాల సంస్థల నిర్వహణలో శ్రీ రామానుజరావుగారి దీక్షను ప్రశంసించారు. ఈ వేదికపైన వినిపించిన రచనలను ఒక ఉపసంఘం పరిశీలించి ఉత్తమమైన వాటిని మద్రాసులోని సంస్కృత సాహిత్య అకాడమీ వారిలాగా ఆరునెల్లకోసారి గ్రంథరూపంలో వెలువరించాలని కోరారు.

డా॥ నాయని కృష్ణకుమారి జానపద సాహిత్య పరిషత్తు నిర్వహణతో తాము గడించిన అనుభవాలను పేర్కొని యువతీయువకుల రచనలను వినడం విమర్శించడంతోపాటు ప్రతి కార్యక్రమంలోనూ లబ్ధప్రతిష్ఠులైన ఒకరిచేత ఉపన్యాసం ఇప్పించడం బాటుంటుందని సూచించారు. డా॥ G.V. సుబ్రహ్మణ్యంగారు సారస్వత వేదిక, సారస్వత పరిషత్తుకు గల విద్యాసంస్థల గ్రంథాలయ పరిశోధనాలయాల కృషిని క్రోడీకరించి సమకాలీన సాహిత్యానికి తోడ్పడాలని కొరారు. Committment అనగానే పరిధి సంకుచితమవుతుందని, సృజనాత్మక రచనలను చదివించడం, గోష్ఠులను నిర్వహించడం ద్వారా సమన్వయ విధానాన్ని చేపట్టాలని, ఈ పద్ధతిలో సమకాలీన సాహిత్యానికి ఈ వేదిక సామూహికంగాకాని. వైయక్తికంగాకాని

ఒక ప్రణాళికను యివ్వగలుగుతుందేమో ఆలోచించాలని వారు అన్నారు. డా॥ కొత్తపల్లి వీరభద్రరావుగారు ఈ విధంగా అన్నారు:

"విమర్శలో సహృదయత వుండటం వాంఛనీయం. అది భార తీయుల విశిష్టత. కేవలం తెలుగులో మాత్రమే కాక ఇతర భాషా సాహిత్యాల గురించి కూడా కృషిచేస్తూ సారస్వత వేదిక పరిధిని విపులతరం చేయాలి. యువలోకం సజీవమైన విత్తనం వలె సహజం గానే మొలకెత్తి వృద్ధిచెందుతుంది. గతంలో అటు తమిళదేశంలోనూ, ఇటు ఆంధ్రదేశంలోనూ విద్వత్ సభలు వుండేవి. వాటిలాగే సార స్వత వేదిక ఒక రచనను ప్రశంసిస్తే అది ఒక ప్రామాణిక రచన అయి వుండాలన్న పద్ధతిలో దీని కృషి సాగాలి. సంకుచితత్వం లేక పోవడమే ఇందులో చేరడానికి అర్హత కావాలి."

డా॥ ఎం. రాధాకృష్ణశర్మగారు మాట్లాడుతూ నేటి బీజం ఒక మహా వృక్షం అవుతుందనటానికి సందేహం లేదని, నేటి సాహిత్యం సమకాలీన జీవితంతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నాన్ని వివిధ వైజ్ఞానిక విషయాల్ని కూడా ప్రతిబింబిస్తున్నదని పేర్కొన్నారు.

ఇయన్ ఫ్లెమింగ్ రచించిన జేమ్సుబాండ్ పద్ధతి నవలల్లో సహితం గ్రహించ దగిన ఎన్నో సాంకేతికాంశాలున్నాయని, అట్లాగే వివిధ రచనల్లో కనిపించే చారిత్రకాంశాలను చారిత్రక పరిశోధనలతో సమన్వయించి ఆధునిక విమర్శ వృద్ధి చెందవలసి యున్నదనికూడా రాధాకృష్ణశర్మగారు అన్నారు. డా॥ అమరేశం రాజేశ్వరశర్మగారు ఈనాటి సాహిత్య రంగంలో రచనా వైపుల్యానికి సంతోషిస్తూనే వ్యాప్తితోపాటు లోతు తగ్గకుండా వుండేటట్టు రచనలు రావలసిన అవసరం వుందని రచయితల్లో ఇటువంటి మానసిక ప్రవృత్తిని

సారస్వత వేదిక పెంపొందించాలని కోరారు. శ్రీరామానుజరావుగారి హస్తవాసి మంచిదని, సారస్వత పరిషత్తు ప్రారంభదినాలలో తెలంగాణ జిల్లాలో రేకెత్తిన చైతన్యాన్ని ఈ వేదిక మళ్ళీ రగుల్కొలుపుతుందని రాజేశ్వరశర్మ గారు ఆశించారు. శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తిగారు నేటి యువ రచయితల్లో అధ్యయనంపట్ల, జ్ఞానార్జనపట్ల ఆసక్తి లేకపోవడం పట్ల విచారం వెలిబుచ్చారు. ఈ విధమైన ఆసక్తిని పెంపొందించడానికి పుస్తక సమీక్షకూడ కార్యక్రమంలో వుండాలని వారు సూచించారు. కాలానికి అవసరానికి తగినట్లుగా ఎదగటం పరిషత్తుకు గల సజీవ లక్షణమని, అదే విధంగా ఈ వేదిక కూడ పురోభివృద్ధి సాధిస్తుందని కృష్ణమూర్తిగారు ఆశించారు. యువ రచయిత శ్రీ ఎన్. గోపి మాట్లాడుతూ వేదిక కార్యక్రమాలలో సమకాలీనతకు ప్రాధాన్యం వుండాలని, ఏ దృక్పథానికి చెందినవారివైనా వారి రచనలను ప్రోత్సహించడం హర్షణీయమని అన్నారు. రచయిత్రి విద్యేశ్వరి విమర్శనలను తట్టుకొని నిలబడ కలిగే ధైర్యాన్ని స్థైర్యాన్ని యువ రచయితలకు ఈ వేదిక తల్పించాలని కోరారు. సుమతి జ్యోతిర్మయి మొదలైనవారుగూడ ఈ సమావేశంలో మాట్లాడారు. సారస్వత వేదిక సహాయ సమావేశకర్తకర్త నీలా జంగయ్య సంస్థ పురోభివృద్ధికిగాను పెద్దల ప్రోత్సాహాన్ని కోరుతూ, నవ సమాజ సృష్టి జరగటానికి ఈ వేదిక కృషిచేస్తుందని చెప్తూ వందన సమర్పణ చేశారు.

అక్టోబరు 1977 నుండి సెప్టెంబరు 1978 వరకు జరిగిన సారస్వత వేదిక సమావేశాల నివేదిక

మా మాట

"పందొమ్మిది వందల నలభై మూడులో స్థాపించబడిన ఆంధ్ర సారస్వత పరిషత్తు ఎన్నో అననుకూల పరిస్థితులలో ఆనాడు తెలుగు భాషా సేవను, తెలుగు భాషా ప్రచారాన్ని చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి, ఆంధ్రులందరు ఏకమైన ప్రస్తుత పరిస్థితులలో పరిషత్తు ప్రారంభించిన కార్యక్రమాలను ప్రభుత్వమే బహుముఖంగా కొనసాగిస్తున్నందున పరిషత్తు కార్యక్రమాలలో కొత్త మార్పులు చేపట్టవలసిన అవసరం కలిగింది. నవ్యతకోసం చేసే ప్రయత్నంలో భాగమే సారస్వత వేదిక స్థాపన. నేడు ఎన్నో రచయితల సంఘాలున్నా అనేక కారణాలవల్ల భాగ్యనగరంలోని కవులు, రచయితలు, విమర్శకులు ఒకచోట చేరి సౌమనస్యంతో చర్చించుకొనే అవకాశం లేకుండా ఉన్నది. ఈ కృషిని సాగించాలన్న లక్ష్యంతోనే 'సారస్వత వేదిక'ను ప్రారంభించాము" - 3-10-1976 నాడు సారస్వత వేదిక ప్రారంభోత్సవ సందర్భంగా వేదిక లక్ష్యాలను వివరిస్తూ శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు చెప్పిన మాటలివి.

పై లక్ష్యాలతోనే సారస్వతవేదిక గత రెండు సంవత్సరాలుగా కృషి సాగిస్తున్నది. ప్రతి నెలా మొదటి ఆదివారం ఉదయం పది గంటలకు వేదిక సమావేశాలు జరుగుతుంటాయి. సమావేశం రెండు భాగాలుగా జరుగుతుంది. మొదటి భాగంలో ఏదో ఒక సాహిత్యాంశంపై చర్చ జరుగుతుంది. ముఖ్యవక్త ఒకరు చర్చను

ప్రారంభించగా తక్కినవారు చర్చలో పాల్గొంటారు. రెండవ భాగంలో వేదిక సభ్యులు, యువ రచయితలు స్వీయరచనా పఠనం చేస్తారు. నగరంలోని పండితులు, యువ రచయితలు, సాహిత్యాభిమానులు, సాహిత్య విద్యార్థులు వేదిక సమావేశాలలో ఉత్సాహంతో పాల్గొం టున్నారు.

మొదటి సంవత్సరం జరిగిన పన్నెండు సమావేశాలలో పన్నెండుగురు విద్వాంసులూ, రచయితలు వివిధ సాహిత్యాంశాలపై మాట్లాడారు. గత సంవత్సరం ఆధునిక తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియలకు సంబంధించిన గ్రంథాలపైన చర్చలు జరిగాయి. ఒక ప్రత్యేక సమావేశంలో రష్యన్ - తెలుగు విద్వాంసుడు శ్రీ నికితావి గురోవ్ ప్రసంగించారు. ఆ చర్చల సమావేశాల వివరాలను ఈ నివేదికలో చూడవచ్చు.

ఇంతవరకు జరిగిన సారస్వత వేదిక కార్యక్రమాలు

1. 1976-77 వివిధ సాహిత్య విషయాల పైన ప్రసంగాలు. - నివేదిక రూపంలో వచ్చింది.
2. 1977-78 ఆధునిక సాహిత్యంలో వివిధ ప్రక్రియలకు సంబంధించిన ప్రాతినిధ్య రచనలపైన చర్చ. - నివేదిక రూపంలో వచ్చింది.
3. 1978-79 1900-1947 మధ్య ఆధునిక సాహిత్య ప్రక్రియ వికాసం పేర 'తెలుగు సాహిత్య వికాసం' పేరిట గ్రంథం వెలువడింది.
4. 1979-80 ప్రాచీన తెలుగు సాహిత్యాన్ని చారిత్రక, సామాజిక, రాజకీయ నేపథ్యంలో నుండి విశ్లేషించే ప్రయత్నం జరిగింది. - "తెలుగు సాహిత్యంలో

మరో చూపు" అనే పేరిట వ్యాస సంకలనం వెలు వడింది.

5. 1980-81 ఆధునిక తెలుగు సాహిత్యంలోని వివిధ వాదాలను, ధోరణులను చర్చించటం జరిగింది. - "ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు" అనే పేరిట పుస్తకరూపంలో వెలువడింది.

6. 1981-82 ప్రాచీన సాహిత్య కాలంలో సమాజానికి దగ్గరగా ఉండి సమానత్వాన్ని బోధించి, సాహిత్య చరిత్ర కెక్కని భక్త, తత్త్వ కవులను గురించిన ప్రసంగాలు. - "తెలుగులో తొలి సమాజ కవులు" అనే పేరిట గ్రంథరూపంలో వెలువడింది.

7. 1982-83 "నూరేళ్ళ తెలుగునాడు" (1857-1956) అన్న శీర్షికకింద ఆంధ్రదేశంలో జరిగిన వివిధ ఉద్యమాలమీద ప్రసంగాలు జరిగాయి. అదే పేరిట పుస్తకం వెలువడింది.

8. 1983-84 జానపద సాహిత్యానికి సంబంధించిన ప్రసంగ కార్యక్రమాలు జరిగాయి. "తెలుగు జనసాహితి" పేరిట ప్రసంగ వ్యాసాల సంకలనం వెలువడింది.

9. 1984-85 తెలుగు సాహిత్య విమర్శకు సంబంధించిన పన్నెండు ప్రసంగాలను ఏర్పాటు చేయటం జరిగింది.

10. 1985-86 తెలుగు నవలకు సంబంధించిన పన్నెండు ప్రసంగ కార్యక్రమాలు జరిగాయి. ప్రసంగ వ్యాసాల సంకలనం వెలువడింది.

'సారస్వత వేదిక'

1982-83 సంవత్సర కార్యక్రమ వివరాలు

తేది:	విషయం:	ముఖ్య వక్త:
3-10-1982	సంస్కారణోద్యమాలు	ప్రొఫెసర్ ఆర్.వి.ఆర్. చంద్రశేఖరావు
7-11-1982	వైజ్ఞానిక, పారిశ్రామికోద్యమాలు	శ్రీ ఎన్. పురుషోత్తమరావు
5-12-1982	భాషోద్యమాలు	ప్రొఫెసర్ చేకూరి రామారావు
2-1-1983	రాజకీయోద్యమాలు	శ్రీ చుండి జగన్నాధం
6-2-1983	తిరుగుబాబు ఉద్యమాలు	డాక్టర్ ఏటుకూరి ప్రసాద్
6-3-1983	చరిత్ర పరిశోధనోద్యమం	డా॥ రాధాకృష్ణశర్మ
3-4-1983	పరిశోధనోద్యమాలు	డా॥ కేశవరపు రామకోటి శాస్త్రి
1-5-1983	గ్రంథాలయ, గ్రంథ ప్రచురణోద్యమాలు	డాక్టర్ ముదిగొండ శివ ప్రసాద్
5-6-1983	సాహిత్యోదమాలు	శ్రీ పోతుకూచి సాంబశివ రావు
3-7-1983	జాతీయోద్యమం	శ్రీమతి వాసా ప్రభావతి
7-8-1983	పత్రికలు	డా॥ కె. సుధ
-9-1983	కళా, సాంస్కృతికోద్యమాలు	డా॥ కె.కె. రంగనాధాచార్యులు

సారస్వత వేదిక
1983-84 సంవత్సర కార్యక్రమ వివరాలు

తేది	విషయం	ముఖ్యవక్త
2-10-1983	ఆదిమకళగా కవిత్వం	శ్రీ ఎ.బి.కె. ప్రసాద్
6-11-1983	జానపద సాహిత్యంలో భౌతిక జీవనం	డా॥ కేతు విశ్వనాథరెడ్డి
4-12-1983	జానపద సాహిత్యంలో చరిత్ర	ఆచార్య బి. రామరాజు
1-1-1984	జానపద సాహిత్యంలో స్త్రీ	డా॥ నాయని కృష్ణకుమారి
5-2-1984	జానపద సాహిత్యంలో పౌరాణిక గాధలు	డా॥ రావి ప్రేమలత
4-3-1984	జానపద గేయాలలో కవిత్వం	డా॥ ఎన్. గంగప్ప
1-4-1984	జానపద సాహిత్యంలో విశ్వాసాలు	డా॥ నాయని కోటేశ్వరి
6-5-1984	జానపద సాహిత్యంలో శ్రమ జీవనం	శ్రీ జె. తిరుమలరావు
3-6-1984	లిఖిత జానపద సాహిత్యం	డా. ఆర్.వి.ఎస్. సుందరం
1-7-1984	సామెతలు, పొడుపు కథలు- సమాజం	డా॥ వి.వి.ఎల్. నరసింహారావు
5-8-1984	ప్రచార సాధనాలుగా జానపద కళారూపాలు	శ్రీ ఎల్లోరా
2-9-1983	ఆధునిక యుగంలో జానపద సాహిత్యం	డా॥ దేవరాజు మహారాజు

సారస్వత వేదిక

1984-85 సంవత్సర కార్యక్రమ వివరాలు

తేది	విషయం	ముఖ్యవక్త
7-10-1984	సాహిత్య విమర్శ - ప్రమాణాలు, ప్రయోజనాలు	డా॥ కొత్తపల్లి వీరభద్రరావు
4-11-1948	తెలుగు సాహిత్య విమర్శ - సాహిత్య వికాసం	శ్రీ గుంటూరు శేషేంద్ర శర్మ
2-12-1984	విమర్శ సిద్ధాంతాలు - ప్రయోగాత్మక విమర్శ	శ్రీ టి. ఎల్. కాంతారావు
6-1-1985	సాహిత్యవిమర్శలో విశ్వజనీనత	డా. జె. వి. రాఘవేంద్ర రావు
3-2-1985	ఆలంకారికవిమర్శ - ఆధునిక సాహిత్యం	శ్రీ గంగిశెట్టి లక్ష్మీనారాయణ
3-3-1985	రూపాశ్రితవిమర్శ	శ్రీ రాచమల్లు రామచంద్రారెడ్డి
7-4-1985	తెలుగు విమర్శ - కవిత్వం	శ్రీ ఎన్. సిధారెడ్డి
5-5-1985	తెలుగు విమర్శ-నవల కథానిక	డా॥ కాత్యాయనీ విద్మహే
2-6-1985	తెలుగు విమర్శ - నాటకం	శ్రీ రాజా రామధాస
7-7-1985	పిత్రికలలో సాహిత్య విమర్శ	శ్రీ డి. చంద్రశేఖర్ రెడ్డి
4-8-1985	సమీక్షలలో సాహిత్య విమర్శ	శ్రీ కె. రామమోహనరావు
1-9-1985	విమర్శకుడుగా రచయిత	జ్వాలాముఖి

సారస్వత వేదిక

1985-86 సంవత్సర కార్యక్రమ వివరాలు

తేది	విషయం	ముఖ్యవక్త
6-10-1985	తెలుగులో సామాజిక నవళ్ళ	శ్రీ దాశరథి రంగాచార్య
3-11-1985	తెలుగు నవలలో రాజకీయ చైతన్యం	శ్రీ మహీధర రామమోహన రావు
4-12-1985	తెలుగు నవలలో కాల్పనికత	డా॥ శ్రీమతి పరిమళా సోమేశ్వర్
5-1-1986	తెలుగు నవలలో తాత్త్విక ధోరణులు	శ్రీ పుల్లాభట్ల వెంకటేశ్వర్లు
2-2-1986	తెలుగునవలలో సంప్రదాయ చైతన్యం	డా॥ కె. సుప్రసన్న
2-3-1986	తెలుగు నవలలో గ్రామీణ జీవనం	డా॥ పి. సంజీవమ్మ
6-4-1986	తెలుగు నవలలో వాస్తవికత	డా॥ కేతు విశ్వనాథరెడ్డి
4-5-1986	తెలుగు నవలలో కుటుంబ జీవనం	పెద్దిబొట్ల సుబ్బరామయ్య
1-6-1986	తెలుగునవల-వ్యాపార సంస్కృతి	శ్రీ నిఖిలేశ్వర్
6-7-1986	తెలుగు నవలలో స్త్రీ పురుష సంబంధాలు	ఓల్గా
3-8-1986	తెలుగు నవలలో జనరంజక ధోరణులు	డా॥ ఎన్. కోటేశ్వరి
7-9-1986	తెలుగునవలలోమనో విశ్లేషణ	కుమారి డి. విద్యేశ్వరి

సారస్వత వేదిక

1989-90 సంవత్సర కార్యక్రమం-ప్రధాన చర్చనీయాంశం
తెలుగు సాహిత్యంలో నవ్య సంప్రదాయోద్యమం

(1989 ఏప్రిల్ 8వ తేదీ నుండి 1990 మార్చి 10 వ తేదీ వరకు నెలనెలా రెండవ శనివారంనాడు సారస్వత వేదిక నిర్వహించిన ఉపన్యాస - గోష్ఠి కార్యక్రమాలు)

వేదిక : ఆంధ్ర సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్, హైదరాబాదు-500 001.
సమయం : ఉదయం 10 గంటలకు.

సమావేశం	జరిగిన తేది	చర్చనీయాంశం	పత్ర సమర్పకులు
1.	8-4-1989	సంప్రదాయవాదం-నవ్యసంప్రదాయవాదం,	డా॥ జి.వి. సుబ్రహ్మణ్యం
2.	13-5-1989	భావకవిత్వం మీద తిరుగుబాటు-నవ్య సంప్రదాయోద్యమం,	డా॥ కె. సంపత్కుమారాచార్య
3.	10-6-1989	నవ్య సంప్రదాయ యుగం-జాతీయత	డా॥ ఇరివెంటి కృష్ణమూర్తి
4.	8-7-1989	నవ్య సంప్రదాయోద్యమ నాయకుడు-విశ్వనాథ	శ్రీ వడలి మందేశ్వరరావు
5.	12-8-1989	నవ్య సంప్రదాయోద్యమం-చారిత్రక కావ్యం	డా॥ ముదిగొండ వీరభద్రయ్య

6.	6-9-1989	నవ్య సంప్రదాయ కవిత-కావ్యాలు-ఖండ కావ్యాలు	డా॥ ఎం. లావణ్య సరస్వతి
7.	14-10-1989	నవ్య సంప్రదాయ కవిత-గేయ కావ్యాలు	డా॥ పేర్వారం జగన్నాథం
8.	11-11-1989	నవ్య సంప్రదాయోద్యమం-నవల	డా॥ నాయని కోటేశ్వరి
9.	9-12-1989	నవ్య సంప్రదాయోద్యమం-నాటకం	డా॥ పి.యస్. ఆర్. అప్పారావు
10.	13-1-1990	నవ్య సంప్రదాయ యుగం-సాహిత్య విమర్శ	శ్రీ పి. నాగరాజు
11.	10-1-1990	నవ్య సంప్రదాయ యుగం-కవితా శైలి	డా॥ ఎల్లూరి శివారెడ్డి
12.	10-3-1990	నవ్య సంప్రదాయ యుగం-భాషా ప్రయోగ విశేషాలు	డా॥ రవ్వా శ్రీహరి

సారస్వత వేదిక
1990-91 సంవత్సర కార్యక్రమం
ఆధునిక తెలుగు కావ్యాలు

1990 మే 12 వ తేదీ నుండీ 1991 ఏప్రిల్ 6 వ తేదీ వరకు నెలనెలా రెండవ శనివారంనాడు నిర్వహించిన ఉపన్యాస గోష్ఠి కార్యక్రమాలు :

వేదిక : ఆంధ్ర సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్, హైదరాబాద్.

సమయం : ఉదయం 10 గం॥లకు.

సమావేశం జరిగినతేదీ	చర్చనీయాంశం - పత్ర సమర్పకులు
12-5-90	నాయని సుబ్బారావు : "జన్మభూమి" ఆచార్య నాయని కృష్ణకుమారిగారు
9-6-90	గుఱ్ఱం జాషువా : "గబ్బిలం" ఆచార్య రవ్వా శ్రీహరిగారు
14-7-90	తిలక్ : "అమృతం కురిసిన రాత్రి" డా॥ ఎల్లూరి శివారెడ్డిగారు
11-8-90	కుందుర్తి : "తెలంగాణ" ఆచార్య చేకూరి రామారావుగారు.
8-9-90	విద్వాన్ విశ్వం : "పెన్నేటిపాట" ఆచార్య మద్దూరి సుబ్బారెడ్డిగారు
13-10-90	బోయి భీమన్న : "రాగవైశాఖి" ఆచార్య వేటూరి ఆనందమూర్తిగారు

10-11-90 దాశరథి : "తిమిరంతో సమరం"
ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యంగారు

8-12-90 మాదిరాజు రంగారావు : "మానవీయం"
ఆచార్య పేర్వారం జగన్నాథంగారు

12-1-91 సి. నారాయణరెడ్డి : "విశ్వంభర"
డా॥ ఎన్. గోపిగారు

9-2-91 గుంటూరు శేషేంద్రశర్మ : "ఆధునిక మహాభారతం"
డా॥ ముదిగొండ వీరభద్రయ్యగారు

9-3-91 నగ్నముని : "కొయ్యగుర్రం"
డా॥ కోవెల సంపత్కుమారాచార్యులుగారు

6-4-91 సుప్రసన్న : "శతాంకుర"
ఆచార్య యస్. లక్ష్మణమూర్తిగారు

సారస్వత వేదిక 1991-1992

శీర్షిక :- ఇరవయ్యో శతాబ్ది తెలుగు సాహిత్య విమర్శ

1.	8-6-1991	తెలుగులో సాహిత్య విమర్శ-ప్రస్థానం	ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యగారు
2.	13-7-1991	తెలుగులో గ్రంథపరిష్కార విమర్శ-తీరుతెన్నులు	ఆచార్య ఆర్. శ్రీహరిగారు
3.	10-8-1991	ప్రాచ్య పాశ్చాత్య సాహిత్య సూత్రాలు అనువర్తిత విమర్శ-ప్రయోగాలు	ఆచార్య యస్. వి. రామారావుగారు
4.	14-9-1991	కవిత్వ తత్వవిచారం-తెలుగు విమర్శలో కొత్తమలుపు	ఆచార్య కేతు విశ్వనాథరెడ్డిగారు
5.	12-10-1991	సాహిత్య సౌందర్య దర్శనం-విమర్శ వివేకం	ఆచార్య వేటూరి ఆనందమూర్తిగారు
6.	9-11-1991	సాహిత్య విమర్శ-కాల్పనిక చైతన్యం	ఆచార్య జి. లక్ష్మీనారాయణగారు
7.	14-12-1991	నవ్యసంప్రదాయధోరణులు-కావ్యశిల్పవిమర్శ	శ్రీ పి. నాగరాజుగారు
8.	11-1-1991	సాహిత్య విమర్శ-సమన్వయధోరణులు	డా॥ ఎల్లూరి శివారెడ్డిగారు

9.	8-2-1992	సామాజిక సిద్ధాంతాలు-సాహిత్య విమర్శ	డా॥ ముదిగొండ వీరభద్రయ్యగారు
10.	14-3-1992	ఆధునిక సాహిత్య దృక్పథాలు-సాహిత్య విమర్శ	ఆచార్య కోవెల సుప్రసన్నాచార్యులు
11.	11-4-1992	జానపదవిజ్ఞానం-విమర్శధోరణులు	ఆచార్య నాయని కృష్ణకుమారిగారు
12.	9-5-1992	నేటి సాహిత్య విమర్శ-విలువలు	ఆచార్య చేకూరి రామారావుగారు

ముగింపు

ఆంధ్ర సారస్వత పరిషత్తు తెలుగు భాషాభివృద్ధికోసం ఏర్పడిన సారస్వత సంస్థ. ఆంధ్ర దేశంలోని ప్రసిద్ధ కవి పండితులందరినీ పరిషత్తు ఉచిత రీతిని గౌరవించింది. పరిషత్తులో కావ్యగానం చేయని కవులుగానీ, ఉపన్యసించని పండితులు గానీ లేరంటే అతిశయోక్తి కాదు. ఎంతోమంది యువకవి పండితులకు ప్రోత్సాహాన్ని ఇచ్చింది.

సారస్వత సభల నిర్వహణ, గ్రంథ ముద్రణ, పరీక్షల నిర్వహణ, ప్రాచ్యకళాశాలా నిర్వహణ మొదలైన కార్యక్రమాల ద్వారా తెలుగు భాషాభివృద్ధికి పరిషత్తు ఎంతో కృషి చేసింది.

1973లో పరిషత్తు రజతోత్సవ సభలు జరిగినవి. 1983 లో నాలుగు దశాబ్దాల పండుగలు జరుపుకున్నాము. 1993లో యాభై సంవత్సరాల పండుగ జరుపుకోవలసి ఉన్నది. ఈ సందర్భంగా రజతోత్సవ సభల్లో వెలువరించిన విధంగా విద్వాంసుల పరిశోధన వ్యాసాలతో ఒక ప్రత్యేక సంచికను ప్రకటించవలెనని భావిస్తున్నాము. ఈ విషయంలో విద్వాంసులు సహకరిస్తారని ఆశిస్తున్నాము.

పరిషత్తు నిర్వహిస్తున్న ప్రాచ్యకళాశాల గత ఇరవై ఐదు సంవత్సరాలుగా ఉత్తరోత్తరాభివృద్ధిని సాధిస్తూ చక్కగా నడుస్తుంది. ప్రారంభంలో ఆచార్య దివాకర్ల వేంకటావధాని, ఆచార్య సి. నారాయణరెడ్డి, ఆచార్య పి. యశోదారెడ్డి, ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యం, ఆచార్య పల్లా దుర్గయ్యగారలు ఈ కళాశాల అభివృద్ధికి సహకరించినారు. మొదట శ్రీ సరిపెల్ల విశ్వనాథశాస్త్రిగారు, ఆ తరువాత ప్రొ॥ కె. కె. రంగనాథాచార్యులుగారు ప్రిన్సిపాల్సుగా ఉండి, ఈ కళా

శాలాభివృద్ధికి కృషి చేసినారు. ప్రస్తుతం డా॥ నాయని కోటేశ్వరిగారు కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

1973 నుండి పరిషత్తు నిర్వహిస్తున్న 'సారస్వత వేదిక' 1983 వరకు అనేక సాహిత్య కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమాలు రెండు సంవత్సరాలు (1986-88) జరుపుకోలేక పోయినాము. ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యంగారి ప్రత్యేక శ్రద్ధవల్ల ఈ కార్యక్రమాలు తిరిగి 1989లో ప్రారంభమై వారి మార్గదర్శనంలో కొనసాగుతున్నాయి.

సహృదయులు తమ విలువైన గ్రంథాల నెన్నింటినో పరిషత్తు గ్రంథాలయానికి బహూకరించి గ్రంథాలయాభివృద్ధికి దోహదం చేసినారు. శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు దాదాపు 40 సంవత్సరాలుగా వివిధ భాషలకు చెందిన ఎన్నో గ్రంథాలను పరిషత్తు గ్రంథాలయానికి బహూకరిస్తున్నారు.

ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యంగారు సుమారు 1000 సంస్కృతాంధ్ర గ్రంథాలను పరిషత్తు గ్రంథాలయానికి బహూకరించినారు.

శ్రీ మాటేటి రామప్పగారు కీర్తిశేషులైన తరువాత వారి కుమారులు రామప్పగారు సేకరించిన 250 గ్రంథాలను రెండు అల్మారీలతోపాటు పరిషత్తుకు ఉదారతతో బహూకరించినారు. ఈ గ్రంథాలు సంస్కృతం, ఉర్దూ, పార్సీ, అరబ్బీ భాషలకు చెందినవి.

1943 నుంచి నేటిదాకా అర్ధశతాబ్ది కాలం తెలుగు భాషా సారస్వతాల అభివృద్ధికి పరిషత్తు చేపట్టిన వివిధ కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని క్రోడీకరించి "ఆంధ్ర సారస్వత పరిషత్తు చరిత్ర"గా తెలుగు ప్రజలముందు ఉంచుతున్నాము, ఈ యాభై సంవత్సరాలుగా పరిషత్తు చేసిన కృషిని గుర్తించడానికి కరదీపిక కాగలదని ఆశిస్తున్నాము.